48 గంటల్లో సన్నాల
బోనస్ చెల్లిస్తాం
ధాన్యం కేంద్రాల్లో రైతులకు
ఇబ్బందుల్లేకుండా చూడాలి
కలెక్టర్లకు మంత్రి
ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశం
2లో..

APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

## జూబ్లీహిల్స్ బైపోల్.. అభ్యర్థిని ప్రకటించిన బీజేపీ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఎవరనేదానిపై సస్పెన్స్ వీడింది. తాజాగా కమలం పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది. లంకల దీపక్ రెడ్డిని పార్టీ అభ్యర్థిగా కన్ఫార్మ్ చేసింది. ఈ స్థానంలో బీజేపీ తరపున పోటీ చేసేందుకు పలువురు నేతల పేర్లు తెరపైకి వచ్చాయి.




2లో..

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | గురువారం, 16 అక్టోబర్ 2025, | సంపుటి : 17 | సంచిక : 49 | పేజీలు 12 | వెల : 5/-

# జీఎస్టీ 2.0 సంబరం

### ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా నేడు కర్నూలులో భారీ బహిరంగ సభ
### హాజరుకానున్న సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
### మొత్తం 450 ఎకరాల స్థలంలో సభకు ఏర్పాట్లు
### 40 ఎకరాల్లో మూడు పెద్ద టెంట్లు
### రూ. 13,429 కోట్ల ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
### తొలుత శ్రీశైలం మల్లన్న దర్శనం

**కర్నూలు: హైదరాబాద్,నీలగిరి వార్త** కేంద్రం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించి చెప్పేందుకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి భారీ స్వాగతం పలికేందుకు కర్నూలు నగరం ముస్తాబైంది. 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' పేరుతో గురువారం జరిగే బహిరంగసభకు సుమారు మూడు లక్షల మంది హాజరవుతారని అంచనా. ఈ సభకు కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 450 ఎకరాల్లో ఏర్పాట్లుచేశారు. సభకు 40 ఎకరాల్లో మూడు భారీ టెంట్లు నిర్మించారు. వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక్కడినుంచే రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాప నలు చేయనున్నారు. రూ.546 కోట్లతో పూర్తిచేసిన రైల్వే ప్రాజెక్టులు, శ్రీకాకుళం-అంగుల్ మధ్య 422 కి.మీ. మేర రూ.1,733 కోట్లతో నిర్మించిన సహజవాయు పైప్‌లైన్ ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తారు. కృష్ణాజిల్లాలో



-మిగతా 2లో



### తొలి తెలుగు నేపథ్య గాయని
# బాలసరస్వతీదేవి ఇక లేరు

**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 15:** ఇప్పుడంటే పాట ఒకరిది... అందుకు తగ్గట్టు పెదాలు కదుపుతూ అభినయించేది మరొకరు. పాత రోజుల్లో నటులు ఎవరి పాట వాళ్లు సొంతంగా పాడుకోవాల్సిందే. అందుకే తొలితరం నటుల్లో చాలామంది స్వతహాగా గాయకులు కూడా! కాలక్రమంలో అచ్చం తెరపై కనిపించే నటుల్లాగే పాడుతూ... నేపథ్య గాయకులుగా ఎంతోమంది ఓ వెలుగు వెలిగారు. అలా తొలి తెలుగు నేపథ్యగాయనిగా చరిత్రకెక్కిన రావు బాలసరస్వతీ దేవి (97) కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని నివాసంలో తుదిశ్వాస విడిచారు. సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరిగాయి. 1928 ఆగస్టు 29న పార్థసారథి, విశాలాక్షి దంపతులకు జన్మించారు. చిన్న వయసులోనే పాటలు పాడటం మొదలుపెట్టారు బాలసరస్వతి. వివాహితుడైన, వెంకటగిరి సంస్థానానికి చెందిన ప్రద్యుమ్న కృష్ణ మహీపతి సూర్యారావు బహద్దూర్‌తో 15 ఏళ్ల వయసులో ఆమెకు పెళ్లయింది. తర్వాత ఆమె పాటకు దూరమయ్యారు. భర్త మరణించాక తిరిగి కొన్ని పాటలు పాడారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆరేళ్ల వయసులోనే పాట అందుకున్న రావు బాలసరస్వతి... నటిగానూ పేరు తెచ్చుకున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, సింహళ భాషల్లో 2వేలకు పైగా పాటలు పాడిన ఘనత ఆమెది. ఆలిండియా రేడియోలో తొలి లలిత సంగీత గాయనిగా, తొలి తెలుగు సినీ నేపథ్య గాయనిగా, తెలుగు సినిమాకు లలిత సంగీతాన్ని పరిచయం చేసిన కళాకారిణిగా బాలసరస్వతి చరిత్రలో నిలిచిపోయారు.



## బీసీల సంక్షేమానికి మా పార్టీ
# కట్టుబడి ఉంది

### భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
### 18న బంద్‌కు భారత రాష్ట్ర సమితి మద్దతు ఇస్తున్నట్లు వెల్లడి

**హైదరాబాద్,నీలగిరి వార్త, అక్టోబర్ 15:** బీసీల సంక్షేమానికి తమ పార్టీ కట్టుబడి ఉందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యతో కలిసి వివిధ బీసీ సంఘాల నేతలు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌తో సమావేశమయ్యారు. ఈనెల 18న బీసీ సంఘాలు నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త బంద్‌కు మద్దతు ఇవ్వాలని వారు కోరగా.. భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున సంపూర్ణ మద్దతునిస్తామని కేటీఆర్ వెల్లడించారు. ఈ సమావేశంలో భారత రాష్ట్ర సమితి నేతలు తలసాని శ్రీనివాసయాదవ్, గంగుల కమలాకర్, మధుసూదనాచారి, శ్రీనివాస్‌గౌడ్, బీసీ నేతలు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీ బీసీ సంక్షేమానికి రూ.లక్ష కోట్ల బడ్జెట్, బీసీ సబ్-ప్లాన్ వంటి అనేక హామీలిచ్చింది. కానీ వాటిలో ఒక్కటీ అమలు చేయలేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీసీ సమాజంపై నిజమైన ప్రేమ లేదు. కాంగ్రెస్ ప్రకటించిన 42% రిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థల ఎన్నికలకే పరిమితం. విద్య, ఉపాధి సహా అన్ని రంగాలకు కూడా ఇదే ప్రాతినిధ్యాన్ని విస్తరించాలి. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ఐదు రకాలుగా మాట్లాడుతోంది. రాజ్యాంగ సవరణ, పార్టీ ప్రకటన, ఆర్డినెన్స్, బిల్లు, ఇప్పుడు రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే సాధ్యమవుతుందని చెబుతోంది. ఇది కాంగ్రెస్ చిత్తశుద్ధిలేమికి నిదర్శనం. రాహుల్‌గాంధీ, నరేంద్రమోదీ కలిసి వస్తే.. బీసీ రిజర్వేషన్ల సమస్య నిమిషంలో పరిష్కారమవుతుంది. పార్లమెంటులో ఈ బిల్లు తీసుకొస్తే.. మా పార్టీ తరపున అనుకూలంగా ఓటు వేస్తాం" అని కేటీఆర్ హామీ ఇచ్చారు.

# అతి పెద్ద లొంగుబాటు

### మహారాష్ట్ర సీఎం సమక్షంలో మల్లోజుల..

2లో

### ఇక 3 జిల్లాలే మిగిలాయ్: కేంద్రం

## ఆయుధాలను త్యజించిన 139 మంది మావోయిస్టులు



మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌కు తుపాకీని అప్పగిస్తున్న మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్‌రావు

# సింగరేణికి మరో వందేళ్ల భవిష్యత్

### మాజీ ఉన్నతాధికారులు..
### సింగరేణి చరిత్రలో మొదటిసారి మేధోమథనం కార్యక్రమం..



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** సింగరేణి సంస్థ భవిష్యత్తులో వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం వంద మిలియన్ టన్నుల దిశగా ప్రయాణం, భవిష్యత్ ప్రణాళికపై చర్యలను తీసుకోవటానికి సంస్థ సి అండ్ ఎండి ఎన్.బలరామ్ ఆదేశాలతో సిపిపీ మరియు హెచ్.ఆర్ డి డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో బుధవారం ఘనమైన కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేట్ పరిధిలోని జనరల్ మేనేజర్లతో సింగరేణి సంస్థ డైరక్టర్లు మరియు పదవీవిరమణ పొందిన డైరక్టర్లచే కొత్తగూడెం ఇల్లందు క్లబ్ వేదికగా జి ఎం సి.పి.పి ఏ.మనోహర్ అధ్యక్షతన ఈ మేథోమథన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ వీడియో కాన్ఫరెన్స్

-మిగతా 2లో




## కేసీఆర్ ఫొటో లేకుండానే 'జనం బాట'

### భారాస నుంచి సస్పెండ్ చేశాక.. ఆయన ఫొటో పెట్టుకోవడం నైతికత కాదు
### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత స్పష్టీకరణ

2లో

## మంత్రి కొండా సురేఖ నివాసం వద్ద
# హైడ్రామా

### మాజీ ఓఎస్డీ సుమంత్ కోసం వచ్చిన పోలీసులు
### అడ్డుకున్న సురేఖ కుమార్తె సుస్మిత
### ఒకే కారులో వెళ్లిపోయిన మంత్రి సురేఖ, సుమంత్

**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 15:** రాష్ట్ర దేవాదాయ, అటవీశా ఖల మంత్రి కొండా సురేఖ నివాసం వద్ద బుధవారం అర్ధరాత్రి నాటకీయ పరిణా మాలు చోటుచేసుకున్నాయి. హైదరాబా ద్‌లోని జూబ్లీహిల్స్ గాయత్రిహిల్స్‌లోని సురేఖ నివాసంలో ఆమె మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారన్న సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకు న్నారు. సుమంత్‌పై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో అతడిని అదుపులోకి తీసుకు నేందుకు వచ్చారు. గుర్తుతెలియని వ్యక్తులు కావడంతో సురేఖ కుమార్తె సుస్మిత కిందకు వచ్చి.. మీరెరవంటూ ప్రశ్నించా రు. తాము పోలీసులమని, సుమంత్‌ను అదుపులోకి తీసుకునేందుకు వచ్చామని చెప్పగా... ఆమె తాను ఇంట్లోకి అనుమతించ బోమంటూ ఖరాకండీగా చెప్పారు. ఈలోగా.. ఇంట్లో ఉన్న మంత్రి సురేఖ, సుమంత్ బయటకు వచ్చి ఒకే కారులో బయటకు వెళ్లిపోయారు.



**కాంగ్రెస్ పెద్దలే ఇవన్నీ చేయిస్తున్నారు: సుస్మిత**

తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలే ఇవన్నీ చేయిస్తున్నారని సుస్మిత విలేకరుల వద్ద ఆరోపించారు. తన తల్లితండ్రులనే లక్ష్యంగా చేసుకుని.. కుట్రలు పన్నుతున్నారని అన్నారు. బీసీలకు ప్రాధాన్యమివ్వాలని రాహుల్‌గాంధీ అంటుంటే.. పెద్దలు తమను తొక్కేస్తున్నారని అన్నారు. వాస్తవానికి సుమంత్‌ను అడ్డం పెట్టుకుని మా అమ్మను అరెస్ట్ చేసేందుకు మహిళా పోలీసులు వచ్చారని ఆమె ఆరోపించారు. వరుసగా

-మిగతా 2లో

# ..సంబరం

-మొదటి పేజీ తరువాయి

రూ.362 కోట్లతో చేపట్టిన రక్షణ పరికరాల ఉత్పత్తి ప్రాజెక్టు, చిత్తూరు జిల్లాలో రూ.200 కోట్లతో చేపట్టిన ఇండేన్ బాట్లింగ్ ప్లాంటు, ముద్దనూరు-కడప హైవేలో పాపాఘ్ని నదిపై నిర్మించిన వంతెనలను ప్రారంభిస్తారు.

- ప్రధాని భారత వాయుసేన విమానంలో ఢిల్లీ నుంచి బయలుదేరి ఉదయం 9.55 గంటలకు కర్నూలు చేరుకుంటారు. అక్కడినుంచి సైనిక హెలికాప్టర్లో శ్రీశైలం వెళ్తారు. భ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుని పూజలు చేస్తారు. అనంతరం శివాజీ స్ఫూర్తికేంద్రాన్ని సందర్శిస్తారు. అక్కడి నుంచి మధ్యాహ్నం 2.20కి కర్నూలు చేరుకుంటారు. జీఎస్టీ సభలో ప్రసంగించిన తర్వాత కర్నూలు విమానాశ్రయం చేరుకుని సాయంత్రం 4.45కు ఢిల్లీ బయల్దేరి వెళ్తారు.
- ఏర్పాట్లపై సీఎం సమీక్ష: ప్రధాని పర్యటన సందర్భంగా కర్నూలు, శ్రీశైలంలో చేసిన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడ నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రధాని కార్యక్రమ ప్రత్యేకాధికారి వీరపాండియన్, కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి తదితరులతో వివరాలు ఆరాతీశారు. మంత్రులు పి.నారాయణ, బీసీ జనార్దన్‌రెడ్డి, రవికుమార్, రాంప్రసాద్‌రెడ్డి, సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు, అనిత, గుమ్మిడి సంధ్యారాణి, రామానాయుడు, కేశవ్, సవిత ఏర్పాట్లను పరిశీలించారు. డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా సభా ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. డీఐజీ కోయ ప్రవీణ్ ఆయనకు బందోబస్తు గురించి వివరించారు.

# మంత్రి కొండా సురేఖ నివాసం వద్ద హైడ్రామా

-మొదటి పేజీ తరువాయి



తప్పులు చేస్తున్న భారాస నాయకులను వదిలి.. తమపై పడుతున్నారని విమర్శించారు. "మా ఓఎస్డీ సుమంత్‌ను నిన్న తీసేశారని తెలిసింది. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గం హుజూర్‌నగర్‌లోని డెక్కన్ సిమెంట్స్‌లో పనిచేస్తున్న ఒక వ్యక్తిపై తుపాకి గురిపెట్టి డబ్బులు ఇవ్వాలంటూ సుమంత్ బెదిరించారన్నది ఆరోపణ. ఇదే విషయాన్ని సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని మేం అడిగితే.. మంత్రి ఉత్తమ్ ఐజీకి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇదే విషయాన్ని ఉత్తమ్‌ను అడిగితే...తాను ఎవరిపైనా ఫిర్యాదు చేయలేదని అన్నారు. మరి ఎవరు ఫిర్యాదు చేస్తే... ఇంత రాత్రివేళ పోలీసులు మా ఇంటికి వచ్చారు? డెక్కన్ సిమెంట్స్ వారితో మీటింగ్‌లో సుమంత్‌తోపాటు రోహిన్‌రెడ్డి కూడా ఉన్నారు. అది సాధారణ సమావేశమే కానీ.. బెదిరింపు ఎలా అవుతుంది? అలా అయితే అందులో రోహిన్‌రెడ్డి కూడా బాధ్యులే కదా? ఈ మొత్తం వ్యవహారం వెనుక వేం నరేందర్ రెడ్డి, కడియం శ్రీహరి ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ కూడా ఉంది. సుమంత్‌ను అదుపులోకి తీసుకుని కొండా మురళి చెబితేనే నేను బెదిరించానని ఆయనతో పోలీసులు తెల్లకాగితంపై రాయించి, ఆ తర్వాత మా నాన్నను అరెస్ట్ చేస్తారు. ఇప్పటికే మా నాన్నకు గన్‌మెన్‌ను తొలగించారు. మాజీ మావోయిస్టు అయిన కొండా మురళికి రక్షణ కొనసాగించకుండా గన్‌మెన్లను ఎందుకు తొలగించారు?" అంటూ ప్రశ్నించారు.

# జూబ్లీహిల్స్ బైపోల్.. అభ్యర్థిని ప్రకటించిన బీజేపీ



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఎవరనేదానిపై సస్పెన్స్ వీడింది. తాజాగా కమలం పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది. లంకల దీపక్ రెడ్డిని పార్టీ అభ్యర్థిగా కన్ఫార్మ్ చేసింది. ఈ స్థానంలో బీజేపీ తరఫున పోటీ చేసేందుకు పలువురు నేతల పేర్లు తెరపైకి వచ్చాయి. వీరపనేని పద్మ, విక్రమ్ గౌడ్, జూటూరు కీర్తిరెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిం చాయి. కానీ చివరకు దీపక్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించారు. ప్రస్తుతం ఆయన సెంట్రల్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే స్థానం నుంచి పోటీ చేసి దీపక్ రెడ్డి ఓడిపోయారు. 25వేల ఓట్లు సాధించి మూడోస్థానంలో నిలిచారు. దీంతో అన్ని సమీకరణాలను పరిగణలోనికి తీసుకొని దీపక్ రెడ్డికే మరోసారి అవకాశం కల్పించారు. ఈ మేరకు బీజేపీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇక బీఆర్ఎస్ నుంచి దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సతీమణి సునీత, కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. మూడు పార్టీలు అభ్యర్థుల ను ప్రకటించటంతో ప్రచారం ఉపందుకోనుంది. ఇక బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత ఇవాళ నామినేషన్ దాఖలు చేశారు. షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో ఆమె తన నామప త్రాలను సమర్పించారు. ఈ నామినేషన్ కార్య క్రమంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ ఆర్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీలోని ముఖ్య నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

**నవంబర్ 11న పోలింగ్..**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్య కారణాల వల్ల ఈ ఏడాది జూన్ 8న కన్నుమూశారు. దీంతో ఈ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైంది. దివంగత ఎమ్మెల్యే సేవలను, ప్రజల్లో ఆయనకున్న అభిమానాన్ని దృష్టిలో ఉంచుకుని బీఆర్ఎస్ అధిష్టానం ఆయన సతీమణి సునీతను రంగంలోకి దింపింది. గతంలో ఇదే స్థానం నుంచి ఎంఐఎం తరఫున పోటీ చేసి ఓడిపోయి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన నవీన్ యాదవ్‌కు హస్తం పార్టీ టికెట్ ఇచ్చింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. ఆ తర్వాత నవంబర్ 14న కౌంటింగ్ చేపట్టి ఫలితాన్ని ప్రకటించనున్నారు. ఈ స్థానం కోసం ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పోటీ తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. ఈ ఉప ఎన్నిక ఫలితం తెలంగాణ రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున.. అందరి దృష్టి ఈ నియోజకవర్గంపైనే ఉంది.

# మరోసారి మంత్రిమండలి ముందుకు 'హ్యామ్' రోడ్లు!

## 32 ప్యాకేజీలుగా రహదారుల విభజన.. టెండర్లపై కన్నేసిన బడా గుత్తేదారులు

హైదరాబాద్: రోడ్లు, భవనాల శాఖ పరిధిలోని హైబ్రిడ్ యాన్యుటీ మోడల్(హ్యామ్) రహదారుల ప్రతిపాదనల నివేదికపై గురువారం జరిగే క్యాబినెట్ సమావేశంలో ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో ఆర్‌అండ్‌బీ పరిధిలో మొత్తం 16 సర్కిళ్లు ఉండగా.. వీటి పరిధిలో హ్యామ్ రోడ్లను 32 ప్యాకేజీలుగా విభజించినట్లు సమాచారం. మొదటి దశలో మొత్తం 400 రోడ్లను 5,566.16 కిలోమీటర్ల మేర రూ.10,547 కోట్లతో చేపట్టాలని నిర్ణయానికి వచ్చారు.

**రుణాలు చెల్లించకుంటే పరిస్థితేంటి?**

హ్యామ్ పద్ధతిలో 40 శాతం నిధులను ప్రభుత్వం చెల్లిస్తే, 60 శాతం గుత్తేదారులు భరించాల్సి ఉంటుంది. గుత్తేదారు ఖర్చు చేసే డబ్బులను 15 ఏళ్లలో విడతల వారీగా ప్రభుత్వం చెల్లించనుంది. కొత్త ప్రతిపాదనలో పేర్కొన్న ప్రకారం రూ.10,547 కోట్లలో రూ.4,218 కోట్లను ప్రభుత్వం అందిస్తే, మిగతా రూ.6,328 కోట్లను గుత్తేదారులు భరించాల్సి ఉంటుంది. అయితే, ప్రభుత్వం సమయానికి తాము తెచ్చిన రుణాలను చెల్లించకపోతే బ్యాంకులు తమ రేటింగ్‌ను తగ్గిస్తాయని గుత్తేదారుల సంఘం ప్రతినిధులు పేర్కొంటున్నారు. హ్యామ్ రోడ్లతో చిన్న గుత్తేదారులు రోడ్డున పడాల్సిన పరిస్థితి వస్తోందని బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వాపోతున్నారు. ఈ విధానాన్ని కొందరు గుత్తేదారులు వ్యతిరేకిస్తుండగా, మరికొందరు టెండర్లను దక్కించుకోవడానికి తెర వెనుక ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అవసరమైతే ఎలాంటి టెండర్లు లేకుండానే కొన్ని ప్యాకేజీలపై కన్నేసినట్లు తెలిసింది.

**రోడ్ల ప్యాకేజీలు ఇలా..**

రాష్ట్రంలో నల్గొండ సర్కిల్ పరిధిలో అత్యధికంగా నాలుగు ప్యాకేజీలుగా రోడ్లను విభజించారు. ఖమ్మం, సంగారెడ్డిలలో మూడు ప్యాకేజీల వారీగా టెండర్లు, ఆదిలాబాద్, హనుమకొండ, జగిత్యాల, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నిజామాబాద్, హైదరాబాద్ గ్రామీణం, వనపర్తి, యాదాద్రి భువనగిరి సర్కిళ్ల పరిధిలో రెండు ప్యాకేజీల చొప్పున విభజించారు. భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, సిద్దిపేటలో ఒక్కో ప్యాకేజీ చొప్పున టెండర్లకు వెళ్లనున్నట్లు సమాచారం.

**గ్రామీణ 'హ్యామ్' రోడ్ల టెండర్లకు రేపు నోటిఫికేషన్**

హ్యామ్ విధానం ద్వారా రాష్ట్రంలో 7,449 కిలోమీటర్ల గ్రామీణ రోడ్ల నిర్మాణానికి మొదటి దశలో 17 ప్యాకేజీల కింద పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ శుక్రవారం టెండర్ల నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది. నెలరోజుల్లో టెండర్లను పూర్తిచేసి పనులు ప్రారంభించాలని ఆ శాఖ భావిస్తోంది. మూడు దశల్లో 18,472 కిలోమీటర్ల మేరకు రాష్ట్రమంతటికీ రోడ్ల నిర్మాణాలు జరపాలని నిర్ణయించింది. ఇందులో మొదటి దశలో 17 ప్యాకేజీల కింద, 96 నియోజకవర్గాల పరిధిలో మొత్తం 2,162 రహదారులను 7,449 కిలోమీటర్లతో నిర్మించేందుకు.. అంచనా వ్యయం రూ.6,294.81 కోట్లకు ఆర్థిక శాఖ అనుమతి మంజూరైంది.

# సింగరేణికి మరో వందేళ్ల భవిష్యత్





-మొదటి పేజీ తరువాయి

ద్వారా పాల్గొన్నారు. సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు రంగంలో ఉన్న పోటీని తట్టుకుని భవిష్యత్తులో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడానికి అలాగే బొగ్గు ఉత్పత్తికి మాత్రమే పరిమితం కాకూడదని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థని ఇతర రంగాలలోకి విస్తరించటానికి పదవీ విరమణ పొందిన డైరెక్టర్ల మరియు జనరల్ మేనేజర్ల అనుభవాలు, సలహాలు ఎంతో ముఖ్యం అని పేర్కొంటూ కంపనీ అభివృద్ధికి తమ అమూల్యమైన సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమములో సింగరేణి డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ భూగర్భ, ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తి గురించి అలాగే థర్మల్, సౌర విధ్యుత్ ఉత్పత్తి, సింగరేణి భవిష్యత్ ప్రణాళికల గురించి వివరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సింగరేణి సంస్థలో డైరక్టర్ మరియు జనరల్ మేనేజర్ల స్థాయిలో పని చేసి పదవీవిరమణ పొందిన మాజీ డైరక్టర్లు సింగరేణి సంస్థ భవిష్యత్తులో వంద మిలియన్ టన్నుల స్థిరమైనలక్ష్య సాధన కొరకు, బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించటానికి తీసుకొనవలసిన చర్యల గురించి డైరక్టర్లకు, అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమానికి సంస్థ డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరక్టర్ కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్ (పా) గౌతమ్ పోట్రు, డైరక్టర్ (ఈ అండ్ ఎం) ఎం.తిరుమల రావు, అడ్వైసర్ మినిస్ట్రీ ఆఫ్ కోల్ బి.వీరా రెడ్డి, రిటైర్డ్ డైరక్టర్లు డి.ఎల్.ఆర్.ప్రసాద్, బి.రమేష్ కుమార్, ఏ.మనోహర్ రావు, ఏ.భాస్కర్ రావు, వి.బాల కోటి రెడ్డి, రిటైర్డ్ జనరల్ మేనేజర్లు బి.సికే రెడ్డి, కే.గురవయ్య, కే.వి.సీతారామ రావు, జిఎం ఏ.మనోహర్, కార్పొరేట్ పరిధిలోని అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, సి పి.పి మరియు హెచ్.ఆర్.డి డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.






# కేసీఆర్ ఫొటో లేకుండానే 'జనం బాట'

**భారాస నుంచి సస్పెండ్ చేశాక.. ఆయన ఫొటో పెట్టుకోవడం నైతికత కాదు**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత స్పష్టీకరణ**

**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 15:** బంజారాహిల్స్: "ఇప్పుడు సాకారమైంది భౌగోళిక తెలంగాణ మాత్రమే. సామాజిక తెలంగాణను సాధించుకోవాల్సిన అవసరముంది. సామాజిక తెలంగాణ అంటే.. బీసీ, ఎస్సీ, ఎస్టీలు మాత్రమే కాదు. ఓసీల్లో పేదలు, మహిళలు, యువత కూడా. ఓ వైపు రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అధ్యయనం చేస్తూనే.. ప్రజాసమస్యలపై పోరాటం కొనసాగిస్తా" అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టంచేశారు. ఈ నెల 25 నుంచి ఫిబ్రవరి 13 వరకు 'జనం బాట' యాత్ర కొనసాగిస్తామని.. ప్రజల అభిప్రాయాల ఆధారంగా తదుపరి కార్యాచరణ ఉంటుందన్నారు. బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో 'జనం బాట' పోస్టర్‌ను బుధవారం కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. "కేసీఆర్ ఫొటో లేకుండా 'జనం బాట' కార్యక్రమం జరగనున్న మాట నిజమే. ఇది ఆయనను అగౌరవపరిచే చర్య ఎంతమాత్రం కాదు. కేసీఆర్ లేకుండా తెలంగాణ లేదు. అయితే, భారాస నుంచి నన్ను సస్పెండ్ చేసిన తర్వాత.. ఆ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న కేసీఆర్ ఫొటోతో 'జనం బాట' పట్టడం నైతికంగా సరికాదు. కేసీఆర్ అనే చెట్టు నీడలో ఉన్నన్ని రోజులు.. ఆ చెట్టును దుర్మార్గుల బారి నుంచి కాపాడేందుకు అన్ని ప్రయత్నాలూ చేశా. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడినందుకే.. కుట్ర చేసి నన్ను పార్టీ నుంచి పంపించారు. నా దారి వేరైనప్పుడు.. ఆ దారిలో ధైర్యంగా వెళ్లాల్సి ఉంటుంది" అని కవిత పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, భాజపా పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు.

# అతి పెద్ద లొంగుబాటు

**మహారాష్ట్ర సీఎం సమక్షంలో మల్లోజుల..**

**ఇక 3 జిల్లాలే మిగిలాయ్: కేంద్రం**

**గడ్చిరోలి, రాయ్‌పుర్:** మావోయిస్టుల చరిత్రలోనే అతి పెద్ద లొంగుబాటు చోటుచేసుకుంది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లలో ఒకేసారి ఏకంగా 139 మంది లొంగిపోయారు. ఆయుధాలను అప్పగించి జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చారు. వారిలో మావోయిస్టు పార్టీకి దశాబ్దాలపాటు అత్యంత కీలక నాయకుడిగా వ్యవహరించిన మల్లోజుల వేణుగోపాల్‌రావు ఎలియాస్ భూపతి అలియాస్ సోను ఉన్నారు. గత రెండు మూడు రోజులుగా ఆయుధాలను త్యజించిన వారి వివరాలు బుధవారం అధికారికంగా వెల్లడయ్యాయి. బుధవారం గడ్చిరోలిలో జరిగిన కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ సమక్షంలో మల్లోజులతో పాటు మరో 60 మంది, ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా, కాంకేర్, కొండగావ్ జిల్లాల్లో అధికారుల సమక్షంలో 78 మంది లొంగిపోయారు.

**రూ.6 కోట్ల రివార్డున్న మల్లోజుల..**

మల్లోజుల వేణుగోపాల్ తలపై రూ.6 కోట్ల రివార్డుంది. ఆయనతో కలిసి 60 మంది మావోయిస్టులు ఆయుధాలను వదిలేశారు. వారంతా 54 ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. అందులో ఏకే-47లు, ఇన్సాస్ రైఫిళ్లు ఉన్నాయి. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ ప్లాటూన్ ఆపరేషన్లను నిర్వహించడంతోపాటు మావోయిస్టుల వ్యూహకర్తగా మల్లోజుల వ్యవహరించారు. రెండ్రోజుల కిందే వీరంతా పోలీసుల వద్దకు వచ్చి లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా, కాంకేర్, కొండగావ్ జిల్లాల్లో 78 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇందులో ఇద్దరు దండకారణ్య జోనల్ కమిటీ సభ్యులున్నారు. మావోయిస్టు పార్టీలో అత్యంత శక్తిమంతమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీజీఎల్ఏ) బెటాలియన్-1 సభ్యుడైన 53 ఏళ్ల ఓయం లఖ్ము లొంగిపోయిన వారిలో ఉన్నాడు. లొంగిపోయిన వారందరికీ రూ.50,000 చొప్పున అందించారు. దండకారణ్య జోనల్ కమిటీ సభ్యులు రాజ్‌మన్ మాండవీ, రాజు సలాం ఆధ్వర్యంలో ఒక్క కాంకేర్ జిల్లాలో 32 మంది మహిళలతో సహా 50 మంది లొంగిపోయారు. 2023 నుంచి ఇప్పటిదాకా ఛత్తీస్‌గఢ్‌లో 2,000 మంది దాకా నక్సల్స్ లొంగిపోయారని అధికారులు తెలిపారు.

**నమ్మకమైన మధ్యవర్తులతో..**

భమ్రాగఢ్ అటవీ ప్రాంతంలో నమ్మకమైన మధ్యవర్తుల ద్వారా పోలీసులు చర్చలు కొనసాగించారు. చివరకు 10 రోజుల కిందట.. లొంగిపోతానన్న తన మాటకు మల్లోజుల కట్టుబడి ఉంటారని ఫోడేవాడ గ్రామస్థులతో ఆయన జరిపిన సంభాషణలతో తేలిపోయిందని పోలీసులు గుర్తించారు. ఈ నెల 13వ తేదీ ఉదయానికల్లా ప్రభుత్వంతో చర్చలు పూర్తయ్యాయి. అదే రోజు సాయంత్రం భమ్రాగఢ్ తాలూకాలోని హొదరి గ్రామంలో సహచరులతో కలిసి లొంగిపోయేందుకు వస్తున్నారని సందేశం వచ్చింది. మల్లోజుల 13వ తేదీ రాత్రి మరో 60 మందితో కలిసి వచ్చారు. వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. కట్టుదిట్టమైన భద్రత మధ్య గడ్చిరోలికి తరలించారు.

**1,639 మంది లొంగిపోయారు: కేంద్రం**

దేశంలో ప్రస్తుతం నక్సలైట్ల తీవ్ర ప్రభావం 3 జిల్లాలకే పరిమితమైందని కేంద్ర హోంశాఖ అధికారులు





బుధవారం వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపుర్, సుక్మా, నారాయణ్‌పుర్ జిల్లాల్లోని ఇంకా తీవ్రంగా వారి కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వివరించారు. ఇప్పటిదాకా 312 మంది నక్సల్స్‌ను హతమార్చామని, 836 మందిని అరెస్టు చేశామని, 1,639 మంది లొంగిపోయారని పేర్కొన్నారు.

**రెడ్ కారిడార్‌కు త్వరలో స్వేచ్ఛ: ఫడణవీస్**

ఛత్తీస్‌గఢ్, తెలంగాణల్లో విస్తరించిన రెడ్ కారిడార్‌కు త్వరలో స్వేచ్ఛ కల్పిస్తామని ఫడణవీస్ స్పష్టం చేశారు. గడ్చిరోలిలో ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే మల్లోజుల లొంగుబాటు అతి పెద్దదని వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి 100 మందిదాకా లొంగిపోనున్నారని తెలిపారు.

# 48 గంటల్లో సన్నాల బోనస్ చెల్లిస్తాం

**ధాన్యం కేంద్రాల్లో రైతులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి**

**కలెక్టర్లకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశం**



హైదరాబాద్: ధాన్యం దిగుబడిలో తెలంగాణ దేశంలోనే ఆల్‌టైం రికార్డ్ సృష్టించిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలతోనే ఇంతటి ఉత్పత్తి సాధ్యపడిందని ఆయన చెప్పారు. ఖరీఫ్ ధాన్యం సేకరణపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి సచివాలయంలో బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కలెక్టర్లు ఆయా జిల్లాల నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఉత్తమ్.. కలెక్టర్లతో మాట్లాడుతూ- కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందుల్లేకుండా చూడాలని ఆదేశించారు. "ఈ సీజన్‌లో 40 లక్షల టన్నుల సన్నాలు కొనుగోలు చేస్తాం. మరో 40 లక్షల టన్నుల దొడ్డు ధాన్యం కొంటాం. ఈ లక్ష్యాన్ని చేరడంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి. కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది లేకుండా పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖాధికారులు సమన్వయంతో పనిచేయాలి. ధాన్యం కొనుగోలు చేశాక వివరాలు నమోదయిన 48 గంటల్లో రైతులకు మద్దతు ధరతో పాటు సన్నాలకు బోనస్ అందిస్తాం. అత్యవసర పరిస్థితుల్లో నాతో పాటు పౌరసరఫరాలశాఖ కమిషనర్‌ను సంప్రదించొచ్చు. ఇబ్బందులను చెప్పేందుకు 1800-425-00333/1967 హెల్ప్‌లైన్లు ఏర్పాటుచేశాం" అని ఉత్తమ్ వివరించారు.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
గురువారం
16.10.2025

# హుస్నాబాద్‌లో "ఓట్ చోర్" కార్యక్రమానికి ఘన స్పందన

## రాహుల్ గాంధీ పిలుపు మేరకు సంతకాల సేకరణలో భారీగా పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 15:**

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రారంభించిన "ఓట్ చోర్" కార్యక్రమం దేశవ్యాప్తంగా ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది ఆ కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో బీసీ రవాణా శాఖ మంత్రి శాసనసభ సభ్యుడు పొన్నం ప్రభాకర్ పిలుపు మేరకు సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అనభేరి గ్రామం నుండి అంబేద్కర్ ర్యాలీ కూడలి వరకు భారీ ర్యాలీగా సాగిన ఈ సంతకాల సేకరణలో వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం ఓటు హక్కు విలువను ప్రజల్లో నూరిపోసే దిశగా కాంగ్రెస్ పార్టీ ఈ ఉద్యమాన్ని ప్రారంభించిందని నాయకులు పేర్కొన్నారు ఓటు విలువను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని వారు ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల చైతన్య (యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి) హుస్నాబాద్ గొర్రె మహేందర్ (ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు) హనుమకొండ మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రోళ్ల జగన్ ఈర భీమ్ రాజ్ (యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు) పెద్ద గొల్ల రాజు యాదవ్ (కాంగ్రెస్ పార్టీ నాయకుడు) సుమన్ గౌడ్ (సిద్దిపేట యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా జనరల్ సెక్రటరీ) తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన స్థానిక కాంగ్రెస్ నాయకులు యువజన నాయకులు మహిళా విభాగం ప్రతినిధులు అందరికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు హుస్నాబాద్ ప్రాంతం మొత్తం కాంగ్రెస్ జెండాలు నినాదాలతో మార్మోగగా ప్రజలు రాహుల్ గాంధీ పిలుపుకు ఉత్సాహంగా స్పందించారు






# నామినేషన్ వేసిన మాగంటి సునీత

# బీఆర్ఎస్ గెలుపుపై కేటీఆర్ ధీమా!

- పదేండ్ల అభివృద్ధిపాలనకి,రెండేళ్ల అరాచకపాలనకి మధ్యజరిగే ఎన్నిక
- కాంగ్రెస్ అరాచకాలు ఆగాలంటే మాగంటి సునీత గెలిచి తీరాలి
- ఈమె గెలుపుతోనైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరాలి
- కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు బీసీలు సిద్ధం
- జూబ్లీహిల్స్ నుంచే గులాబీ పార్టీ జైత్రయాత్ర ఆరంభం
- అన్నివర్గాల మద్దతుతో,అండతో మా పార్టీఅభ్యర్థి సునీతఘనవిజయం



**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్ బుధవారం తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. షేక్‌పేటలోని తహశీల్దార్ కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు పద్మారావు, రావుల శ్రీధర్‌రెడ్డి, దీదీప్య రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజ్‌కుమార్ పటేల్, సమీనా యాస్మిన్‌తో కలిసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. పదేండ్ల అభివృద్ధిపాలనకి,రెండేళ్ల అరాచకపాలనకి మధ్యజరిగే ఎన్నిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ఎన్నిక పార్టీల మధ్యలో జరుగుతున్న ఎన్నిక కాదు, ఈ ఉప ఎన్నిక ఇద్దరు వ్యక్తుల ఎన్నిక కాదు. పదేండ్ల అభివృద్ధి, పాలనకి, రెండు సంవత్సరాల అరాచక పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నిక'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ అరాచకాలు ఆగాలంటే మాగంటి సునీత గెలిచి తీరాలి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పదిండ్ల రైతుబంధు పాలనకు, రెండు సంవత్సరాల రాక్షస పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభివర్ణించారు. జూబ్లీహిల్స్‌లో ఆడబిడ్డ గెలుపు కోసం రాష్ట్రంలోని కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలు ఎదురుచూస్తున్నారు. ఈమె గెలుపుతోనైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరాలి ఈమె గెలుపుతోనైనా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.2500 ఇస్తుందని ఆశిస్తున్నారు. లక్షల మంది రైతన్నలు ఈమె గెలుస్తుందని ఆశిస్తున్నారు. ఆ తర్వాతే తమకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేస్తుందని. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి తర్వాత మోసపోయిన యువతీ యువకులు చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు తమ ఇళ్లుకూలగొట్టిన అరాచకాలను చూసిన తర్వాత ఈ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలవాలని ఆ అరాచకాలు ఆగాలని హైదరాబాద్ నగర పేదలు చూస్తున్నారు. మూతపడుతున్న బస్తీ దవఖానాలు, ఉచిత తాగునీరు ఆగిపోతున్న విషయాలు ప్రజలందరు చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు.కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు బీసీలు సిద్ధంకాంగ్రెస్ పార్టీ ఒక ఇల్లు కూడా హైదరాబాదులో కట్టలేదు. కేసీఆర్ కట్టిన హైదరాబాద్‌లో కట్టిన లక్ష ఇళ్లు, ఇచ్చిన ఇళ్ల పట్టాలు, ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అన్నీ కూడా హైదరాబాద్ నగర ప్రజలకు గుర్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు.కాంగ్రెస్ చేతిలో మోసపోయిన మైనార్టీలకు ఈ ఎన్నిక ఒక అవకాశంగా భావిస్తున్నారు. ప్రభుత్వంలో ఒక్క మైనార్టీకి కూడా అవకాశం ఇవ్వకుండా దారుణంగా వారిని అవమానపరిచిన మైనార్టీలు, ఈ ఎన్నికను రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి ఒక అవకాశంగా భావిస్తున్నారు.తమకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్, రిజర్వేషన్లు అన్నీ మోసమని, ఈ అంశంలో గుణపాఠం చెప్పడానికి




రాష్ట్రవ్యాప్తంగా బీసీలు సిద్ధంగా ఉన్నారు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు.జూబ్లీహిల్స్ నుంచే గులాబీ పార్టీ జైత్రయాత్ర ఆరంభం దళిత బంధు, అభయహస్తం అని చెప్పి మోసం చేసిన దళితులు కూడా ఆగ్రహంతో ఉన్నారు. మా అభ్యర్థికి అన్ని వర్గాల నుంచి మద్దతు వెల్లువెత్తుతున్నది.కేసీఆర్ ఆధ్వర్యంలో మరోసారి పాలన రావడానికి, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న ఈ ఉప ఎన్నిక పునాది కాబోతున్నది. మరోసారి రాష్ట్రంలో గులాబీ పార్టీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ నుంచే ప్రారంభం కాబోతున్నది'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. అన్ని వర్గాల మద్దతుతో, అండతో మా పార్టీ అభ్యర్థి సునీత ఘన విజయం సాధించబోతున్నది. రెండు సంవత్సరాల ఈ విఫల కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రతి ఒక్కరూ మా పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలి' అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. అన్నివర్గాల మద్దతుతో,అండతో మా పార్టీఅభ్యర్థి సునీతఘనవిజయం జూబ్లీహిల్స్‌లో ప్రతి ఒక్కరికి, నియోజకవర్గానికి విశేషమైన సేవలు అందించిన నాయకుడు దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.'హైదరాబాద్ నగరంలో అన్ని నియోజకవర్గాల్లో మా పార్టీ గెలుపొందిందంటే, అప్పటి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన గోపీనాథ్ కృషి కూడా ఉంది. గోపీనాథ్ అకాల మరణంతో బాధపడుతున్న కుటుంబాన్ని అందరూ ఆదుకోవాలని మా పార్టీ అధ్యక్షులు కేసీఆర్ నిర్ణయించి, ఆయన సతీమణి సునీత గోపీనాథ్‌కి మన టికెట్ కేటాయించడం జరిగింది మాగంటి సునీతకి సహాయం కోసం పార్టీ కీలక నాయకులంతా పనిచేయాలని కేసీఆర్ ఆదేశించారు. అందరి ఆశీర్వాదాలతో సునీత ఎన్నికల్లో గెలవబోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ లో రేవ్ పార్టీ భగ్నం చేసిన ఎస్వోటీ పోలీసులు

- పోలీసుల అదుపులో 72 మంది ఫెర్టిలైజర్ డీలర్లు
- గట్టుపల్లి శివారులోని చంద్రారెడ్డి రిసార్టులో నిర్వహించిన పార్టీ
- ఫెర్టిలైజర్ యజమానులకోసం చేసిన పార్టీలో మహిళలతో నృత్యం
- వేద అగ్రిసీడ్స్ తిరుపతిరెడ్డి,రాక్ స్టార్ ఫెర్టిలైజర్స్ సైదారెడ్డి ఏర్పాటు

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

హైదరాబాద్ శివారులోని ఓ రిసార్టు లో మంగళవారం రాత్రి నిర్వహించిన పార్టీని మహేశ్వరం ఎస్వోటీ పోలీసులు భగ్నం చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పరిధి గట్టుపల్లి శివారులోని కోర్పోలు చంద్రారెడ్డి రిసార్టులో నిర్వహించిన ఈ పార్టీ ని ఎస్వోటీ బృందం, మహేశ్వరం పోలీసులు భగ్నం చేశారు.పార్టీలో పాల్గొన్న 72 మందిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు తెలిపిన కథనం ప్రకారం గాజుల రామారానికి చెందిన తిరుపతిరెడ్డి (వేద అగ్రి సీడ్స్), రాక్ స్టార్ ఫెర్టిలైజర్స్ సైదారెడ్డి వివిధ ప్రాంతాలకు చెందిన డీలర్లతో రేవ్ పార్టీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫెర్టిలైజర్ యజమానుల కోసం నిర్వహించిన పార్టీలో మహిళలతో నృత్యం చేయించారు. రాక్స్టార్ ఫెర్టిలైజర్ యజమాని సైదారెడ్డి, వేద అగ్రి ఫెర్టిలైజర్కి చెందిన డీలర్ తిరుపతిరెడ్డి కలిసి ఫెర్టిలైజర్ యజమానుల సంఘం నాయకులకు ఈ పార్టీ ఇచ్చినట్లు తెలిసింది.ఈ పార్టీలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 56 మంది డీలర్లతో పాటు 20 మంది మహిళా డ్యాన్సర్లు పాల్గొన్నారని తెలిపారు. వీరందరు నృత్యం చేస్తుండగా మహేశ్వరం పోలీసులకు సమాచారం అందింది. మఫ్టీలో వెళ్లిన పోలీసులు కాసేపు అక్కడే ఉండి గమనించి తనిఖీలు చేశారు. విదేశీ మద్యం లభ్యమైంది. పార్టీలో పాల్గొన్న వారందరిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు వీరితో పాటు రిసార్టు యజమాని రాకేష్?రెడ్డి పై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో 3 బ్లాక్డాగ్ విస్కీ మద్యం బాటిళ్లు, రెండు కాటన్ల బీర్లు స్వాధీనం చేసుకున్నారు.









# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



పిజిఆర్ గార్డెన్ లో ఎమ్మెల్యే మాధవరెడ్డి మాతృమూర్తి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి.

- ఘనంగా నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలతో కలిసి దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన ముఖ్యమంత్రి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని బుధవారం పరామర్శించారు. దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ ఇటీవల మరణించగా కాజీపేట ప్రశాంత్ నగర్ సమీపంలోని పిజిఆర్ గార్డెన్ లో బుధవారం మాతృ యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, రఘువీర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, ప్రజా ప్రతినిధులు ఇతర ప్రముఖులు హాజరు కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తదితరులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. హెలికాప్టర్ లో హైదరాబాద్ నుండి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని పరామర్శించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా హనుమకొండ సుబేదారి లోని ఆర్ట్స్



అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద దిగారు. దొంతి మాధవ రెడ్డి ని పరామర్శించేందుకు హెలికాప్టర్ ద్వారా ఆర్ట్స్ కళాశాల మైదానానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క, ఎంపీలు పోరిక బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్. నాగరాజు, గండ్ర సత్యనారాయణ, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, పలువురు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పుష్ప గుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఆర్ట్స్ కళాశాల మైదానం నుండి రోడ్డు మార్గం లో పీజీఆర్ గార్డెన్ లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృ మూర్తి దొంతి కాంతమ్మ మాతృ యజ్ఞం కార్యక్రమం లో పాల్గొన్న ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మాట్లాడారు. ఎమ్మెల్యే మాధవ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్ట్స్ కళాశాల మైదానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యే లు చేరుకున్నారు. తిరిగి హైదరాబాద్ కు హెలికాప్టర్ లో బయలుదేరిన సీఎం, తదితరులు వరంగల్ పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని పరామర్శించిన అనంతరం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ నుండి హెలికాప్టర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి బయలుదేరారు. హెలిపాడ్ వద్ద మంత్రులు అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు పోరిక బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే లు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, ఎస్పీడీసీఎల్ వరుణ్ రెడ్డి, తదితరులు ఘనంగా వీడ్కోలు పలికారు.ముఖ్యమంత్రి వరంగల్ పర్యటన నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పటిష్ట బందోబస్తే ఏర్పాటు చేశారు.

# బీసీ రిజర్వేషన్‌లపై కేంద్రం రాజకీయ ఆటలు

బీసీ రిజర్వేషన్ల అమలుకు అడ్డుకట్ట వేస్తున్న కేంద్ర%శీ

%బీసీ బిల్లు అమలుకు కేంద్రంపై రాష్ట్రం ఒత్తిడి తేవాలి.

అక్టోబర్ 17న చలో రాజ్ భవన్ ముట్టడి.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్15:**

తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పై కేంద్రం రాజకీయ ఆటలు ఆడుతుందని, సామాజిక న్యాయం కోసం, పేద, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం అవసరమైన ఈ రిజర్వేషన్లను అడ్డుకోవడం బీజేపీ ప్రభుత్వం దుర్మార్గమైన చర్య అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు లు విమర్శించారు. బుధవారం నాడు స్థానిక సుందరయ్య భవనంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వరకు సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పోతినేని, నున్నా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజకీయ ఉద్దేశంతోనే బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకుందని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అసెంబ్లీలో చర్చ పెట్టిందని ఆ సమయంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని గుర్తు చేశారు. అసెంబ్లీ ఆమోదంతో బిల్లును రాష్ట్రపతి, గవర్నర్ లకు రాష్ట్ర ప్రభుత్వం పంపించిందని అక్కడ బిల్లు ఆమోదించకుండా కేంద్రం కావాలనే కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. బిజెపియతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో ప్రభుత్వాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. బిసి రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పక్షాల నాయకులను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై బలమైన ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్



చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు అడ్డుపడే ప్రయత్నాలను సిపిఎం గట్టిగా ఎదుర్కొంటుందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోతే ఉద్యమాలను చేపడతామని స్పష్టం చేశారు. ఇప్పటికే స్థానిక ప్రభుత్వాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర నుంచి వచ్చే నిధులు రాకుండా పోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. సత్వరమే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన పార్టీ యంత్రాంగం సర్వేలు నిర్వహించి ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేయాలని, రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని అక్టోబర్ 17న చలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, వై విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్, బండి పద్మ మరియు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## మల్లన్నపాలెం గ్రామానికి ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ

- గ్రామ ప్రజల సంతోషం వ్యక్తం.

**ముదిగొండ, అక్టోబర్ 15, నీలగిరి వార్త.**



మల్లన్నపాలెం గ్రామ ప్రజలు, విద్యార్థులు, ప్రయాణికులు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ఆర్టీసీ బస్సు సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. గ్రామ ప్రజల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తక్షణమే స్పందించి బస్సు మళ్లీ నడవడానికి చర్యలు తీసుకున్నారు.గ్రామ మాజీ సర్పంచులు, నాయకులు గ్రామ ప్రజల తరపున ఈ సమస్యను ఉప ముఖ్యమంత్రికి తెలియ జేయగా, వెంటనే స్పందించి బస్సు మళ్లీ నడవడానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, విద్యార్థులు ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.బస్సు సమయాలు:ఉదయం 8 గంటలకు ఖమ్మం నుండి బయలుదేరి, 9 గంటలకు మల్లన్నపాలెం బొడ్రాయి సెంటర్‌కి చేరుతుంది. సాయంత్రం 4 గంటలకు ఖమ్మం నుండి బయలుదేరి, 5 గంటలకు గ్రామానికి చేరుతుంది.బస్సు సేవలు తిరిగి ప్రారంభమవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు ప్రయాణ సౌకర్యం పొందుతున్నారని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## ఎస్సీ కాలనీలో నెలకొని ఉన్న పారిశుద్ధ సమస్యను పరిష్కరించాలి

సామాజిక కార్యకర్త గడ్డం అంజి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 15**





మునగాల:మండలపరిధిలోని కోదం దరామాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో కాలువలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో నెల రోజుల నుంచి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని బుధవారం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గడ్డం అంజి వాపోయారు.స్థానికపంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని, కాల్వ వెంట పిచ్చి మొక్కలు పెరిగి రాత్రి సమయంలో బయటికి వెళ్లాలంటే క్రిమికీటకాలు వస్తాయేమో అని భయభ్రాంతులకు గురవుతున్నామని మా బజారు డ్రైనేజీ కాలువలు పిచ్చి చెట్లు పెరిగి ఉండగా మేమే క్లీన్ చేసుకునే పరిస్థితి ఏర్పడిందని వెంటనే సంబంధిత శాఖఅధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి జన్మదిన వేడుకలు

భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

అణు పితామహుడు భారత రక్షణ రంగాన్ని అగ్ర పథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి శాస్త్రవేత్త భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం అని లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ప్రెసిడెంట్ ఇడం రాములు అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . అధ్యక్షులు ఇడం రాములు ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలలు కనండి సాకారం చేసుకోండి అంటూ ఆయన చిన్నారులకు సూచించే వారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఇడం రాములు ,జెడ్ సి వనం శ్రీనివాసులు, లయన్స్ పగిడిమర్రి రఘురాములు, గాజుల రాజేష్, డాక్టర్ పి జె సామ్సన్, చేపూరి భీష్మాచారి, వింజమూరి బ్రహ్మాచారి, చందు, మోహన్, శారదా, పద్మ ,బోడి, సునీత, భవాని, మోహన్, తదితరులు పాల్గొన్నారు.



## కళాక్షేత్రం లో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయండి

కుడా వైస్ చైర్మెన్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.

కాళోజీ కళాక్షేత్రం మ్యూజికల్ గార్డెన్ లో క్షేత్ర స్థాయిలో పరిశీలన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాళోజీ కళాక్షేత్రం లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చే యాలని కుడా వైస్ చైర్మెన్ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. బుధవారం కాళోజీ కళా క్షేత్రం తోపాటు కాకతీయ మ్యూ జికల్ గార్డెన్ లో కొనసాగుతున్న పనులను వైస్ చైర్మెన్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భం గా వైస్ చైర్మెన్ మాట్లాడుతూ కాళోజి కళాక్షేత్రంలో అంతర్గతంగా కొనసాగుతున్న కొన్ని ఇంటీరియర్ పనులను పరిశీలించి నాణ్యత లో రాజీ పడకుండా వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. అనంతరం కాకతీయ మ్యూజికల్ గార్డెన్ లో (కే ఎం జీ) క్షేత్రస్థాయిలో సందర్శించి మిగిలిపోయిన ఫినిషింగ్ పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సి పి ఓ అజిత్ రెడ్డి ఈ ఈ భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.



## తాడువాయిసెయింట్ ఆన్స్ స్కూల్ నందు గుండె,ఊపిరితిత్తుల పునర్జీవనం పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ వినయ్ కుమార్,

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 15**

మునగాల:మండల పరిధిలోనిప్రాథమిక ఆరోగ్యకేంద్రం రేపాలఆధ్వర్యంలో గుండె ఊపిరితిత్తుల పునర్జీవనం వారం సందర్భంగా సెయింట్ ఆన్స్ స్కూలునందు డాక్టర్ వినయ్ కుమార్,డాక్టర్ వైష్ణవి, ఆరోగ్య విస్తరణ అధికారి బి భాస్కర్ రాజు, అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వారు మాట్లాడుతూ ప్రతి వంద మరణాల్లో పది మరణాలు ఆకస్మికంగా గుండె పోటుతో మరణిస్తున్నారని ఎవరైనా గుండె సమస్య తో మరణించినట్లయితే గుండె ఊపిరితిత్తుల పునర్జీవనం ద్వారా బ్రతికించవచ్చునని తెలిపారు. ఎక్కువగా ఆహార అలవాట్లు, వ్యాయామం, శారీరక శ్రమ లేకపోవడం వలన గుండె పోటువస్తుంది కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో స్కూలు టీచర్లు, విద్యార్థులు, ఆశ కార్యకర్త మయూరి, తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కిట్ అందజేత

**దేవరకొండ నీలగిరి వార్త**

క్రీడల ద్వారా శారీరక ఉల్లాసంతో పాటు మానసిక పరివర్తన వృద్ధి చెందుతుందని లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ప్రెసిడెంట్ ఇడం రాములు అన్నారు. బుధవారం దేవరకొండ మండలంలోని గొట్టిముక్కల ప్రాథమిక పాఠశాల లో ఆయన సొంత హార్థిక సహాయంతో 55 రకాల ఆటల స్పోర్ట్స్ కిట్టును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కోట సరిత, ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి , కోశాధికారి చిలుకూరి వెంకటేశ్వర్లు, జెడ్ సి వనం శ్రీనివాసులు ,లయన్స్ పగిడిమర్రి రఘురాములు, గాజుల రాజేష్ , డాక్టర్ పి జె శాంసన్,ఫాస్ట్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ, ఉపాధ్యాయులు రామావత్ బాలోజీ నాయక్ , నర్సింగ్ రావు , చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ కడారి అయ్యన్న యాదవ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జాజాల పద్మ, నిరంజన్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ గారి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి ఆశీస్సులతో బుధవారం నామినేషన్ దాఖలు చేయడానికి నగరంలోని తెలంగాణ భవన్ నుంచి బయల్దేరిన బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ కి బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు లు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేశారు.



## ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే

**తాండూరు, అక్టోబర్ 15 నీలగిరివార్త :**

ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. బుధవారం తాండూరు పట్టణంలోని సమద్ ఫంక్షన్ హాల్ లో తాండూరు పట్టణ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. పలబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, నాయకులు అభిబ్ లాల తదితరులు పాల్గొన్నారు.



## కాలనీ అభివృద్ధి పనులపై కార్పొరేటర్ కి వినతి పత్రం అందించిన సాయి బాబా కాలనీవాసులు

**హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 15):**

హయత్ నగర్ డివిజన్లోని సాయిబాబా కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బుధవారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ని వారి నివాసంలో కలిసి కాలనీ సమస్యలపై వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు సాయిబాబా కాలనీలో పూర్తిస్థాయిలో సిసి రోడ్ల సదుపాయం లేకపోవడంతో కాలనీవాసులు అనేక ఇబ్బంది కార్పొరేటర్ కి వివరించి సిసి రోడ్ల నిర్మాణానికి వినతి పత్రం అందించడం జరిగింది, కార్పొరేటర్ స్పందించి అధికారులతో సమీక్షించి వీలైనంత త్వరగా సాయిబాబా కాలనీలో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని వారు సాయిబాబా కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బి. రవి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మహేందర్, రవీందర్, శ్రీనివాస్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## కంటి పరీక్షలకై క్యూ లైన్‌లో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి

**ఖమ్మం, నీలగిరి వార్త అక్టోబర్ 15:**

ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా నిరాడంబర జీవనం గడిపే ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఏళ్లు గడుస్తున్నా అదే ఒరవడి సాగిస్తున్నారు సైకిల్‌పై వెళ్లడం, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం వంటివి ఆయన విషయంలో సర్వ సాధారణంగా కనిపిస్తాయ ఈ క్రమంలోనే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రిలో కంటి పరీక్షల కోసం ఆయన వచ్చారు. అక్కడ అందరితో పాటే ఓపీ చీటీ తీసుకుని వైద్యుల గది ముందు క్యూలో వేచి ఉండి తన వంతు వచ్చాక కంటి పరీక్ష చేయించుకున్నారు వార్డు మెంబర్, ఎంపీటీసీలే హంగూ ఆర్భాటాలతో జీవిస్తుండగా 25 ఏళ్లు ఎమ్మెల్యేగా కొనసాగిన గుమ్మడి నర్సయ్య సాధారణ పౌరుడిగా ప్రజలతో పాటు ఆయన క్యూ లైన్ లో ఉండటాన్ని పలువురు అభినందించారు



# దీపావళి ముందు మల్కాజ్‌గిరి శ్మశానవాటికల ఆకస్మిక తనిఖీ:

## ఏఎంహెచ్ఓ కఠిన హెచ్చరికలు

**మల్కాజ్‌గిరి నీలగిరి వార్తా ప్రతినిధి**

రానున్న దీపావళి పండుగ సందర్భంగా మల్కాజ్‌గిరి కాకతీయ నగర్‌లోని శ్మశానవాటికలను మల్కాజ్‌గిరి అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ (ఏఎంహెచ్ఓ) ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో శ్మశానవాటికల పరిస్థితిని పరిశీలించి, సంబంధిత అధికారులకు, కాటికాపర్లకు పలు సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. తనిఖీల సందర్భంగా ఏఎంహెచ్ఓ మాట్లాడుతూ, శ్మశానవాటికల్లో చెట్లు, శిథిలాలు పేరుకుపోవడం, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని, ఇది స్థానిక ప్రజలకు ఇబ్బంది కలిగిస్తోందని అన్నారు. పండుగ సీజన్ లో ప్రజలు ఎక్కువగా వచ్చే సమయంలో ఇలాంటి సమస్యలు తలెత్తకూడదని, వెంటనే శుభ్రం చేయాలని ఆదేశించారు. "పండుగలోపు శుభ్రత పనులు పూర్తి కాకపోతే, ప్రస్తుత కాంట్రాక్టర్ల స్థానంలో వేరే వారిని నియమించి, బాధ్యతలు అప్పగిస్తాం" అని కఠినంగా హెచ్చరించారు.ఇంకా, శ్మశానవాటికల చుట్టూ ఉన్న గోడలు, మరుగుదొడ్లు, నీటి సదుపాయాలను కూడా తనిఖీ చేశారు. దీపావళి సందర్భంగా ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ తనిఖీలో స్థానిక మున్సిపల్ సిబ్బంది, హెల్త్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. గతంలో కూడా ఇలాంటి సమస్యలు ఎదుర్కొన్న నేపథ్యంలో, ఈసారి కచ్చితమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.



# వ్యాయమయం, యోగతో ఆరోగ్యం

## -శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల 2కే రన్

**తాండూరు, అక్టోబర్ 15 నీలగిరి వార్త:**

వ్యాయమయం, యోగతో ఆరోగ్యంతోపాటు ఆనందం,ప్రశాంతత లభిస్తుందని డాక్టర్ వెంకటసుబ్బయ్య , యోగ గురూజీ ప్రవీణ్ తెలిపారు. బుధవారం శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ , డీన్ ,సిబ్బందితో కలిసి పాఠశాల క్యాంపస్ నుండి 2కే రన్ విల్యామున్ స్కూల్ వరకు కొనసాగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వ్యాయామం, యోగ చేయడంవల్ల రోగాలుదరి చేరవని అన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ అవసరానికి తప్ప అనవసరంగా వాడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, పతంజలి యోగా బృందం సభ్యులు, ప్రిన్సిపాల్ సత్య శ్రీనివాస్ , డీన్ ఆర్.కె.ప్రభాకర్ రావు, ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జ్ విజయ్ వెస్లీ, పిఈటిలు విజయ్ భాస్కర్, ఉప్పరి వెంకటేశం, ఎఓ మురళీ మనోహర్ రెడ్డి ,సిబ్బంది పాల్గొన్నారు.



# నేతలు,అధికారుల అండతో ఆగని అక్రమ మట్టి తవ్వకాలు

## - అభివృద్ధి పనుల పేరుతో ప్రభుత్వానికి భారీగా గండి

**తాండూర్, అక్టోబర్ 15 నీలగిరి వార్త:**

నేతలు,అధికారుల అండతో అక్రమ మట్టి తవ్వకాలు ఆగడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున అక్రమ మట్టి తవ్వకాలు కొనసాగుతున్నా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తాండూర్ మండలంలోని అంతారం గ్రామ శివారులో నేషనల్ హైవే కాంట్రాక్టర్లు ఎలాంటి ప్రభుత్వా అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలు కొనసాగిస్తున్నారు. పేదలను బెదిరించి అక్రమ మట్టి తవ్వకాలను రోజుకు వందలాది చొప్పున లారీలలో తరలిస్తున్నారు. భూ నిర్వాసితులు లారీలను అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారు. అంతారం గ్రామ శివారులోని సర్వే నంబర్ 58, 2 లలో నిరుపేదైన దళితులకు ప్రభుత్వం అసైండ్ పట్ట భూములను కేటాయించింది. అసైండ్ భూముల్లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలను నిలిపి వేయాల్సిన అధికారులు అటు వైపు కన్నెత్తి చూడలేక పోతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ప్రతి రోజు అక్రమంగా వందలాది లారీల మట్టి అక్రమంగా తరలించడంతో ప్రభుత్వానికి భారీగా గండి పడుతోంది. జిల్లా అధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వాకాలపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు





## పొరుగు రాష్ట్రాల ధాన్యం రాకుండా సరిహద్దులలో గట్టి నిఘా

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడించారు

## ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ధాన్యం సేకరణ కోసం జిల్లాలో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ మంత్రుల దృష్టికి తెచ్చారు. జిల్లాలో ఈసారి ఖరీఫ్ లో 1. 52 వేల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారని, 3,84,800 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. నియోజకవర్గాల పరిధిలోని పలు మండలాలలో ధాన్యం దిగుబడులు వస్తున్నందున జిల్లాలో 129 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, ఈ కేంద్రాలలో ధాన్యం సేకరణ జరిపేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, రైతులు ధాన్యం విక్రయించిన 24 గంటల లోపే ట్యాబ్ ఎంట్రీ జరిగేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కూడా అందుబాటులో ఉంచుతామన్నారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ సజావుగా జరగాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 66.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ధాన్యం సాగు చేసినందున, 148.30 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడులు చేతికందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.దీనిని దృష్టిలో పెట్టుకుని సుమారు 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు, సన్న రకానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 500 చొప్పున బోనస్ అందించనుందని తెలిపారు.బోనస్ అందిస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి కూడా సన్న ధాన్యం ఇక్కడికి తరలించి విక్రయించేందుకు పలువురు ప్రయత్నించే అవకాశాలు ఉన్నందున, పొరుగు రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ విషయంలో పోలీసు శాఖ జిల్లా యంత్రాంగంతో సమన్వయము ఏర్పర్చుకుని సమర్థవంతంగా పని చేయాలని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు నష్టం వాటిల్లకుండా, ఇబ్బందులు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల వ్యవధిలో వారి ఖాతాలలో బిల్లులకు సంబంధించిన డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చూడాలని, గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్ సరిపడా సంఖ్యలో సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు.ఎక్కువ సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకుని ధాన్యం తూకం జరిగేలా, ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు రవాణా జరిగేలా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ధాన్యం అమ్మకాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తెలియజేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ను నెలకొల్పాలని ఆదేశించారు. రైతుల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్లకు సూచించారు.క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని తెలిపారు.పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు రాకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు సరిపడా గిడ్డంగులు, స్టోరేజ్ పాయింట్లను గుర్తించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్సు అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , ట్రైనీకలెక్టర్ హర్ష్ చౌదరి ,డీఆర్డీఓ శ్రీనివాస్ , , డీఎస్ఓ సుదర్శన్ , సివిల్ సప్లైస్ డీఎం మోహన్ కృష్ణ,, జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం , డీసీఓ నాగార్జున , లీగల్ మెట్రోలజి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ సారంగా పాణి , సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# సింధూర్ ఎంక్లేవ్ వాసుల సమస్యలను పరిష్కరిస్తాం: మధుయాష్కి గౌడ్

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (అక్టోబర్15):**

ఎల్బీనగర్ లోని సింధూర్ ఎంక్లేవ్ అపార్ట్మెంట్ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. ఎల్బీనగర్ లోని సింధూర్ ఎంక్లేవ్ కాలనీలోని యువేరా అపార్ట్మెంట్ లో స్థానికులు ఏర్పాటు చేసిన సమావేశానికి రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి తో కలిసి మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నామని, ప్రైవేట్ టాక్సీవాళ్లు రోడ్ల పక్కనే వాహనాలు పార్కు చేస్తున్నారని, ఇదేమని అడిగితే దాడులు చేస్తున్నారని పేర్కొన్నారు. పార్కును అభివృద్ధి చేయాలని డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కోరారు. మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ... ఎల్బీనగర్ ప్రధాన జాతీయ రహదారి నుంచి సింధూర్ ఎంక్లేవ్ కు నేరుగా రోడ్డు కనెక్టివిటీ విషయంపై ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. సర్వీస్ రోడ్డులో కాలనీకి వచ్చే దారిలో అడ్డగోలుగా పార్కింగ్ చేయకుండా పోలీసు అధికారులతో మాట్లాడుతానని పేర్కొన్నారు. ప్రైవేట్ టాక్సీ డ్రైవర్లు దాడి చేస్తున్న విషయంపై, కార్లలోనే కూర్చొని మద్యం సేవించడం ఇకనుంచి జరగకుండా పోలీసులు కఠినంగా చర్యలు చేపడతారని పేర్కొన్నారు. ట్రాఫిక్ రద్దీ తదితర సమస్యల పరిష్కారానికి రోజు నలుగురు కానిస్టేబుళ్లను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా సూచించారు. కాలనీ నుంచి బయటికి డ్రైనేజీ కలిపే విషయం కోర్టు పరిధిలో ఉన్నందున స్టే వెకెట్ చేయించి చేయించాల్సిన అవసరం ఉందన్నారు. కాలనీ వెనుక భాగంలో ఉన్న ఖాళీ స్థలంలో పాల్గొన్న అభివృద్ధి చేపట్టాలా అధికారులతో మాట్లాడుతానన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 200 కోట్లతో ఎల్బీనగర్లో అభివృద్ధి పనులు జరిగాయని, గతంలో నగర నిధులన్నీ కాళేశ్వరంకే తరలించారని పేర్కొన్నారు. మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ.. ఎల్బీనగర్ నుంచి పెద్ద అంబర్పేట్ వరకు రూ. 650 కోట్లతో మెట్రో కం ఫ్లై ఓవర్, మరియు రోడ్డును నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపించినట్లు పేర్కొన్నారు. అది పూర్తి అయితే ట్రాఫిక్ సమస్యలు తీరుతాయన్నారు. సింధూర్ లో వాసులకు రోడ్డు కనెక్టివిటీ ఇచ్చేందుకు ఇప్పటికే జోనల్ కమిషనర్, ట్రాఫిక్ అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. మిగతా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధుయాష్కిగారు ట్రాఫిక్ డిసిపి తో ఫోన్లో మాట్లాడి రోడ్డు కనెక్టివిటీ తో ట్రాఫిక్ సమస్య పరిష్కారం చూపేలా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ ఏసిపి నవీన్ రెడ్డి లాండ్ ఆర్డర్ ఎస్ఐతోనూఎల్బీనగర్ మాట్లాడి టాక్సీ డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి కాలనీవాసులకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ నవీన్ రెడ్డి , కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి , మనసురాబాద్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బుద్ద సత్యనారాయణ , నాయకులు భీమిడి రామకృష్ణారెడ్డి , అపార్ట్మెంట్ వాసులు నర్సిరెడ్డి, రాజేందర్ రెడ్డి , జానకి రామ్ రెడ్డి, రాజు, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి జై కొట్టిన అఖిలపక్షం

## - బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి - అఖిలపక్ష పార్టీలు

**తాండూరు, అక్టోబర్ 15 నీలగిరివార్త:**

బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి అఖిలపక్షం జై కొట్టింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి అఖిలపక్ష పార్టీలు అభిప్రాయం వ్యకం చేశాయి. బుధవారం తాండూర్ లోని వినాయక కన్వెన్షన్ ఆల్ లో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే పరిష్కార మార్గాలు భవిష్యత్ కార్యాచరణ పై బీసీ జేఏసీ నాయకులు కందుకూర్ రాజ్ కుమార్, ఈడిగ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు బీసీ సంఘాల బీసీ మేధావుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈనెల 18 వ తేదీ జరిగే బీసీ బంద్ ను విజయవంతం చేయాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది.బీసీ సంఘాల సంయుక్త సమావేశం లో పాల్గొన్న కాంగ్రెస్ ,బిజెపి , టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ రాష్ట్రంలో జరిగే బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి అఖిలపక్షం జై కొట్టింది. హైకోర్టు ఇచ్చిన స్టే పై సుప్రీంకోర్టుకు వెళ్లాలని అలాగే బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించడానికి ప్రధాని నరేంద్ర మోడీని అఖిలపక్షంతో సీఎం రేవంత్ రెడ్డి వెళ్లి కలిసి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని అన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచే వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించవద్దని అఖిలపక్ష సమావేశం ఏకగ్రీవంగా డిమాండ్ చేసింది . ఈ కార్యక్రమంలో నాయకులు రవి గౌడ్, డాక్టర్ సంపత్ కుమార్, బాల్ రెడ్డి, మురళీ గౌడ్, ఉత్తమ్ చెంద్, యు రమేష్ కుమార్, భద్రశ్వర్, నీరజ బాల్ రెడ్డి, సోముశెంకర్, పటేల్ విజయ్ కుమార్, బీసీ ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ సంఘాల అధ్యక్షులు ,కుల సంఘాల అధ్యక్షులు ప్రజా సంఘాల అధ్యక్షులు మహిళా సంఘ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




# కుత్బుల్లాపూర్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాను: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

ఈరోజు దుండిగల్ మున్సిపాలిటీ పరిధి సారెగూడెంలో 17.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన "కమ్యూనిటీ హాల్" ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కుత్బుల్లాపూర్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం ద్వారా సమీప కాలనీల వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, నాయకులు బాల్ రాజ్, శ్రీశైలం, వీరస్వామి, శ్రీను, నాగార్జున, మల్లేష్, దర్శన్, సత్యనారి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.





# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





-దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు తీగల గిరిధర్ రెడ్డి.

-రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.

-నిర్వాహకులు రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు.

**మద్దిరాల నీలగిరి వార్త అక్టోబర్ 16**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామం లో బుధవారం (ఎఫ్ పి సి) మద్దిరాల మండల ఆగ్రో ఫెడ్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ముకుందాపురం జి కొత్తపల్లి చందుపట్ల పోలుమల్ల గ్రామాలలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలనుప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రేడ్ ఎ రకం (బి పి టి) సాంబ మసూరి జేజీఎల్ ఐ ఆర్ 64 హంస సురేఖ ఎం టి యు 1010జి ఆర్ 11 ఎన్ ఎల్ ఆర్ మొదలగు వరి ధాన్యానికి 2389/రూపాయలు సాధారణ రకం ఐ ఆర్ 64 సిజి లు స్వర్ణ మసూరి జి ఆర్ 11గొట్టేలు మొదలగు వరి ధాన్యానికి 2364/రూపాయలు మద్దతు ధర ఇస్తున్నాము అంతేకాకుండా తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన సన్నధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాకు 500/రూపాయలు బోనస్ గా ఇస్తుంది కాబట్టి మట్టి రాళ్లు పెల్లలు చెత్త పొల్లు మొదలగునవి 1.0% పూర్తిగా తయారు కానీ కుంచించు కుంచించుకు పోయిన ధాన్యం 3% చెడిపోయిన రంగు మారిన మొలకెత్తిన పురుగులు తిన్న ధాన్యం 5% పక్వం కాని పదార్థములు 1.0% కల్తీ తక్కువ రకములు 3% తేమ 5% ఉండేలా రైతులు నాణ్యమైన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించి మద్దతు ధరను పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆఏషా ఫర్వీన ఎ పి ఎం రామ్ శెట్టి శ్రీనివాస్ సిసి సుధాకర్ సి ఓ ధర్మారపు సైదులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు పచ్చిపాల సుమతి వెంకన్న వాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నారాయణరెడ్డి బొబ్బిలి వెంకన్న పాక అమృత మల్లు కొమ్ము వెంకన్న అశోక్ శ్రావణ్ ఉప్పలమ్మ పాల్వాయి రాములు పుప్పలింగయ్య శ్యామ్ రెడ్డి లింగరాజు రేసు లింగయ్య తునికి మల్లయ్య రేసు వెంకన్న పాతూరి లింగారెడ్డి తవడ శ్రీనివాసరెడ్డి విజిత రజిత ఉమా పాల్వాయి బాలయ్య గుర్రాల మనోహర్ వాసిరెడ్డి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలై పాదయాత్రకు శ్రీకారం చుట్టిన గురుస్వామిరమాసంజీవరెడ్డి

ఈ నెల 24న అయ్యప్పస్వామి గుడి నుంచిమహా పాదయాత్ర ఆరంభం

మహాపాదయాత్రకు అవాంతరాలు లేకుండా చూడాలని ప్రత్యేక పూజలు

స్వాముల వారి సామూహిక మహా పాదయాత్ర కు

గురుస్వాములు రమాసంజీవరెడ్డి నర్రా బిక్షపతి ల ఆశీస్సులు

**ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త**

ఈనెల 24న బీహెచ్ఈఎల్ అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సామూహిక మహా శబరిమలై పాదయాత్రకు శ్రీకారం చుట్టామని గురుస్వాములు కొత్త కాపు రమా సంజీవరెడ్డి, పటేల్ డాక్టర్ నర్రా బిక్షపతిను తెలిపారు.మంగళవారం మహా పాదయాత్ర పవిత్ర కరపత్రాలను విడుదల చేస్తూ గురుస్వాములు మాట్లాడారు. శబరిమలై మహాపాదయాత్ర అంత సులువైన యాత్ర కాదని,ఎంతో కఠోర దీక్షతో పాదయాత్రలో పాల్గొనవల్సి వస్తుందన్నారు కొన్ని వేల కిలోమీటర్ల పాదయాత్రలో స్వామియే శరణం అయ్యప్ప శరణం శరణం అయ్యప్ప అంటూ స్వామి వారిని ధ్యానిస్తూ, కఠోర నిష్టతతో మహా పాత్ర ఉంటుందని గురుస్వాములు కొత్త కాపు రమా సంజీవరెడ్డి, నర్రా బిక్ష పతులు తెలిపారు.పాదయాత్ర దారి మధ్యలోఉన్న అన్ని దేవాలయాలను దర్శించుకుంటూ,రాత్రి వేళలో ఆయా దేవాలయాలలో బసలను ఏర్పాటు చేసుకొని, అయ్యప్ప స్వాములు భక్తి శ్రద్ధలతో తమ యాత్రను కొనసాగిస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎల్లలు దాటి సాగే ఈ కాలినడకన ప్రయాణానికి ఇతర రాష్ట్రాల ప్రభుత్వ పెద్దలు స్వాముల కు ఎటువంటి ఆటంకం కల్గకుండా కలగకుండా ప్రభుత్వ పరంగా వారికి సహాయ సహకారాలు అందించాలని ఆంధ్రప్రదేశ్, కేరళ ఇతర రాష్ట్ర ప్రభుత్వాల పెద్దలను కోరారు. భిన్నత్వంలో ఏకత్వం అన్న భారత సంస్కృతీసంప్రదాయాలకు అయ్యప్ప స్వాముల మహా పాద యాత్ర పెద్ద నిదర్శనమని అన్నారు. భారత మత సామరస్యానికి ఇదొక ధర్మ మార్గమని అన్నారు.



## ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి : జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 15**

జనవరి 25 26 27 28 తేదీలలో హైదరాబాదులో మొదటిసారిగా జరగబోయే 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని బుధవారం మిర్యాలగూడ భాగ్యనగర్ కాలనీలో ఇంటింటికి ప్రచారం చేస్తూ కరపత్రం ఇవ్వడం జరిగింది మిర్యాలగూడ ఐద్వా 2 టౌన్ కార్యదర్శి . జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన మాట్లాడుతూ ఈ మహాసభకు దేశ నలుమూలల నుండి సుమారు 1000 మంది మహిళా ప్రతినిధులు ఈ మహాసభకు హాజరు అవుతారని ఈ మహాసభలలో చట్టసభలలో మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం మహిళలు చేస్తున్న సుదీర్ఘకాల పోరాటం కేవలం రాజకీయ అధికారములో సమాన భాగం కోసం నిర్వహిస్తున్న ఉద్యమం మాత్రమే కాదు స్త్రీల పట్ల సామాజికంగా నూ సంస్కృతికంగానూ ఉన్న మోసపూరిత భావజాలానికి ఇది సవాల్ సమాజంలో సగభాగంగా ఉన్న మహిళల ఓట్ల కోసం కేంద్ర ప్రభుత్వం చట్టం చేసినప్పటికీ వెంటనే అమల్లోకి తేకుండా జనగణన నియోజకవర్గాల పునర్విభజన అనే పేరుతో తీవ్ర కాలయాపన కు పూనుకుంటూ మహిళలను మభ్యపెడుతుంది మహిళలు దీనిని గమనించి అప్రమత్తతతో అమలు కోసం ఉద్యమిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకు రాళ్లు హాలీమా సైదమ్మ చాందిని విజయలక్ష్మి కృషి తునిస పాల్గొనడం జరిగింది



## ఎలిమినేటి పెద్దయ్య 20వ వర్ధంతి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ తాలూకా మొదటి తరం కమ్యూనిస్టు పార్టీ నాయకులలో ఒకరు నీతి నిజాయితీ నిబద్ధత గల యోధులు కడవరకు కమ్యూనిస్టుగా కొనసాగిన మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ ఎలిమినేటి పెద్దయ్య 20వ వర్ధంతి సందర్భంగా దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్లో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పల్లా నర్సింహా రెడ్డి ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి, జూలూరి వెంకట్రాములు, గంగిడి రాంరెడ్డి, నాయకులు శ్రీపతి భూపాల్ రెడ్డి, కాటం గోవర్ధన్, వట్టేపు శివకుమార్, జల్లెల లింగం, ముదిగొండ శ్రీను, పిరాటి అంజయ్య సైదులు ఉడుత జంగయ్య, దాసరి మహేష్, రమేష్ కృష్ణారెడ్డి, సతీష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో

వనస్థలిపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద మీల్స్ అండ్ వీల్స్

**దేవరకొండ నీలగిరి వార్త**

లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ లయన్ నల్ల మాద నారాయణరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాదులోని వనస్థలిపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 200 మందికి కిచిడి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆహారాన్ని అందించడమే కాక విద్యా వైద్య ఆరోగ్య కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్ల మాద నారాయణరెడ్డి ఎన్. శోభారాణి, డాక్టర్ ఎన్ . రణధీర్ రెడ్డి, లయన్ బి. రవీంద్రరావు, లయన్ డి. వెంకట్ రెడ్డి ,లయన్ పి. లింగయ్య, లయన్ డీ రాధాకృష్ణ లయన్ యాదగిరిరెడ్డి ,సముద్రాల గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



## త్రిపురారం మండల (జీ పి వో) గ్రామ పాలన అధికారుల నూతన సంఘం ఎన్నిక

అధ్యక్షులుగా వలం పట్ల పోషయ్య, ప్రధాన కార్యదర్శిగా మట్టపల్లి గురువయ్య

**నీలగిరి వార్త/ నల్గొండ బ్యూరో/ అక్టోబర్ 15**

త్రిపురారం మండలం గ్రామ పాలన నూతన సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించారు దుగ్గెపల్లి పల్లి గ్రామ పాలన అధికారి వల్లంపట్ల పోషయ్య అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు ప్రధాన కార్యదర్శిగా మట్టపల్లి గురవయ్య ఉపాధ్యక్షులుగా పల్ల ప్రవీణ్ కోశాధికారిగా బానోత్ రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తాసిల్దార్ గాజుల ప్రమీల తెలిపారు కార్యక్రమంలో ఆర్ ఐ గుండబోయిన సైదులు, సీనియర్ అసిస్టెంట్ కల్పన, సిబ్బంది అవిరేండ్ల సైదులు,చిలుకల సైదులు యాదవ్, పగడాల సైదులు, అంతటినరసింహారావు, లక్ష్మల లింగమ్మ,తదితరులు పాల్గొన్నారు



## మాడులపల్లిలో పోషణ మాసం కార్యక్రమం

ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపివో చంద్రకళ

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 15**

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల మాడుగులపల్లి మండలంలో గల గ్రామపంచాయితీ కార్యాలయం నందు పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ ముఖ్యఅతిథిగా హాజరైనారు కార్యక్రమాన్ని ఉద్దేశించి కిషోర బాలికలకు పోషకాహారము మిల్లెట్స్ చిరుధాన్యాలు, పప్పులు, పాలు, పండ్లు , మునగాకు, గోంగూర ,బచ్చలకూర, తోటకూర, క్యారెట్లు బీట్రూట్లు, పల్లీలు, బెల్లం, నువ్వులు, ఖర్జూర, గుడ్లు, మాంసాహారం ,చేపలు తీసుకోవాలని పోషకాల స్టాల్ ఏర్పాటు చేసి చెప్పడం జరిగింది. పరిసరాల పరిశుభ్రత ,వ్యక్తిగత పరిశుభ్రత, విద్య వల్ల కలిగే లాభాలు, బాల్య వివాహాలు వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, చక్కెర, నూనెలు, ఉప్పు ఎక్కువ తీసుకోకూడదని పిల్లలకు తెలియజేసినారు . ఐ సి పి ఎస్ రమణి బాలల పరిరక్షణ కమిటీ గురించి తెలియచేశారు తదుపరి సామూహిక శ్రీమంతాలు , అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ప్రతిజ్ఞ చేయించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ ఎంఈఓ వెంకటమ్మ , ఎమ్మార్వో సరోజని పావని ,డీటీ సైదులు ఏపీఓ శ్రీనివాస్ రెడ్డి , ఐసిడిఎస్ సూపర్వైజర్స్ లక్ష్మి,పరిమి రజని, జే నాగమణి, ఐసీపీఎస్ రమణి,ఆశ్రిత ఎన్జీవో కవిత హెల్త్ సూపర్వైజర్ సభస్తిన, ఏఎన్ఎం స్లివ నక్షత్ర, కవిత మండలంలోని అంగన్వాడీ టీచర్స్ , ఆశలు,కిషోర్ బాలికలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలకు దాతల సహాయం అభినందనీయం: ఎంఈఓ లావూరి బాలు

ఊట్లపల్లి పాఠశాలలో సొంత ఖర్చులతో 20,000 టీవీని బహుకరించిన ప్రధానోపాధ్యాయులు ఎస్ కే సలీమా

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 15**

ప్రాథమిక పాఠశాల ఉట్లపల్లి లో ఇటీవల పదోన్నతి పై వచ్చిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఎస్.కె .సలీమ ప్రభుత్వ పాఠశాలకు 20వేల విలువైన టీవీ ను బహుకరించడం జరిగింది విద్యార్థులకు సులభంగా బోధించడానికి డిజిటల్ తరగతి మాదిరిగా తరగతి గదులను మార్చవలసిన సమయంలో స్వంత ఖర్చులతో సమకూర్చడం జరిగింది మండల విద్యాధికారి లావూరి బాలు ఎంపీపీ ఎస్ ఉట్లపల్లి పాఠశాలను సందర్శించి ప్రారంభం చేయడం జరిగింది. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు %ూఖ%. సలీమ విద్యార్థులకు సులభంగా దృశ్య శ్రవణం ద్వారా విషయవగాహన పొందుటకు తమ స్వంత ఖర్చుతో రూ. 20000ల విలువ గల టీవీని పాఠశాలకు బహుకరించారు. పాఠశాల విద్యార్థుల హాజరు పెంచుటకు వారి అభివృద్ధికి సహకరిస్తున్న హెచ్ఎం ని అభినందించారు



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం

**దేవరకొండ నీలగిరి వార్త**

ఐసిడిఎస్ ప్రాజెక్టు దేవరకొండ ఆధ్వర్యంలో పోషన్ మాసం ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బాలునాయక్ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మన పరిసరాలలో దొరికేటటువంటి ఆకుకూరలు, కూరగాయలు ,పండ్లు సిరి ధాన్యాలు, చిరుధాన్యాలు మరియు అంగన్వాడీ కేంద్రంలలో ఇచ్చే పౌష్టికాహారము అందరూ తప్పకుండా వినియోగించుకోవాలని తెలియజేశారు. జంక్ ఫుడ్ తినకుండా పోషక విలువలు కలిగినటువంటి ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా సామూహిక శ్రీమంతాలు ,అన్నప్రాసనలు అక్షరాభ్యాసాలు, వెల్ బేబీ షోలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో దేవరకొండ సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ ఐసిడిఎస్ సేవలు అన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎంపీడీవో డానియల్ ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ జమున ఇతర ప్రజా అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.













## జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహన దారుడి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ మార్షల్ శివకుమార్ యాదవ్




నీలగిరి వార్త ప్రతినిధి

( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

సూరారం సిగ్నల్ వద్ద ట్రాఫిక్ కదులు తుండగా బాలనగర్ నుంచి మెదక్ వెళ్తున్న బస్ కింద ద్విచక్ర వాహన దారుడు అదుపు తప్పి పడిపో యాడు. అక్కడే విధులు నిర్వహిస్తు న్నటువంటి ట్రాఫిక్ మార్షల్ కట్టేబోయిన శివకు మార్ వెంటనే స్పందించి సెకండ్ సమ యంలో ద్విచక్ర వాహనదారుడి ప్రాణా లు కాపాడినాడు. ఈ విజువల్స్ చూసిన పలువురి వాహనదారులు , ప్రాణాలు కాపాడిన శివకు మార్ ను అభినంది ంచారు.

## 18వ తెదిన తెలంగాణ బంద్ పిలుపు

బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి

జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పిలుపు



కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:

కరీంనగర్ బిసి సోదరులారా మనమందరం 18వ తేదీన తెలంగాణ బంద్ విజయవంతం చేయాలని అందరిని కోరుతున్నాను .పార్టీలకు అతీతంగా బీసీ సంఘాలకు అతీతంగా అందరం ఏకమై బీసీల సత్తా ఏందో బంద్ ద్వారా చూపిద్దామని మీ అందరిని పేరుపే రునా నమస్కరించుకుంటూ పిలుపునం దిస్తు న్నను. బీసీలతో ఆటలాడుతున్న ప్రభు త్వాల కు హెచ్చరించుకుంటూ మనందరం ఏక మౌదం ఒకటవుదాం.. బందును విజయ వంతం చేద్దాం మేము ఎంతో మాకు అంత మీరున్నది ఎంత మీకెందుకు పది శాతం మాకెందుకు ఇవ్వరు 42 శాతం బంద్ ద్వారా 18వ తారీకు నాడు నిరసన కార్యక్రమం చేపడతాం..

## నాణ్యమైన, నమ్మకమైన మద్యం కోసం " ఎక్సైజ్ సురక్ష యాప్



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

ప్రజలకు నిజమైన, నాణ్యమైన, నమ్మకమైన, సురక్షితమైన మద్యం అందించటం కోసం ప్రభుత్వం " ఎక్సైజ్ సురక్ష యాప్ "(ఏ.పీ.ఈ.ఎస్.ఏ) ను అందుబాటులోకి తీసుకువ చ్చినట్లు చోడవరం సర్కిల్ ఎక్సైజ్ సీ.ఐ కె.పాపు నాయుడు బుధవారం ఓ పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ఈ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలి అన్నారు. ఈ యాప్ ను ఉపయోగించి మద్యం షాపుల్లో కొన్న మద్యం బాటిల్ మూతపై వున్న హీల్ / క్యూ ఆర్ కోడ్ వినియోగదారులు స్కానింగ్ చేసి మద్యం బాటిల్ యొక్క పూర్తి వివరాలు .... బ్రాండ్ పేరు, బ్యాచ్, మ్యాన్యు ఫ్యాక్చరింగ్ తేదీ, ఎక్కడ తయారీ అయ్యింది, ఎమ్మార్పి ధర, ఏ డిపో నుంచి వచ్చింది ..తదితర వివరాలు పొందవచ్చును అని తెలియజేశారు. తద్వారా మద్యం సీసా పై వున్న లేబుల్ పై కల వివరాలుతో వినియోగదారుడు సరిపోల్చుకోవచ్చున్నారు. తద్వారా వినియోగదారుడు సదరు మద్యం సీసా నకిలీదా, నిజమైనదా అనేది తేలికగా గుర్తించవచ్చును అన్నారు. బీర్ బాటిల్ కు ఎటువంటి హీల్ కోడ్ ఉండదు,... కావున ఈ యాప్ ద్వారా గుర్తించడం కుదరదు అని, వినియోగదారులు గమనించాలన్నారు. మద్యం బాటిల్ కి మాత్రమే స్కానింగ్ చేసి పూర్తి వివరాలు పొందవచ్చునని, వినియోగదారులకు ఎటువంటి సందేహాలు ఉన్నను, .... స్టేషన్ హౌస్ ఆఫీసర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, చోడవరం వారిని సంప్రదించి పూర్తిగా వివరములు పొందవచ్చును అని తెలియజేసారు.

## ఈ నెల 19 న చోడవరంలో జిల్లా స్థాయి యోగా పోటీలు



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

ఈ నెల 19 న చోడవరం ఉషోదయ విద్యా సంస్థల ప్రాంగణంలో జిల్లా స్థాయి యోగా పోటీ లు నిర్వహిస్తున్నట్లు పతంజలి యోగ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు యోగా గురువు పుల్లేటి సతీష్ బుధవారం ఓ ప్రకటన లో తెలియజేశారు. అనకాపల్లి జిల్లా స్థాయిలో యోగాసనా పోటీలు నిర్వహించి, గెలుపొందిన యోగా క్రీడాకారులను అక్టోబర్ 25, 26 తేదీల్లో ఏ.పి. స్టేట్ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం లో జరగబోయే రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు అర్హత సాధిస్తారని తెలిపారు. అలాగే రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు డిసెంబర్ 27, 28, 29 తేదీల్లో ఇండియన్ యోగ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగబోయే జాతీయ స్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారని అనకాపల్లి జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లేటి సతీష్ తెలిపారు ఈ అవకాశాన్ని అనకాపల్లి జిల్లాలో ఉన్న యోగ క్రీడాకారులు అందరూ ఉపయోగించుకోవాలని తెలుపుతూ ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాలకు 9291276900 మొబైల్ నెంబర్ ను సంప్రదించవలసిందిగా తెలిపారు

## అక్రమంగా చెట్లు నరికివేత ... అడ్డుకున్న విఆర్ఓ

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

మండలం నరసయ్య పేటకు చెందిన (లక్ష్మీపురం రోడ్డు) లక్ష్మీగార్డెన్స్ వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను బుచ్చయ్యపేటకు చెందిన గాడి ఈశ్వరరావు బుధవారం ఇష్టానుసారం నరుకుతున్నాడు. నరికిన చెట్లను ఎప్పటికప్పుడు రవాణా చేసేందుకు ట్రాక్టర్ను వెంట తెచ్చుకొన్నాడు. విషయం తెలుసుకున్న స్థానికులు కొందరు అడ్డుకున్నప్పటికీ ఫలితం లేకపోయింది. నరసయ్యపేట సర్పంచ్ స్థానిక ఎమ్మెల్యే పర్మిషన్ ఉంది అంటూ మొండికేశాడు. చివరకు లక్ష్మీపురం సర్పంచ్ ఆదిగణపతి నాయుడు, వార్డ్ నెంబర్ రాజు, తాళ్లపరెడ్డి వీరు నాయుడు, భూతనాధు నాని కుమారు అడ్డుకొని, నరసయ్య పేట రెవెన్యూ అధికారి (విఆర్ఓ)కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులపై సంఘటన స్థలానికి చేరుకున్న విఆర్వో, అక్రమంగా చెట్లు నరికిన బుచ్చయ్యపేటకు చెందిన గాడి ఈశ్వరరావు పై కేసు నమోదు చేసి, ట్రాక్టర్ తో బాటు, పనిచేస్తున్న కూలీలపై కేసు నమోదు చేసినట్టు వీ.ఆర్వో. శ్రీనివాసరావు తెలియజేశారు.



# వార్షిక తనిఖీలలో భాగంగా కామారెడ్డి రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పి








కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర బుధవారం కామారెడ్డి రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సర్కిల్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కొత్త రికార్డు రూమును ప్రారంభించి పరిశీలించారుతదుపరి సర్కిల్ కార్యాలయ ఆవరణ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, మరియు దర్యాప్తులో ఉన్న గ్రేవ్ కేసుల ప్రగతిని సమీక్షించారు. ఎలాంటి కేసులు పెండింగ్‌గా ఉండకుండా చర్యలు తీసుకోవాలని, నేరాలు జరిగిన ప్రాంతాలను సర్కిల్ మ్యాప్‌లో స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా ఎస్పీ గారు అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,పోలీసు ఉద్యోగం బాధ్యత, సేవతో కూడినది. ప్రతి అధికారి తన పరిధిలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో నిబద్ధతతో వ్యవహరించాలి అని అన్నారు. గ్రేవ్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరాన్ని బట్టి టెక్నికల్ సపోర్ట్ వినియోగించుకోవాలని, సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లను తరచూ సందర్శించి కేసుల పురోగతిని సమీక్షిస్తూ ఎస్ హెచ్ ఓ లకు మార్గదర్శకాలు ఇవ్వాలని తెలిపారు. సర్కిల్ పరిధిలోని కేడి, సస్పెక్ట్, రౌడీ షీటర్లు కదలికలను క్రమం తప్పకుండా పరిశీలించి, వారి కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. ఆస్తి సంబంధిత నేరాలు చోటుచేసుకునే ప్రాంతాలను "క్రైమ్ హాట్ స్పాట్స్" గా గుర్తించి నిఘా బలపరచాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను "బ్లాక్ స్పాట్స్" గా గుర్తించి, ర్యాంబుల్ స్ట్రిప్స్, ఇసుక డ్రమ్ములు, సూచిక బోర్డులు, సీసీ కెమెరాలు వంటి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేరాల నిరోధకతకు, అలాగే జరిగిన నేరాల ఛేదనకు సీసీ కెమెరాల వినియోగాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని అన్నారు.డయల్ 100 కాల్ అందిన వెంటనే సంఘటనా స్థలానికి తక్షణం చేరుకుని సమస్యను పరిష్కరించేలా పోలీస్ స్టేషన్ సిబ్బంది స్పందన వేగాన్ని పెంచాలని, బ్లూకోల్ట్స్ మరియు పెట్రోల్ వాహనాలు 24%ఇ%7 గస్తీ నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ, సి.ఐ. రామన్ కి సూచించారు. చివరగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లను తరచూ తనిఖీ చేస్తూ, సిబ్బంది పనితీరును పర్యవేక్షిస్తూ ప్రజలకు మరింత సత్వర సేవలు అందించే దిశగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో సర్కిల్ ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి

### కలెక్టర్ కీర్తి చేకూరి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

జిల్లాలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించి, ఖర్చులను తగ్గించుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపునిచ్చారు.బుధవారం కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో రైతు నీరుకొండ సత్యనారాయణ నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని స్వయంగా పరిశీలించి, అక్కడ అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో 12 ఎకరాల్లో చెరకు, బొప్పాయి, అరటి, పసుపు, కంద, డ్రాగన్ ఫ్రూట్, జామ మొక్కలను సాగు చేయడం అభినందనీయమని, పలువురికి ఆదర్శం అని తెలిపారు. జిల్లాలో మొత్తం 43 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం జరుగుతోందని, అందులో 2300 మంది రైతులు పూర్తిస్థాయిలో ప్రకృతి పద్ధతులను అనుసరిస్తున్నారని చెప్పారు. అలాగే 18 డ్రోన్ల టెక్నాలజీ ద్వారా 7800 మంది రైతులు 10600 ఎకరాల్లో కషాయాలు వాడుతూ పురుగుమందుల వినియోగాన్ని తగ్గిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆవుపేడ, మూత్రం ద్వారా జీవామృతం తయారీ, మల్చింగ్, లింగాకర్షణ బుట్టల వాడకం వంటి ప్రకృతి పద్ధతులపై కలెక్టర్ రైతులతో చర్చించారు. ఈ సందర్శనం చాలా సంతృప్తికరంగా ఉందని తెలిపారు. ఏక్కడైనా సంస్కరణలు తొలి అడుగుతో సాధ్యం అవుతుందని, ఆ దిశలో కృషి చెయ్యడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, జిల్లా ఉద్యాన అధికారి ఎన్. మల్లికార్జున రావు, హెచ్.ఓ. డి. సుధీర్ కుమార్ (కొవ్వూరు), ఏపిసిఎన్ఎఫ్ డీపీఎం బి. తాతారావు, ఎమ్మార్వో ఎం దుర్గాప్రసాద్ అదనపు డీపీఎం మహబూబ్ వలి, వ్యవసాయ శాఖ ఏడి చింతల శ్రీనివాస్, ఏఓ ఎ. గంగాధర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్రఅధ్యక్షులుపోచంపల్లిజన్మదినం

ఈసందర్భంగాఘనసన్మానంచేసిన

బ్రాహ్మణసంఘసమాఖ్యనాయకులు

మార్కెట్ ఛైర్మన్ఉపేందర్ రెడ్డి ఆలయ ఛైర్మన్ రమేష్ సన్మానం

శ్రీఅభయ ఆంజనేయస్వామివారి దేవాలయంలో ప్రత్యేకపూజలు

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు(55)వ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కార్యవర్గం శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం రామకృష్ణాపురంలో వారి గోత్రనామాలతో అర్చన అభిషేకం కుంకుమ పూజలు జరిపించి, వారిని ఘనంగా సత్కరించిన తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గం పాల్గొనివారి జన్మదినోత్సవాన్ని శ్రీ ఆంజనేయస్వామి సన్నిధిలో ఘనంగా జరిపించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆంజనేయ స్వామి దేవాలయ డైరెక్టర్ కానాల శ్యాంసుందర్ రావు,బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు చెన్నూరి లక్ష్మీనర్సింహారావు, ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానాల శ్యాంసుందర్ రావు రాష్ట్ర కోశాధికారి పూరె ప్రసాద రావు, ఉప కోశాధికారి గూడరాజేశ్వరరావుప్రచారకార్యదర్శి గూడ జయరాం,సంయుక్త కార్యదర్శి దేవులపల్లిఅశోక్ కుమార్, మాల్యాల వెంకటేశ్వరరావు ఈసీ మెంబర్లు చకిలం నర్సింహారావు,కెవిబిశర్మ. ఎన్టీఆర్ వ్యవసాయమార్కెట్ ఛైర్మన్ చిలక ఉపేందర్ రెడ్డి,ఆలయ ఛైర్మన్ తలాటి రమేష్ నేత,,పోచంపల్లి రమణారావుకు శాలువాతో సత్కరించారు. ఆలయ పూజారులు వేద ఆశీర్వచనాలు అందించారు. బ్రాహ్మణ సంఘ నాయకులు పాల్గొన్నారు.





# వైద్యుల నిర్లక్ష్యంతోనే ఆదినారాయణ మృతి

ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి



మండలం లోని కించయి పుట్టు గ్రామ పంచాయితీ పరిధిలో గల ఇందిర కాలనీ లో నివాసం ఉంటున్న టొంగి ఆదినారాయణకు మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఆస్వస్థతకు గురికాగా కుటుంబసభ్యులు స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో హుటాహుటి న చికిత్స నిమిత్తం తరలిచారు. సిహెచ్సి లో విధుల్లో ఉన్న డిప్యూటేషన్ వైద్య అధికారి సకాలంలో వైద్య సేవలు అందించలేదని, తీవ్ర అసస్థతకు గురైనప్పటికీ మెరుగైన వైద్య సేవలు నిమిత్తం జిల్లా ఆసుపత్రిలో తరలించడంలో జాప్యం వల్లే మృతి చెందాడని భార్య సావిత్రి , కుటుంబ సభ్యులు టి ధనుష్ కుమార్, లైలారాణి , కోమలి రాణి, అజయ్ లు ఆరోపించారు.అనంతరం మృతుడి కుమారుడు టీ ధనుష్ కుమార్ మాట్లాడుతూ అంబులెన్స్ మరమ్మతులు గురైన కారణాలు చెప్పి మంగళవారం మధ్యాహ్నం నుండి వేరే 108 వాహనం వస్తుందని చెప్తూ కాలయాపన చేసి వైద్యులు నిర్లక్ష్య ధోరణి వ్యవహరించాలన్నారు. బుధవారం ఉదయం ఐదు గంటల సమయంలో పరిస్థితి విషమించి తన తండ్రి మృతి చెందగా మృతదేహాన్ని అప్పగించగ కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్రంగా ఆగ్రహించారు.వైద్యులు , సిబ్బందితో కుటుంబ సభ్యులు వాగ్వాదానికి దిగగా సిహెచ్సి సూపరిండెంట్ డాక్టర్ గీతాంజలి కనీసం చలనం లేకుండా వ్యవహరించి పొంతన లేని సమాధానాలు చెబుతూ మృతుని కుటుంబ సభ్యులకు సముదాయించేందుకు ప్రయత్నించడంతో ఆమెపై మండిపడ్డారు.మృతుడి కుటుంబ సభ్యులు పలువురు మాట్లాడుతూ అంబులెన్స్ సక్రమంగా లేనప్పుడు ఆసుపత్రి సూపరిండెంట్ బాధ్యతగా ఉన్నతాధికారులకు నివేదికలు పంపి అంబులెన్స్ మరమ్మతలకు చరితగతిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత లేదని ప్రశ్నించారు. ఇదే తరహాలో గతంలో సి హెచ్ వైద్యులు వైద్య సేవలు సక్రమంగా అందించలేక, ఉన్నత వైద్య సేవల కోసం జిల్లా ఆసుపత్రిలో తరలించే నిర్లక్ష్యపు ధోరణితో ఆదివాసి గిరిజనులు పదుల సంఖ్యలో మృతి చెందుతున్నారని ఆమెను ప్రశ్నించారు. మరమ్మలకు గురైన అంబులెన్స్ మృతదేహం తరలింపుకు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఇప్పటికైనా సిహెచ్సి లో విధులు నిర్వహిస్తున్న వైద్యుల మొండి వైఖరి పై డిఎంహెచ్ఓ , ఐటిడిఏ పిఓ, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సిహెచ్ వైద్యులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. కుటుంబ సభ్యులు,బంధువులు మృతి పట్ల తీవ్ర ఆందోళన చెందుతూ కన్నీరు మున్నేరుగా విలాపిస్తూ మృతదేహాన్ని తరలించి దహన సంస్కారాలను నిర్వహించారు.

# రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్న

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జీఎస్ఆర్ గార్డెన్ నిర్వహించిన పరకాల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు.ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు సమాజంలో పోషణపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని చెప్పారు.ఐసిడిఎస్ లబ్ధిదారులైన గర్భిణీ స్త్రీల పోషణ స్థితిని మెరుగు పరిచినట్లయితే మన భావితరాల పిల్లలు ఆరోగ్యంగా జన్మనివ్వడం జరుగుతుంది అన్నారు. భావితరాలు పోషణ లోపం లేకుండా ఆరోగ్యవంతమైన తెలంగాణ ఏర్పడుతుందన్నారు.ఒక కుటుంబం,గ్రామం ఆరోగ్యంగా ముందుకు వెళ్లాలంటే కుటుంబంలో మహిళల పాత్ర ప్రత్యేకమని అన్నారు.పోషణ మాసంలో భాగంగా ఏర్పాటు చేసిన కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్,గర్భిణీలకు సామూహిక సీమంతాలు, ఆరు నెలలు పూర్తయిన పిల్లలకు అన్నప్రాసనలు అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యకి నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి తాహసిల్దార్ జగన్ మోహన్ రావు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ స్పందన, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఉమా, సునీత, పద్మావతి, పుణ్యవతి, నజీమా పర్వీన్ ,శ్రీదేవి రోజా రాణి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ బిక్షపతి అంగన్వాడీ టీచర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# 19న జరిగే ఉర్సు నరకాసుర వధ కార్యక్రమానికి

## ఎం.పీ కడియం కావ్య ఆహ్వానం అందించిన నరకాసుర వద ఉత్సవ కమిటీ సభ్యులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 19వ తారీఖున ఉర్సు గుట్ట వద్ద జరుగు నరకాసురవద ఉత్సవ కార్యక్రమంలో తాను పాల్గొంటానని వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్యగారు తెలియ చేసినారు బుధవారం రోజున కడియం కావ్య హనుమకొండలోని నివాసగృహంలో నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్లి రవి ఆధ్వర్యంలో ఎంపీ కడియం కావ్య కి పూల మొక్కను అందించి ఆహ్వాన పత్రము అందజేశారు 58 ఫీట్ల ఎత్తుతో తయారైన నరకాసుర విగ్రహమునకు బాంబులు అమర్చి పే ల్చివేస్తామని పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని వేలాదిమంది ప్రజలు పాల్గొంటారని ఎంపీ కడియం కావ్య కి నరకాసురవ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి వివరించినారు ఇట్టి కార్యక్రమంలో నరకాసుర వధ ఉత్సవ కమిటీ ప్రతినిధులు మరుపల్ల గౌతం, ఆవునూరి రామ్మూర్తి దూడ బాల కొమురెల్లి ,వనం మధు శెట్టి మోహన్, ఆవునూరు ఐలేశం, మరుపల్ల శివ, కాట సతీష్ లు ఉన్నారు.



# తెలంగాణ భవన్ లో కేటీఆర్ తో జూబ్లీహిల్స్ యూసఫ్ గూడ ముఖ్య కార్యకర్తల సమావేశంలో.

## పాల్గొన్న యూసుఫ్ గూడ ఎన్నికల ఇంచార్జీ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కే.టీ.రామారావు, మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య,మాజీ మంత్రులు గంగుల కమలాకర్,తలసాని శ్రీనివాస్ యాదవ్,తీగుళ్ల పద్మారావు గౌడ్ తదితర సీనియర్ నాయకులతో పాటు ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీకి జరుగుతున్న ఉప ఎన్నిక నేపథ్యంలో తెలంగాణ భవన్ లో బుధవారం ఉదయం యూసఫ్ గూడ డివిజన్ కు సంబంధించి ప్రచారంలో నిమగ్నమైన నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. క్లస్టర్, పోలింగ్ స్టేషన్ల ఇంఛార్జీలు పాల్గొన్న ఈ సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ఎన్నికల ప్రచారంలో ఏ విధంగా ముందుకు సాగాలన్న అంశంపై మార్గ నిర్దేశనం చేశారు.అలాగే, మాజీ మంత్రులు గంగుల కమలాకర్,తలసాని శ్రీనివాస్ యాదవ్,ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలు ప్రసంగించారు.ఆ తర్వాత ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్,పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్,పెద్ది సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి,చిరుమళ్ల రాకేష్,శుభప్రద్ పటేల్,లక్ష్మణ్ రావు,వై.సతీష్ రెడ్డి,ఆశీస్ కుమార్ యాదవ్,గోసుల శ్రీనివాస్ యాదవ్ లు కార్యకర్తలతో సమావేశమై దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు చల్లా హరిశంకర్,వాసాల వెంకటేష్, పర్వతం సతీష్,పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే తన నామినేషన్ దాఖలు చేయడానికి ముందు బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కార్యకర్తలకు అభివాదం చేశారు.ఆ తర్వాత పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు.




# గిన్నిబావి వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి లో రాస్తారోకో

## పాల్గొన్న బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం గిర్నిబావి సెంటర్ లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు కడారి సురేష్ యాదవ్, దుగ్గొండి మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై నిర్వహించిన రాస్తారోకో ధర్నా కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు బీసీ జేఏసీ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ దుగ్గొండి మండలంలోని బీసీ సంఘాల నాయకులు బీసీ కుల సంఘాలతో బీసీ సంఘాల నాయకులు బీసీ కుల సంఘాలతో వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి పై దాదాపు గంటపాటు జరిగిన ధర్నా రాస్తారోకో లో బీసీ నినాదాలతో ఇరువైపులా కిలోమీటర్ మేర వాహనాలు కిక్కిరిసి నిలిచిపోయాయని అన్నారు. బీసీల రిజర్వేషన్లను అగ్రవర్ణ కులాలకు చెందిన దుర్మార్గులు హైకోర్టు లో పిటిషన్ వేసి బీసీలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్లు అడ్డుకున్నారని హైకోర్టులో స్టే వచ్చే విధంగా చేసిన అగ్రవర్ణాల కుట్రలను తెలంగాణ బీసీ సమాజం తిప్పి కొట్టే విధంగా రాస్తారోకో ధర్నాలతో మన రిజర్వేషన్ లను సాధించుకునే వరకు పోరాటాలు చేయాలని అన్నారు. ఇప్పటికైనా బీసీ కులాలకు చెందిన వారు ఏకమై రేపు అనగా ఈనెల 18న బిసి జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన తెలంగాణ బంద్ ను విజయవంతం చేయడంలో వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా



ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి కానుగుల కుమారస్వామి, జిల్లా నాయకులు కోరే రాజేష్ కురుమ, డ్యాగం శివాజీ, మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్, మండల కార్యదర్శి మొకిడే శ్రీకాంత్, మండల యూత్ అధ్యక్షులు బండారి ఉదయ్ కిరణ్, మహ్మదాపురం గ్రామ అధ్యక్షుడు నన్నరాజు, మండల నాయకులు బండారి ప్రకాష్, ముత్యాల స్వామి, ముదిరాజ్ బండారి రమేష్, కొండ్రోజు చంద్రమౌళి, మెరుగు కట్టమల్లు, పాలడుగుల రాజేందర్, గుండెకారి నర్సింగరావు, భువనగిరి కమలాకర్, ఇజ్జగిరి నరేష్, లకిడే రాజు, బూర్గుల రాజబాబు, ఎలిసోజు శ్రీనివాసాచారి, ఇజ్జగిరి నాగరాజు, నల్ల రవీందర్ గంగుల రవీందర్ మెరుగు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో పాల్గొన్న

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పశువైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం వడ్డేపల్లిలోని పశువైద్యశాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, పశు సంపద అనేది ఎంతో విలువతో కూడుకున్నదని అన్నారు. గతంలో పశుసంపద పశువులు, గొర్రెలు, మేకలు, ఆవులను ఒక ఆస్తిగా చెప్పుకునే వాళ్లని ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడం బాధాకరం అన్నారు. పాడి రైతులు పశు సంపదపై దృష్టి సారించి ఆర్థికాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పాడి రైతులు పశువుల వ్యాధుల పట్ల అవగాహన లేకపోవడం వల్ల పాల ఉత్పత్తి తగ్గిపోవడం, అకాల మరణాలు సంభవించడంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. అలాంటి నష్టాలు జరగకుండా పాడి రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను పశువులకు ఇప్పించి పశు సంపాదన కాపాడుకోవాలనిఎంపీ సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కల్పిస్తున్న అవకాశాలను పాడి రైతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాడి రైతులు పశు సంపదపై దృష్టి సారించి ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.పశుసంవర్ధక శాఖ ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరిన్ని చేపట్టి పాడి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పశుసంవర్ధక శాఖ సమస్యలపై రానున్న పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం



చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రాధాకృష్ణ, వైద్యులు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ అభ్యర్థి సునీత తో కలిసి ఎన్నికల ప్రచారం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజక వర్గంలో పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగంటి సునీత తదితర ప్రముఖులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎంపీ రవిచంద్ర,సునీతలు కార్పొరేటర్స్ రాజ్ కుమార్ పటేల్,హేమ, నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్, వాసాల వెంకటేష్,పర్వతం సతీష్,నర్సింగ్ తదితర నాయకులతో కలిసి మంగళవారం సాయంత్రం యూసఫ్ గూడ మెట్రో స్టేషన్,చెక్ పోస్ట్, లక్ష్మీనరసంహా నగర్, ప్రగతినగర్ తదితర చోట్ల కాలినడకన ఎన్నికల ప్రచారం జరిపారు.వారు గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్,కారు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిన ఆవశ్యకత గురించి వివరిస్తూ "బాకీ కార్డు"లను ఓటర్లకు అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక మహిళలు సునీతకు బొట్టు పెట్టి, శాలువాలతో సత్కరించి ఆత్మీయ స్వాగతం పలికారు.యువత పలుచోట్ల "జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి","కారు గుర్తుకే మన ఓటు","అమర్ హై అమర్ హై మాగంటి గోపన్న అమర్ హై"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.



# వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి రైతులు దరఖాస్తు చేసుకోండి

## ముదిగొండ వ్యవసాయ శాఖ అధికారి ఎస్. సరిత విజ్ఞప్తి.

**ముదిగొండ, అక్టోబర్ 15, నీలగిరి వార్త.**

ముదిగొండ మండల పరిధిలోని రైతులందరికీ వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. 2025%-%26 సంవత్సరానికి సంబంధించిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు అనేక రకాల వ్యవసాయ యంత్రాలను సబ్సిడీ ధరల్లో అందజేయనున్నారు.ముదిగొండ మండలానికి కేటాయించబడిన యంత్రాలు ు మ్యానువల్ స్ప్రేయర్లు 230, పవర్ స్ప్రేయర్లు 32, పవర్ టిల్లర్లు 1, బ్రష్ కట్టర్లు 2, పవర్ ఫీడర్ 1 ు ఉన్నాయి.ఈ యంత్రాలకు దరఖాస్తులు అక్టోబర్ 17వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ముదిగొండ మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో స్వీకరించబడతాయి. చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ ఇవ్వబడుతుందని అధికారులు తెలిపారు.దరఖాస్తు చేసుకోవడానికి రైతులు ఆధార్ కార్డు (3 జిరాక్స్‌లు), పట్టాదారు పాస్‌బుక్ (3 జిరాక్స్‌లు), రైతు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు (3) తీసుకుని రావాలని సూచించారు.వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా రైతుల శ్రమ తగ్గి ఉత్పత్తి పెరుగుతుందని పేర్కొంటూ, ఈ అవకాశాన్ని ప్రతి రైతు వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి ఎస్. సరిత విజ్ఞప్తి చేశారు.



# ఓరుగంటి రాజ కొమురమ్మ

## చక్రపాణి కి నివాళులు అర్పించిన.-డాక్టర్ వన్నాల వెంకట రమణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ కోటి లింగాల గుడి రోడ్ మణికంఠ కాలనీ కి చెందిన భారతీయ జన సంఘ్ నాయకులు కీర్తిశేషులు ఓరుగంటి చక్రపాణి సతీమణి ఓరుగంటి రాజ కొమురమ్మ నేడు స్వర్గస్తులైనారు అని తెలుసుకుని వారి పార్థివదేహానికి పూల మల వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ వారి వెంట సీనియర్ బీజేపీ నాయకులు సముద్రాల పరమేశ్వర్, గుర్రపు సత్యనారాయణ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# ముదిగొండలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు

**ముదిగొండ, అక్టోబర్ 15, నీలగిరి వార్త.**

ముదిగొండ మండల పరిధిలోని ముదిగొండ, వనం వారికిష్టాపురం గ్రామాల్లో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలు వేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పశు వైద్య అధికారి అశోక్ సిబ్బందితో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ు "పశువులను గాలికుంటు వ్యాధి నుండి రక్షించడానికి ప్రతి రైతు తన పశు వులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలి. ఈ టీకా ఉచితంగా అందజేయబడుతుంది" అని తెలిపారు.గాలికుంటు వ్యాధి టీకాల పంపిణీ నవంబర్ 14 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో కొనసాగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, గోపాలమిత్రలు పాల్గొన్నారు. అధికారులు రైతులు తమ పశువులను సమయానికి టీకాలు వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి

## అధికారులతో సమీక్షించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్15:**

క్రొత్తగా నిర్మిస్తున్న రోడ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేయడంతో పాటు, ఉన్న రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో రోడ్ల నిర్వహణపై రోడ్లు, భవనాల శాఖ, జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల వర్షాలకు రహదారులు చాలా చోట్ల దెబ్బతిన్నాయని అన్నారు. దెబ్బతిన్న రోడ్ల గుంతలు, చిన్న చిన్న మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లా ప్రవేశం వద్ద నలువైపులా జిల్లాకు సంబంధించి నామ బోర్డులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కేంద్రం ప్రవేశం వద్ద రోడ్లు దెబ్బతిని ఉన్నాయని, నగర పరిధిలోని రోడ్ల నిర్వహణ నగరపాలక సంస్థ చేపడుతుండగా, ప్రారంభం వద్ద సంబంధిత శాఖలు రోడ్ల నిర్వహణ చేయాలని కలెక్టర్ అన్నారు. నగర ప్రవేశం వద్ద గ్రీనరీతో సుందరీకరణ పనులు చేయాలని అన్నారు. జిల్లాలో రోడ్ల విస్తరణ, మరమ్మత్తులు, నూతన రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పెండింగ్ వివరాలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అనుమతికి సమర్పించిన ప్రతిపాదనల స్థితిని తెలుసుకొని, అనుమతి పొందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రహదారి భద్రత అధికారులుగా మనపై ఉందని కలెక్టర్



అన్నారు. బైపాస్ బ్రిడ్జి వెడల్పుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అల్లిపురం, వెలుగుమట్ల తదితర ప్రదేశాల్లో విద్యుత్ స్తంభాల తరలింపు ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. మంజూరయిన రోడ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, నేషనల్ హైవే పిడి రామాంజనేయ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ లు పవార్, తానేశ్వర్, నేషనల్ హైవే ఇఇ యుగంధర్, డిఇ లు, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫర్ స్టేషన్ లో రోడ్ల నిర్మాణానికి సమగ్ర ప్రణాళిక రూపొందించండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బాలసముద్రం లో బల్దియా నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ లో గల ట్రాన్స్ఫర్ స్టేషన్ లో రోడ్ల నిర్మాణానికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం హన్మకొండ లోని బాల సముద్రం లో గల సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను కమిషనర్ ఆకస్మికం గా తనిఖీ చేసి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్లో వెహికల్ వెయిటింగ్ కు ఎంత సమయం అవుతుందని, స్వచ్ఛ ఆటో ఒక ట్రిప్పు చెత్త ను యంత్రం లోకి వేయడానికి ఎంత సమయం తీసుకుంటుందని ప్రతిరోజు ఒక క్యాంపాక్టర్ ఒక టిప్పర్ ఎన్ని ట్రిప్పులు వేస్తుందని, రికార్డ్ పక్కా గా నిర్వహించాలని చెత్త వాహనాలకు చెందిన వాస్తవ సమాచారం నమోదు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు డిస్పోజల్ సమయం సరిగా ఉందా లేదా అని కమిషనర్ ఎంక్వైరీ చేశారు.ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్ లో అంతర్గత రహదారులు సరిగా లేవని ఏ విధంగా రోడ్లు ఏర్పాటు చేయవచ్చు అనే అంశానికి అభివృద్ధి పనులకు చెందిన రోడ్లు పార్కింగ్ సంబంధిత సమగ్ర అంశాలతో ప్లాన్ తయారు చేయాలని వాషింగ్ ఏరియా పరిశుభ్రంగా ఉండాలని వాష్ ఏరియా బయటి వైపు ఉండేలా చూడాలని లీచేట్ వెళ్లిపోవడానికి డ్రైనేజీ ఏర్పాటు ఉండాలని కొత్త వాహనాలు వచ్చినప్పుడు రెగ్యులర్గా వాటికి నిర్వహించే పీరియాడిక్ సర్వీసింగ్ జరగాలని వాహనాల రిపేరింగ్ లు తగ్గించే విధం గా వాహనాలు సక్రమం గా నిర్వహించేలా చూడాలని పెట్రోల్ డీజిల్ ఆటోలలో ఏ ఆటోల నిర్వహణ సులభం అని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ట్రాన్స్ఫర్ స్టేషన్ దంప్ యార్డు లాగా కాకుండా పరిశుభ్రంగా ఉండాలని అందుకు అనుగుణం గా చర్యలు చేపట్టాలని కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ లు మహేందర్ రవి కుమార్ డి ఈ లు రాజ్ కుమార్ రాగి శ్రీకాంత్ సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ ఏ ఈ లు ఫణి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### ముఖ్యమంత్రికి విజ్ఞప్తి.- రీప్రజెంటేషన్ ఇచ్చిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఐఎన్టీ యూ సీ -3194 చైర్మన్ బత్తిని సుదర్శన్ గౌడ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా కు వచ్చిన సందర్భంగా ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్స్ లో మధ్యాహ్నం రెండు గం. లకు కలిసి ఈ క్రింది ప్రధాన సమస్యలు మీద రీప్రజెంటేషన్ ఇచ్చి మాట్లాడటం జరిగింది.ప్రధాన సమస్యలు ఉద్యోగులకు పి ఆర్ సి వెంటనే రిలీజ్ చేయాలి.పెండింగ్ లో ఉన్న డి ఎ లు వెంటనే ఇవ్వాలి. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ కు అన్ని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ లలో నగదు రహిత వైద్య సేవలు అందించాలి.పెన్షనర్స్ కు రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలి.ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్స్ వెంటనే పాస్ చేయాలి.జీ ఎ డి లో ఉన్న అన్ని రికగ్నైజ్ అసోసియేషన్స్, యూనియన్స్ తో పాటు ఐఎన్టీయూ సి 31 94 యూనియన్ కి కూడా గుర్తింపు ఇవ్వాలి. జనరల్ ట్రాన్స్ఫర్ లలో ఆఫీస్ బేరర్స్ ప్రియా రిటీ గురించి అనేక సమస్యలు తో హై కోర్ట్ ను ఆశ్రయించాల్సి వస్తుంది. కాబట్టి జీ ఎ డి లో ఉన్న మిగిలిన అసోసియేషన్స్, యూనియన్స్ కు ఇస్తున్న ట్లు ఐ యన్ టీ యూ సి 3194 యూనియన్ కి కూడా గుర్తింపు ఇవ్వడానికి మీ ద్వారా ఆదేశాలు ఇప్పించాలి.ఐ యన్ టీ యూ సి 3194 యూనియన్ లో ఉన్న బడుగారు సభ్యుల కమిటీ తో ప్రధాన సమస్యలు మీద చర్చించ డానికి అపాయింట్మెంట్ ఇవ్వాలి. పైన తెలిపిన ప్రధాన సమస్యలు మీద ముఖ్యమంత్రి గారితో స్వయంగా చర్చించడం జరిగింది.ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని అలాగే త్వరలో అపాయింట్మెంట్ కూడా ఇస్తానని హామీ ఇచ్చారు.



# గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

### ఆరోగ్యవంతమైన బిడ్డకు పునాది: ముదిగొండ వైద్యాధికారి అరుణాదేవి.

**ముదిగొండ, అక్టోబర్ 15, నీలగిరి వార్త.**

గర్భిణీలు బలమైన పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా మాత్రమే ఆరోగ్యవంతమైన బిడ్డను జన్మనివ్వగలరని ముదిగొండ మండల ప్రాథమిక వైద్యాధికారి అరుణాదేవి అన్నారు.మండలంలోని మేడేపల్లి గ్రామంలో అంగన్వాడి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మహ్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ, గర్భిణీలు సమయానుకూలంగా ప్రభుత్వ వైద్యశాలల్లో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వైద్యుల సూచనలు, సలహాలు పాటించడం ద్వారా ప్రసవ సమయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉంటుందని తెలిపారు.అరుణాదేవి మాట్లాడుతూ "గర్భిణీ స్త్రీలు బలమైన, పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ బలంగా, దృఢంగా ఎదుగుతాడు. తల్లీబిడ్డల ఆరోగ్య రక్షణలో పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తుంది" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో గర్భిణీలకు శ్రీమంతాలు, అన్నప్రాసన్న కార్యక్రమాలు కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి అశోక్, ఏసీడీపీఓ శారద శాంతి, సూపర్వైజర్లు ఉమారాణి, గోపమ్మ, రాజకుమారి, మాజీ ఎంపీపీ కొత్తపల్లి నాగలక్ష్మి, మాజీ సర్పంచ్ సామినేని రమేష్, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.అరుణాదేవి చివరగా గర్భిణీలు, పిల్లల తల్లులు తీసుకోవాల్సిన ఆహారం, పాటించాల్సిన జాగ్రత్తలపై విలువైన సూచనలు చేశారు.




# కాశిబుగ్గలో అక్రమ బాణాసంచా తయారీపై భయాందోళనలు

### గతంలో విధ్వంసం జరిగిన పట్టించుకోని అధికారులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలో అక్రమంగా బాణాసంచా తయారీ జరుగుతోందన్న వార్తలు స్థానికుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. బుధవారం సాయంత్రం బాంబుల బంధువుల అంత్యక్రియల సందర్భంగా వెలుగు చూసిన భారీ బాంబులు.ఈ అనుమానాలను మరింత బలపరిచాయి భారీ శబ్దం రావడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు.బాంబుల శబ్దం అంత తీవ్రంగా ఉండని గుండె సమస్యలున్న వారికి ప్రమాదకరంగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు.గతంలో బాంబుల షాపు పేలిన ఘటనలో మరణించిన కుటుంబాలకు ఇప్పటికీ న్యాయం జరగలేదని బాధితులు ఆరోపిస్తున్నారు.గాయపడ్డ వారికి ఇప్పటికీ ఎటువంటి ఆర్థిక సాయం అందలేదని వారు తెలిపారు.ఆ కేసు యొక్క తరఖదీ కోర్టులో నడుస్తున్నప్పటికీ, మళ్ళీ బాంబులు తయారీ చేయడంపై అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది.ప్రజలు మళ్ళీ యదేచ్ఛగా జరుగుతున్న బాణాసంచా తయారీపై విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేసి, బాంబుల వ్యాపారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.





# ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఫోటోగ్రాఫర్‌కి ఆర్థిక సహాయం

### మానవత్వం చాటిన ముదిగొండ ఫోటో - వీడియో గ్రాఫర్ అసోసియేషన్.

**ముదిగొండ, అక్టోబర్ 15 నీలగిరి వార్త:**

మానవత్వం ఇంకా మనుషుల్లో నిలిచే ఉందని మరోసారి నిరూపించారు ముదిగొండ మండల ఫోటో %డ% వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు. న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్, రిపోర్టర్ పల్లెపొంగు ఉపేందర్ ఆరోగ్య సమస్యల కారణంగా తన వృత్తిని కొనసాగించలేని పరిస్థితిలో ఉన్నారు. ఈ విషయాన్ని గమనించిన ముదిగొండ మండల ఫోటో %డ% వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు ఉపేందర్ కు ఆర్థిక సాయం అందించారు.ఉపేందర్ కు సహాయంగా అసోసియేషన్ తరఫున ?16,000/- నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల అధ్యక్షులు సామల కోటేశ్వరరావు, కోశాధికారి మేకపోతుల చందు, ఉపాధ్యక్షులు తలారి కాంతారావు, తలారి ప్రకాష్, గౌరవ సలహాదారుడు షేక్ సైదులు, లోటీ ఫోటోగ్రాఫర్ అశోక్ పాదుగుతో పాటు ఖమ్మం జిల్లా, టౌన్ సీనియర్ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంలో మాట్లాడిన మండల అధ్యక్షులు సామల కోటేశ్వరరావు , "మన వృత్తి సహచరులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మనమందరం అండగా నిలవడం మన బాధ్యత. ఉపేందర్ త్వరగా కోలుకొని తిరిగి తన వృత్తిని ప్రారంభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని తెలిపారు.అసోసియేషన్ తరఫున ఈ కార్యక్రమంలో పాల్గొన్న, సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భం ఫోటో %డ% వీడియో గ్రాఫర్ వృత్తిలోని పరస్పర సహకారాన్ని, మానవతా విలువలను ప్రతిబింబించే ఉదాహరణగా నిలిచింది.



# నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకుకే కొనుగోలు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### పత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలి

### సిసిఐకి నేరుగా పత్తి విక్రయించడం ద్వారా మద్దతు ధర

### కనీస మద్దతు ధరపై గోడప్రతులు, కర పత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్15:**

జిల్లాలో రైతులు పండించిన చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి బుధవారం వానాకాలం పంటలకు కనీస మద్దతు ధరపై గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన పంటలకు సంబంధించిన మద్దతు ధరలను ప్రకటించిందని అన్నారు. ప్రతి క్వింటాల్ గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2389 రూపాయలతో పాటు 500 బోనస్, సాధారణ రకం ధాన్యానికి 2369, పత్తి (పొడవు గింజ) 8110, పత్తి (మధ్యస్థ గింజ) 7710 రూపాయలు, మొక్కజొన్నకు 2400 రూపాయలు, కందులకు 8 వేలు, పెసలకు 8768, వేరుశనగ కాయలకు 7263, మినుములు 7800 రూపాయలకు, పొద్దు తిరుగుడుకు 7721, సోయాబీన్ కు 5328, సువ్వులకు 9846, సజ్జలు 2775, రాగులకు 4886 రూపాయలు మద్దతు ధర నిర్ణయించారని అన్నారు. రైతులు స్థానిక మార్కెట్ యార్డుల్లో తమ పంటను కనీస మద్దతు ధరకు విక్రయించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామని, సన్న రకం ధాన్యం కు రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ కూడా అందిస్తుందని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. సీసీఐ కేంద్రాల ద్వారా పత్తిని విక్రయించి మద్దతు ధరను రైతులు పొందాలని అన్నారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ డౌన్ లోడ్ చేసుకొని పత్తి విక్రయానికి నేరుగా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. పత్తి కొనుగోలు సంబంధిత సేవలకై 1800 599 5779 టోల్ ఫ్రీ నెంబర్ నందు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా రవాణా అధికారి వెంకటరమణ, జిల్లా సహకార అధికారి గంగాధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్య మంత్రిని మర్యాద పూర్వకంగా కలసిన వరంగల్ సీపీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హన్మకొండ పర్యటనలో భాగంగా బుధవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం హెలికాప్టర్లో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేశారు.



# కోనరావుపేట మండల కేంద్రంలో ఐసీడీస్ ఆధ్వర్యంలో పోషణ మాస ఉత్సవాలు

### ఐసీడీస్ సీడీపీఓ సౌందర్య ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సౌందర్య మాట్లాడుతూ పోషకాహారం గురించి పోషకాహారం తీసుకోవడం వల్ల గర్భవతులకు బాలింతలకు పిల్లలకు కలిగే లాభాల గురించి ముర్రుపాల ప్రాముఖ్యత ఆరు నెలల పాటు తల్లిపాలు తర్వాత అనుబంధ పోషకాహారం గురించి, అంగన్వాడీ లో ఇచ్చే పోషకాహారం గురించి గర్భవతులు బాలింతలు ఏ ఏ జాగ్రత్త తీసుకోవాలని వారికి వివరించి చెప్పడం జరిగింది. గర్భవతులకు రక్తహీనత రాకుండా ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని పూర్తిగా వివరించి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో గర్భవతులకు శ్రీమంతాల కార్యక్రమం ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం, మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధికారులు ఎంపీడీవో శంకర్ రెడ్డి ఎమ్మార్వో వరలక్ష్మి ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ మదన్ లాల్ హెల్త్ సూపర్వైజర్స్ మెర్సీ సువర్ణ అంగన్వాడి సూపర్వైజర్స్ గంగలక్ష్మి కనకమ్మ డి హబ్ కోఆర్డినేటర్ రోజా దేవిక ప్రాజెక్టు బ్లాక్ కోఆర్డినేటర్ రాజ్ కుమార్ మండలం లోని అన్ని కేంద్రల అంగన్వాడీ టీచర్లు గర్భవతులు బాలింతలు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# వైన్ షాప్‌లో చోరీ కేసు చేదన

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి పట్టణంలోని త్రిశూల్ వైన్స్ షాపులో జరిగిన దొంగతనం కేసును ఎల్లారెడ్డి పోలీసులు విజయవంతంగా చేధించారు. ఈ కేసులో నిందితుడిని ఈ రోజు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఈ కేసు విచారణలో కీలక పాత్ర పోషించింది. సంఘటన అనంతరం సీసీ కెమెరాలను పరిశీలించిన ఎల్లారెడ్డి పోలీసులు, దొంగతనం చేసిన వ్యక్తిని పాత నేరస్థుడు పోసానిపల్లి గ్రామమానికి చెందిన జంగం నర్సింహులు గా గుర్తించారు. అనంతరం ఈ రోజు ఉదయం పోసానిపల్లి గ్రామంలోని నిందితుడి ఇంటి వద్ద అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు తన కూలీ పనితో వచ్చిన డబ్బులు జల్సాలకు సరిపోక, వైన్ షాపులో చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. తదుపరి పంచుల సమక్షంలో నిందితుడి వద్ద నుండి దొంగతనానికి ఉపయోగించిన ఇనుపరాడ్ మరియు మిగిలిన రూ.8,500 నగదును స్వాధీనపరచుకున్నారు. నిందితుడిని ఎల్లారెడ్డి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు పంపినట్లు ఎల్లారెడ్డి సిఐ డి. రాజారెడ్డి, ఎస్ఐ బి. మహేష్ తెలిపారు. కేసు చేదనలో చురుకుగా వ్యవహరించిన పోలీస్ కానిస్టేబుళ్లు ప్రేమ్ సింగ్, ఇద్రీష్ మరియు హెూం గార్డ్ సంతోష్‌లను ఉన్నతాధికారులు అభినందించారు.



# రాజన్న ఆలయంలో రాతి కట్టాలే నిర్మించాలి...

### చారిత్ర కట్టడాలకు... నిలయం రాజన్న ఆలయం..
### అభివృద్ధిలో భాగంగా కాంక్రీటు సిమెంటు కట్టడాలు వాడితే సహించేది లేదు
### భక్తుల మనోభావాలకు భంగం కలిగించవద్దు
### శైలజా రామయ్యకు వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ పట్టణ శాఖ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న సన్నిధిలో జరుగుతున్న అభివృద్ధిలో భాగంగా ఇప్పుడు నిర్మించే నిర్మాణాలన్నీ రాతి కట్టడంలో మాత్రమే ఉండాలని, సిమెంటు కాంక్రీటు కట్టడాలు ఉంటే ఆలయ చరిత్రకు భంగం అలగడమే కాకుండా సుదురా ప్రాంతాల నుండి వచ్చేభక్తుల మనోభావాలకు భంగం కలిగించిన వారు అవుతారని వేములవాడ టిఆర్ఎస్ పట్టణ శాఖ పేర్కొంది ఇందులో భాగంగా బుధవారం ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామయ్య కి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ యాదాద్రి పుణ్యక్షేత్రం తరహాలోనే రాజన్న క్షేత్రంలో కృష్ణ శిలాలు నల్ల రాతి కట్టడాలు వాడాలని ఈ విధంగా కట్టడాలు నిర్మిస్తే వచ్చే భక్తులకు ఆలయంలో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని భక్తి భావం పెంపొందుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీనివాస్ మీడియాలో ఇటీవల మాట్లాడుతూ 60 నుంచి 70 పిల్లర్లు సిమెంటు, కాంక్రీట్ తో కూడిన కట్టడాలు నిర్మిస్తామని అంటున్నారు దీనివల్ల ఆలయ ప్రాసస్యం చరిత్ర దెబ్బ తినడమే కాకుండా భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారవుతారని, ఆలయంలో మాత్రం రాతి కట్టడాలు నిర్మించాలని పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, గోలి మహేష్ తదితరులు ఉన్నారు.



# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష రేసులో బీసీ బిడ్డ సంఘ స్వామి యాదవ్

### పార్టీ మనుగడ లేని పరిస్థితిలో కూడా తన తల్లిని కౌన్సిలర్ గా గెలిపించి సంచలనం -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు అత్యంత దగ్గరి అనుచరుడిగా గుర్తింపు -మృదు స్వభావి, సమాజ సేవకుడు సంఘ స్వామి యాదవ్ ప్రజలకు విశిష్ట సేవలు-సమరంతవంతమైన నాయకుడిగా సంఘ స్వామి యాదవ్ కు పార్టీ పగ్గాలు అప్పగిస్తారని జిల్లాలో చర్చ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



?రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పీఠం కోసం పోటీలో ఉన్న ముఖ్యమైన నాయకులలో బీసీ వర్గానికి చెందిన సంఘ స్వామి యాదవ్ కీలకంగా మారనున్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే వ్యక్తిగా, క్షేత్ర స్థాయిలో బలమైన పట్టున్న నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ?నేడు బుధవారం సిరిసిల్లలో రాష్ట్ర పిసిసి పరిశీలకుడు చిట్ల సత్యనారాయణకు తన నామినేషన్ పత్రాలను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలసి అందించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజు పల్లికి చెందిన సంఘ స్వామి యాదవ్ గతంలో ఎంపీటీసీగా ప్రజలకు విశేష సేవలు అందించారు. సామాన్య ప్రజలతో ఆయనకున్న అనుబంధం, స్థానిక సమస్యలను పరిష్కరించడంలో చూపిన నిబద్ధత ఆయన పట్ల పార్టీ శ్రేణుల్లో, ప్రజల్లో గౌరవాన్ని పెంచింది. ముఖ్యంగా, గత మున్సిపల్ ఎన్నికలు ఆయన రాజకీయ చతురతను నిరూపించింది. అత్యంత కఠిన పరిస్థితుల్లోనూ తన తల్లిని కాంగ్రెస్ పార్టీ నుంచి ఏకైక కౌన్సిలర్‌గా గెలిపించడం ద్వారా స్వామి యాదవ్ తన పోరాట స్ఫూర్తిని, ఎన్నికల వ్యూహాన్ని చాటారు.?సంఘ స్వామి యాదవ్, వేములవాడ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ అయిన ఆది శ్రీనివాస్‌కు అత్యంత దగ్గరి అనుచరుడిగా గుర్తింపు వుంది. ఈ అనుబంధం పార్టీలో ఆయన బలాన్ని మరింత పెంచే విధంగా వుంది. ?జిల్లా అధ్యక్ష పీఠం కనుక దక్కితే, పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానని, రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కష్టపడతానని సంఘ స్వామి యాదవ్ హామీ ఇస్తున్నారు. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కుటుంబంలో భాగంగా చూసి, వారిలో సోదర భావాన్ని పెంపొందించడమే తన ప్రథమ లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు ?సమాజ సేవకుడిగా మరియు మృదుస్వభావిగా పేరున్న సంఘ స్వామి యాదవ్ నాయకత్వం కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తుందని జిల్లా నేతలు కార్యకర్తలు బలంగా విశ్వసిస్తున్నారు. బీసీ వర్గానికి చెందిన సమర్థవంతమైన నాయకుడికి అధ్యక్ష పీఠం అప్పగిస్తే పార్టీకి కొత్త ఊపు వస్తుందని అన్ని వర్గాల మద్దతు కూడగట్టు కోవడంలో ఇది కీలక మవుతుందని వారు ఆకాంక్షిస్తున్నారు కార్యకర్తలను కలుపుకుని పోయే గుణం గెలుపు బాటలో నడిపించగల సమర్థత ఉన్న నేతగా సంఘ స్వామి యాదవ్ పేరు ఇప్పుడు జిల్లా కాంగ్రెస్ వర్గాల్లో ప్రముఖంగా వినిపిస్తోంది.

# వినియోగదారుల సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం..

### నాణ్యత ప్రామాణాలు పాటించకపోతే ఫోరమ్ లో కేసులు వేస్తాం
### తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వినియోగదారుల సంక్షేమ సంఘం వేములవాడ నూతన కమిటీ నియామకం బుధవారం రోజున జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గం అధ్యక్షులుగా గుడిసె ప్రవీణ్ న్యాయ సలహాదారులుగా సీనియర్ న్యాయవాది బొడ్డు గంగరాజు ఉపాధ్యక్షులుగా న్యాయవాది ముత్యం రాము గౌడ్ ప్రధాన కార్యదర్శిగా గొల్లపెల్లి వేణు కోశాధికారిగా గున్నాల నరేష్ సంయుక్త కార్యదర్శిగా దూస రాజేందర్ కార్యవర్గ సభ్యులుగా గద్దెపాక గౌరీశంకర్ లను రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ నియామకం చేశారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని గుడిసె ప్రవీణ్ కు, కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం వేములవాడ అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో ఉన్న పలు సూపర్ మార్ట్లారు, సూపర్ మార్కెట్ లు గడువు ముగిసిన సరుకులను విక్రయించకూడదని, నాణ్యమైన వస్తువులనే విక్రయించాలని తెలిపారు. అలాగే పెట్రోల్ బంకులు వినియోగదారులకు ఉండాల్సిన సౌకర్యాలు, పెట్రోల్ పోయడంలో తక్కువ ప్రామాణికతతో పోయడం వల్ల వినియోగదారున్ని మోసం చేసినట్లే అవుతుందన్నారు. ఇతరత్రా వ్యాపార నిర్వాహకులు నకిలీ వస్తువులు విక్రయించ కుండా నాణ్యమైన వస్తువులనే ప్రజలకు అమ్మాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు లేనివి విక్రయించినట్లయితే సంభంధిత వస్త్ర వ్యాపారులు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆఫర్ లు స్కీములు పెట్టి వినియోగదారులని మోసం చేసినట్లు మా దృష్టికి వస్తే తక్షణమే స్పందించి తగిన శాఖ పరమైన చర్యలు తీసుకునే విధంగా ఉద్యమిస్తామని పేర్కొన్నారు బంగారం విక్రయదారులు ధరలు పెరుగుతున్న తరుణంలో ఎప్పటి రేటు అప్పుడే నిర్ణయించి వినియోగదారునికి విక్రాయించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మశెట్టి రాజు రాష్ట్ర కోశాధికారి నందగిరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 18న తెలంగాణ బంధుకు బీసీ జేఏసి పిలుపు

### అఖిలపక్షం మద్దతుకు బీసీ జేఏసి విజ్ఞప్తి రాజకీయాలకు అతీతంగా బందుకు బీసీ జేఏసి పిలుపు
### స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఎండ్లలో రిజర్వేషన్లలో జరిగే అన్యాయాన్ని బీసీలు పోరాడి సాధించిన రిజర్వేషనన్లు
### బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్-ఉత్తర తెలంగాణ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ 9 ద్వార ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేసిన పిదప,రాష్ట్ర హైకోర్టు జీఓ 9 ద్వార విడుదల చేసిన 41,42 ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ పై రాష్ట్ర హై కోర్టు ‘ స్టే ’ఇవ్వడాన్ని నిరసిస్తూ,రాష్ట్ర బీసీ జేఏసి ఈ నెల రాష్ట్ర వ్యాప్తంగా బంధుకు పిలుపు నివ్వడం జరిగింధని,రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు రాజకీయాలకు అతీతంగా,అఖిలపక్షంతో పాటుగా అన్ని వర్గాలవారు బంధులో పాల్గొని సంపూర్ణ మద్దతును ప్రకటించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు. రేపు 16 న జరుగనున్న కేబినెట్ భేటీలో కోర్టుల్లో న్యాయ పోరాటం చేయుటకు గాను,కేంద్రంలో రాజకీయ పోరాటం చేయుటకు గాను అఖిలపక్షంలో “రిజర్వేషన్ల సాధన సమితి”కమీటీ వేయాలని,అసెంబ్లీ సాక్షిగా అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుక వెళ్లి,ప్రధానిని,రాష్ట్ర పతిని కలిపిస్తామన్న మాటను సిఎం నిలబెట్టుకోవాలని నరేందర్ అన్నారు.రాజ్యాంగ బద్ధంగా,రిజర్వేషన్లను కల్పిస్తామని, ఆర్డినెన్సు ద్వార కల్పిస్తామని,పార్టీపర రిజర్వేషన్లు ఇస్తామని గొప్పలు చెప్పిన నేతలు, చివరకు బిల్లులు పెండింగ్లో ఉండగా,ప్రత్యేక జీవోతో,హైకోర్టు స్టే తో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని నరేందర్ అన్నారు. తమిళనాడులో జయలలిత డిల్లీలో మకాం వేసి అఖిలపక్షంతో,నాటి ప్రధాని పీవీ.నరసింహారావును ఒప్పించి,మెప్పించి స్థానిక ఎన్నికల్లో 69 శాతం రిజర్వేషన్లు సాధించించి, 9 ఏండ్ల తరువాత ఎన్నికలు నిర్వహించడం జరిగిందని నరేందర్ గుర్తు చేశారు. ఇప్పటికే బీసీలకు ఆశలు పెంచి, ఆకాశానికి ఎత్తి ఆమాంతం నేలపైన పడేలా చేశారని అన్నారు.కులవృత్తులు సాగక, ఉపాధి కరువై చితికి పోతున్న బలహీనవర్గాల బ్రతుకులతో బంతాట లడాలని చూస్తున్న బీసీ వ్యతిరేకులకు త్వరలో తగిన గుణపాఠం చెబుతామని నరేందర్ అన్నారు.

# చికటిమల్ల రాములు గురుస్వామికి ఘన సన్మానం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐవిఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వాసవి క్లబ్ మాజీ జోన్ చైర్మన్ ఐవిఎఫ్ పట్టణ అధ్యక్షులు హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ ఆర్గనైజింగ్ సెక్రటరీ నంది అవార్డు గ్రహీత చీకటిమల్ల రాములు గురుస్వామి జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐవిఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి పాల్గొన్నారు వాసవి క్లబ్ సభ్యులు ఐవిఎఫ్ సభ్యులు ఫ్రూట్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో జిల్లా వాణిజ్య శాఖ అధ్యక్షులు కుకుటపు చంద్రశేఖర్ జిల్లా నాయకులు పడకంటి సందీప్ మంచుకొండ వినోద్, అర్థం నవీన్ వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ తాటిపల్లి రవీందర్ జోన్ చైర్మన్ ఆకుల రమేష్ మాజీ అధ్యక్షులు పాలకుర్తి వేణుమాధవ్ కార్యదర్శులు బిజ్యాల శ్రీనివాస్ బచ్చు రమేష్ కోశాధికారి జంగాల హనుమంతరావు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సాల్వేరు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఈడి స్క్రీన్ లపై రాజన్న దర్శనం

### దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ సమీక్ష హాజరైన జిల్లా కలెక్టర్ హరిత జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పునర్నిర్మాణం మొదలుపెట్టామని టెండర్ కూడా పూర్తి కావడం జరిగిందని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మీడియాతో మాట్లాడారు వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా భక్తుల దర్శనాలు కోడె మొక్కులు ఇతర పూజలు కల్పించే విషయమై చర్చించినట్లు తెలిపారు. మరో రెండు వారాల్లో కళ్యాణకట్ట ఇతర కట్టడాలు కూల్చివేతలు పూర్తవుతాయని, ఒకవైపు కూల్చివేతలు మరోవైపు మహా మండపం నిర్మాణం పూర్తి కావాల్సి ఉందన్నారు. ఆలయ తూర్పు భాగంలో ఎల్ఈడి స్క్రీన్ పై స్వామివారి, అమ్మవారి, గణపతి దర్శనం కల్పిస్తామన్నారు. ఆలయంలో స్వామి వారి ఏకాంత సేవల్లో మొక్కుబడి కోసం టికెట్లు తీసుకున్న భక్తుల గోత్రనామాలు చదివి పూజలు చేస్తారన్నారు. ఎల్ఈడి స్క్రీన్ లపై స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కోవచ్చన్నారు భీమేశ్వరాలయంలో సైతం ఆర్జిత సేవలు భక్తులకు అందుబాటులో ఉంటాయని తేల్చి చెప్పారు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో ప్రిన్సిపల్ సెక్రటరీ ల్యాండ్స్ రెవెన్యు దేవాదాయ శాఖా కమిషనర్ శైలజ రామయ్యార్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ సమీక్ష హాజరైన జిల్లా కలెక్టర్ హరిత జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు



# ఐవి వై విద్యా సంస్థలలో ముగిసిన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం..

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త :**

స్థానిక సీతారాంపూర్ లోని ఐ వివై ( సి బి ఎస్ ఈ ) విద్యాసంస్థలలో వ్యవస్థాపకులు పసుల మహేష్ గారు , డైరెక్టర్ పసుల జయ శ్రీ , కో చేర్మెన్ దాసరి శ్రీపాల్ రెడ్డి , ప్రిన్సిపల్ కోల మాలతి సమక్షంలో షార్ట్ ట్యాంక్ వ్యాపార ఆధారిత రియాలిటీ టెలివిజన్ కార్యక్రమం బుధవారం ఘనంగా ముగిసింది .ఈ కార్యక్రమంలో చైర్మన్ పసుల మహేష్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం అంటే భవిష్యత్తులో విద్యార్థులు డబ్బును ఎలా సంపాదించాలి , ఎలా ఖర్చు చేయాలి , పొదుపు ఎలా చేయాలి , బడ్జెట్ గురించి భవిష్యత్తులో వారు చేసే వ్యాపారం గురించి వారికి అవగాహన కలిగించేందుకు గ్రేడ్ – 3 నుండి గ్రేడ్ –9 వరకుఈ కార్యక్రమాన్ని పాఠశాలలో ప్రవేశపెట్టామని వారు పేర్కొన్నారు . దీనికి ముఖ్య అతిథులుగా అమీబా ఎడ్యుకేషన్ సీఈవో శుబా శ్రీనివాసన్ , స్కూల్ ఇంకివేటర్ మీడియా మరియు ఎంటర్టైన్మెంట్ స్కూల్ స్థాపకులు ప్రతిభ పులిజల గారు , బిట్స్ పిలాని ప్రొఫెసర్ మీర్ అలీ గారు పాల్గొన్నారు , వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో వారు చేయబోయే వ్యాపారాలు ( షార్ట్ ట్యాంక్ ) ద్వారా కొత్త ఆలోచనలు ఉన్నవారికి వ్యాపార ప్రపంచంలో ప్రవేశద్వారం లాంటిదని , స్వయం ఉపాధి దారులుగా ఎదగడానికి స్ఫూర్తినిస్తుందని వారు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు ధూప్ స్టిక్స్ , సహజ పదార్థాలతో తయారైన సబ్బులు , న్యూట్రిషన్ స్నాక్స్ , ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తులు,కొన్ని ప్రత్యేకమైన స్వీట్స్ , టూత్ బ్రష్ లు,ఆయుర్వేదం మరియు సహజ స్కిన్



కేర్ ఉత్పత్తులు, ఐస్ క్రీమ్స్ , మంకీ గన్ , మొదలగునవి నమూనాలు తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించడం జరిగింది.దీనిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి పాఠశాల యజమాన్యం నగదు బహుమతులు,ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది .

# అన్నిదానాల్లో కెల్ల అన్నదానం మిన్న

**పేదవాడికి ఒక్కపూటైనా కడుపు నిండా ఆహారం అందిద్దాం**

**1636 రోజులుగా దాతల సహకారంతో పేదలకు అన్నదాన కార్యక్రమాలు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1636 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున లక్ష్మీగణపతి రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కుమారుల పుట్టినరోజు సందర్భంగా దయాల శ్రీనివాస్ మాధవి జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహాలత ప్రతాప స్వప్న సంపత్ గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయి చంద్ర శర్వాణి రవిచంద్ర దంపతులు, హైద రాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని ఒక్కపూట పేదలకు భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ డాక్టర్ బెజ్జంకి రవీందర్ మహమ్మద్ అబ్దుల్ రఫీక్ పొలాస రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# బండి అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న కరెంటు పోలు కు ఢీకొని వ్యక్తి మృతి

**నీలగిరి వార్త ప్రతినిధి ఎల్లారెడ్డి**



వెల్లుట్ల గ్రామానికి చెందిన పండుగల లక్ష్మణ్ తండ్రి పెద్ద హన్మాండ్లు వయసు 36 సంవత్సరాలు గారు ఈరోజు ఉదయం బాన్స్ వాడ నందు పని ఉండడం వలన తన బండి హెచ్ఎఫ్ డీలక్స్ టీ ఎస్ 17 జి 17 01 గలదానిపై వెళ్లి పని ముగించుకొని తిరిగి తన గ్రామమైన వెల్లుట్లకు తిరిగి వస్తుండగా అజామాబాదు గ్రామం దాటిన తర్వాత తన బైకు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన గల కరెంటు పోలును ఢీకొని అక్కడికక్కడే చనిపోయినాడు ఇట్టి విషయంపై ఎల్లారెడ్డి ఎస్ఐ గారు బి మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# 18 వ తేదీ బీసీ సంఘాల రాష్ట్రవ్యాప్తంగా బంద్ ....

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కు పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బీసీ సంఘాల, కుల సంఘాల తోటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. బీసీ సంఘం నేతలు ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మాట ఇచ్చారు. ఇప్పటికి రెండు సంవత్సరాలు గడుస్తుంది. ఆ మాటకు కట్టుబడి 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే విధంగా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఈనెల 18 తేదీన జరగబోయే బంద్ కు అన్ని పార్టీల నాయకులు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని బంద్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మేమెంతో మాకు అంత రిజర్వేషన్ కల్పించాలని అది అమలయ్యేంత వరకు పోరాటం చేస్తామని బీసీ సంఘం నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎన్నం ప్రకాష్, ఆది మల్లేశం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు, నాగుల కనకయ్య గౌడ్, రాచమల్ల రాజు, నారోజు రాకేష్ చారి, కోడూరి పరశు రామ్ గౌడ్, నర్సింగోజు శ్రీనివాస్, రంగు సంపత్ గౌడ్, మాచర్ల అంజయ్య, గంగిపెల్లి అరుణ, ఎడ్ల సురేందర్, ఆకుల సురేష్, చిగుర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మార్కండేయ నగర్ అంగన్వాడి కేంద్రంలో పుట్టినరోజు వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మార్కండేయ నగర్ అంగన్వాడి కేంద్రంలో పుట్టినరోజు వేడుకలు జరిగాయి పోషణ మాసం సందర్భంగా పోషణ కలిగిన ఆహారాలు తీసుకోవాలని అంగన్వాడి కేంద్రంలో ఇస్తున్న పాలు గుడ్లు ప్రోటీన్స్ ఆహారం ఆకు కూరగాయలు కలిగిన తీసుకోవాలని తెలిపారు ఇందులో పాల్గొన్న వాళ్లు తల్లులు పిల్లలు గర్భిణీలు బాలింతలు అంగన్వాడీ టీచర్ కే జ్యోతి ఆయా ఎన్ జ్యోతి పిల్లలు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ బలోపతానికి అంకితభావంతో పనిచేయాలి

**- టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

అదిలాబాద్ జిల్లా ఈచోడ టౌన్ లో గార్డెన్లో నిర్వహించిన సంఘటన్ శ్రీజన్ అభియాన్ నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ ( డిసిసి) అధ్యక్షుల ఎంపిక నేపథ్యంలో ఏఐసీసీలు ఆదేశాల మేరకు అదిలాబాద్, జిల్లాలోని పరిశీలకులు అజయ్ సింగ్, పిసిసి పరిశీలకులు, మిద్దెల జితేందర్, టిటిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, రాంభూపాల్, డాక్టర్ వేణుగోపాల చారి, శ్యాం బాబురావు, కంది శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నరేష్ జాదవ్, ఆది గజేందర్, అత్రం సుగుణక్క,రాథోడ్ బాపు రావు, దిగంబర్ రావు పటేల్, ఆది బుజ రెడ్డి, ముడుపు దామోదర్, భూపెల్లి శ్రీధర్, మరియు మైనారిటీ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, మాజీ ఎంపిటీసీలు జడ్పీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్లు, జిల్లా మహిళా కాంగ్రెస్, ఎస్టీ సెల్, పాల్గొన్నారు. మీడియా సమావేశం ఏర్పాటులో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో స్థానిక నాయకత్వాన్ని మరింత బలోపేతం పేర్కొన్నారు.




# ఇండియన్ ఫార్మా సెక్టర్: సవాళ్లు మరియు అవకాశాలు" అనే అంశంపై ఈ రోజు నిర్వహించిన సదస్సులో మన

**డాఎం పైడి ఎల్లారెడ్డి వక్తగా పాల్గొన్నారు.**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఈ సందర్భంగా ఆయన భారత ఫార్మా రంగం గ్లోబల్ స్థాయిలో మరింత బలపడేందుకు నాణ్యత, సాంకేతికత, భద్రతా ప్రమాణాలు వంటి అంశాల్లో ముందడుగు వేయాలనే దిశగా ఆలోచనాత్మక సలహాలు మరియు సూచనలు అందించారు.మన డాఎం పైడి ఎల్లారెడ్డి ఇచ్చిన ఈ విలువైన సూచనలు భారత ప్రభుత్వం స్వీకరించి, పరిశ్రమ అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తమైంది. ఈ చర్చలో ఫార్మా రంగంలోని ప్రముఖులు పాల్గొన్నారు: . రామేశ్వరరావుపైడి ఎల్లారెడ్డి కె.వి. రామ గోపాల్ కె. నాగయ్య సత్యనారాయణ తిరుహరి యాదవేంద్ర శర్మ ప్రవీణ్ ప్రశాంత్ పైడి ఎల్లారెడ్డి లాంటి విజనరీ మరియు ప్రజాభిముఖ వ్యక్తులు రాజకీయ రంగంలోకి ఉంటే, మన జహీరాబాద్ పార్లమెంట్ అభివృద్ధి మరింత వేగంగా ముందుకు సాగుతుంది.



# సహ చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి ఉత్సవాలు

**- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ వెంకటేష్**

**- రోగులకు పండ్లు పంపిణీ సహా చట్ట డైరెక్టర్ సలీం**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో భారత 11వ రాష్ట్రపతి స్వర్గీయులు ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు ఆస్పత్రి సూపరింటెంట్ అడిషనల్ డి ఎం ఈ పి. వెంకటేష్ తెలియజేశారు.ఇట్టి కార్యక్రమానికి సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ.సలీం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపర్డెంట్ అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలదండ చేసి కొబ్బరికాయ కోట్టి నివాళి అర్పించడం జరిగినది.ఈ సందర్భంగా సహచట పరిరక్షణ కమిటీ డైరెక్టర్ ఎం ఏ.సలీం కామారెడ్డి జిల్లా ప్రతినిధులు ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా సలీం కు ఆసుపత్రి సిబ్బంది శాలువతో సత్కరించి సన్మానించినారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం రాజన్న, రాష్ట్ర సలహాదారులు కేతు రమణారెడ్డి,జోనల్ అధ్యక్షుడు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, నర్సింగ్ ఆఫీసర్ సంతోష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు న్యాయవాది ఏజీపీ షబానా బేగం,జిల్లా కార్యదర్శి సట్లజమున, మహిళా ప్రతినిధులు ఫరీదా బేగం, భాగ్యలక్ష్మి,జిల్లా ప్రతినిధులు ఎంవి భాస్కర్, జంగం శ్రీనివాస్, గోగుల స్వామి, అన్వర్ గౌరీ జిల్లా సలహాదారులు రాజేశ్వర్, శ్రీకాంత్ రెడ్డి,ఈక శ్రీనివాసరావు,మొహమ్మద్ అఖిల్, మీడియా ఇంచార్జ్ సయ్యద్ జావిద్, ఎల్ఐసి కృష్ణ, ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ యాదగిరి, కామారెడ్డి మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాంసింగ్,నర్సింగ్, నర్సింగ్ ఆఫీసర్ హఫీజ్, డాక్టర్ పద్మ, డాక్టర్ అజీమ్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం

**- స్కూటీ ని ఢీకొట్టిన టిప్పర్?.. ముగ్గురి దుర్మరణం**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



అతివేగంగా అజాగ్రత్తగా రాంగ్ రూట్లో వచ్చి ఓ టిప్పర్ వాహనం స్కూటీని ఢీ కొట్టింది. దీంతో స్కూటీపై ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా మరొకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సంఘటన కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామ 44వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. మృతి చెందిన వారు ముగ్గురు ఖమ్మం జిల్లా బోనకాల మండలం ముస్తికుంట గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. మరొకరు అదిలాబాద్ జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు. అదిలాబాద్ జిల్లా కు చెందిన కిషన్ తన కుమార్తె జాస్లీన్ ను ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ముస్తికుంట గ్రామానికి చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. జాస్లీన్ కు నాలుగు సంవత్సరాల జోయల్ ప్రకాష్, ఆరు నెలల జోయల్ జడ్సన్ కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడైన జాడ్సన్ కు టీకా ఇప్పించేందుకు కామారెడ్డికి వచ్చారు. ఈ క్రమంలో ప్రకాష్ తన కుమార్తె జాస్లీన్ తోపాటు మనుమండ్లను బైక్ పై కామారెడ్డి నుంచి బంధువుల ఇంటికి తీసుకు వెళుతుండగా బిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామ 44వ జాతీయ రహదారిపై రాంగ్ రూట్లో ఎదురుగా టిప్పరు వచ్చి స్కూటీని ఢీ కొట్టింది. దీంతో స్కూటీపై ఉన్న కిషన్, జాస్లీన్, జోయల్ ప్రకాష్ లు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన జోయల్ జాడ్సన్ ను చికిత్స నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రి కి తరలించారు. చికిత్స పొందుతూ జోయల్ జాడ్సన్ మృతి చెందాడు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు భిక్కనూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్నో ఏండ్ల కళ..అనంతపల్లి కి ఆర్టీసీ బస్సు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన ప్రజలు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి కొత్త బస్సు సర్వీసును ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి మరియు అర్టీసీ డిపో అధికారులకు గ్రామ ప్రజలు హృదయ పూర్వక ధన్యవాదాలు ఈ సౌకర్యం మ గ్రామ ప్రజలందరికీ ముఖ్యంగా వృద్ధులకు మరియు రోజు ప్రయాణించే వారికి ఎంతో ఉపయోగపడుతుంది గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ ముఖ్యమైన సౌకర్యాన్ని కల్పించినందుకు ఎమ్మెల్యే కి మా గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అర్టీసీ సిబ్బంది శ్రీనివాస్ కు డ్రైవర్ కండక్టర్ లకు చిరు సన్మానం చేసి బస్సుకు పూలతో ఆకర్షణగా చేసి ఆనందంతో గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఇచ్చట గ్రామ ప్రజలు కాంగ్రెస్ మండల నాయకులు రామస్వామి అనంతపల్లి కాంగ్రెస్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి పదవి ఎల్లారెడ్డి నియోజకవర్గానికి దక్కేనా ?

**దశాబ్దాలుగా నష్టపోతున్న ఎల్లారెడ్డి నియోజకవర్గం !**

**ప ఎ సి టి వైస్ చైర్మన్ మొత్తమాల ప్రశాంత్ గౌడ్**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

మంత్రి పదవుల్లో ను ఎల్లారెడ్డి కి ఎప్పుడూ మొండి చెయ్యి నే ! వరుసగా రెండు సార్లు జిల్లాపరిషత్ పీఠం జుక్కల్ వశం ...కాంగ్రెస్ లోనూ డిసిసి పదవి కామారెడ్డి కే కేటాయింపు...! నామినేటెడ్ పదవుల్లోనూ ఎల్లారెడ్డి కి దక్కని సముచిత స్థానం ! గతం లో గులాబీ పాలనలో డబుల్ బెడ్ రూంలు బాన్సువాడ కు తరలింపు ...! ఎల్లారెడ్డి కాంగ్రెస్ నేతలకు దక్కిన డైనమిక్ లీడర్ షిప్ ఎమ్మెల్యే మధన్ మోహన్ ! మదన్ మోహన్ రావు తలచుకుంటే కీలక పదవులు ఎల్లారెడ్డి నియోజక వర్గానికి రావడం ఖాయం ! తాజాగా డిసీసి పదవికి అభిప్రాయ సేకరణ !!మిగతా మూడు నియోజక వర్గాల్లో రెండేసి పేర్ల ప్రతిపాదన ! ఎల్లారెడ్డి లో ఏక గ్రీవంగా ఒక్క పేరే తెరపైకి వస్తే డిసిసి పీఠం దక్కే అవకాశం ఉందని ప్రశాంత్ గౌడ్ తెలియజేశారు. ఎమ్మెల్యే మదన్మోహన్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని తెలియజేశారు

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి దివంగత నేత నందమూరి తారకరామారావు ఎనలేని కృషి చేశారని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. బుధవారం అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం లోని, బి సింగవరం అప్పలరాజు పురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాలను మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కష్టాలు బాధలు తెలుసుకున్న ఎన్టీఆర్ పార్టీని ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడపడమే కాకుండా రైతాంగాన్ని, విద్య వైద్య పరంగా అభివృద్ధి బాటలు వేశారన్నారు. అటువంటి మహానేత ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో మండలంలోని టిడిపి జనసేన బిజెపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కొవ్వూరులో ఎక్స్ ప్రెస్ రైలు ఓల్ట్ పునరుద్ధరణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కోవిడ్ ముందు నిలుపుదల చేసిన ట్రైన్లను పునరుద్ధరించడంలో భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిమి రాధాకృష్ణ అన్నారు. కొవ్వూరు రైల్వే స్టేషన్ లో తిరుమల ఎక్స్ప్రెస్ మచిలీపట్నం ఎక్స్ప్రెస్ సర్వీస్ లను పునరుద్ధరించడం పై బుధవారం కొవ్వూరు పట్టణంలోని పరిమి రామారాయుడు కళ్యాణ మండపం నందు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిమి రాధాకృష్ణ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో కొవ్వూరు పట్టణంలో రైల్వే స్టేషన్ నందు రైలు సర్వీసులను నిలుపుదల చేయడం జరిగిందని ఈ నేపథ్యంలో బిజెపి నాయకులు రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు పురందేశ్వరి నేతృత్వంలో రైల్వే శాఖ మంత్రివర్యుల తీసుకు వెళ్లడం జరిగిందని ఆనాటి నుండి చేస్తున్న ప్రయత్నంలో భాగంగా తిరుమల ఎక్స్ప్రెస్ సర్వీస్ మచిలీపట్నం ఎక్స్ప్రెస్ సర్వీస్ లను పునరుద్ధరించినట్లు అనుమతులు రావడం ఎంతో సంతోషదాయకమన్నారు రానున్న రోజుల్లో కోవిడ్ ముందు రైల్వే హాల్టులు లను పూర్తిస్థాయిలో మరల పునరుద్ధరించేలా ప్రయత్నం చేయడం జరుగుతుందని తెలిపారు కొవ్వూరు నియోజకవర్గం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు .17219/17220 (విశాఖపట్నం %-% మచిలీపట్నం)



18521/18522 (విశాఖపట్నం %-% కడప)ఈ రైళ్లకు కొవ్వూరు స్టేషన్‌లో స్టాపేజీ కల్పించబడిందని, .ఈ నిర్ణయానికి సహకారం అందించిన రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు పురందేశ్వరికి బిజెపి నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పిల్లలమర్రి మురళీకృష్ణ బూసి సురేంద్రనాథ్ బెనర్జీ మడిచర్ల రామచంద్రరావు గెల్ల కేశవ గోపిశెట్టి శివకృష్ణ, కొండపల్లి రత్న సాయి. తదితర భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఇంటి పన్నులు గోల్ మాల్ సమగ్రమైన దర్యాప్తు జరపాలి

## అసలు దోషులను నిర్ధారించి ఖైదీ చేయాలి

**దేవరాపల్లి / చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

దేవరాపల్లి,పంచాయతీలో ఇంటి పన్నులు వసూళ్లలో జరిగిన అవి నీతి పై సమగ్రమైన దర్యాప్తు జరిపించి అసలు దోషులను ఖైది చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు బుధవారం అయిన వీలేకర్ల సమాశంలో మాట్లాడారు మునగపాక నుంచి దేవరాపల్లికి బదిలీ పై వచ్చిన బిల్ కలెక్టర్ మరో మారు వక్రబుద్ధికి పాల్పుడ్డారని తెలిపారు దేవరాపల్లి గ్రామ ప్రజల కష్టాన్ని అదికార పార్టి నాయకులు అండ దండలతో ఇంటి పన్నులు రూపంలో వసూళ్ళు చేసుకుని ప్రభుత్వానికి చెల్లించ కుండా స్వాహా చేశారని తెలిపారు ఇందులో ఇతర సిబ్బంది హస్తం ఉన్నట్లుగా స్పష్టంగా అర్ధమౌతుందని తెలిపారు ఈ విషయమై స్థానిక పంచాయతీ కార్యదర్శి అనంత ఉమాదేవి, ఎంపీడీవో ఎంవి సువర్ణరాజు వేర్వేరుగా జిల్లా పంచాయతీ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన అదికార పార్టి అండ దండలు ఉండడంతో ఈ బాగోతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని తెలిపారు రికార్డులను, బీరువా తాళాలను సైతం నేటి వరకు అప్పగించ లేదన్నారు. వాటిని స్వాధీనం చేసుకు నేందుకు స్థానిక పంచాయతీ ఈవో అనంత ఉమాదేవి చేసిన పలు ప్రయత్నాలు ఫలించ లేదన్నారు గతఏడాది ఇంటి పన్ను సొమ్ము రూ.6 లక్షలే జమ చేసారని అన్నారు దేవరాపల్లి పంచాయతీలో గత ఆర్థిక సంవత్సరం రూ.13 లక్షల మేర ఇంటి పన్ను వసూలు కావాల్సి ఉండగా గతే డాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది మే 25 వ తేదీ వరకు రూ.6 లక్షలు మేర మాత్రమే బ్యాంక్ లో జమ అయ్యిందని తెలిపారు మిగిలిన సొమ్ములో ఎంత మేర వసూలు అయ్యిందో సమగ్రమైన దర్యాప్తు జరిపితే తప్పపూర్తి స్థాయిలో స్పష్టత రాదన్నారు పంచాయతీలో ఇప్పటికే ఇరిగేషన్ భూములకు గ్రామ కంఠాలకు ఇంటి నిర్మాణ అనుమతులు పేరిట పెద్ద ఎత్తున కొందరు అన ధికారికంగా వసూళ్లకు పాల్పుడు తున్నారని తెలిపారు గతంలో కూడా బాత్ రూములు కుంభకోణంలో పంచాయతీ ఇ ఓ సస్పెండ్ అయ్యారని గర్తు చేసారు ఇలా ఎంతో మంది అది కారపార్టి నాయకులు చేతుల్లో బలై పోతున్నారని తెలిపారు ఈ నేపథ్యంలో తాజాగా వెలుగు లోకి వచ్చిన అవినీతి ఆరోపణలతో పంచాయతీలో సర్వత్రా చర్చ నీయాంశంగా మారిందని దీన్ని అన్ని కోణాల్లో సమ గ్రంగా దర్యాప్తు చేపడితే నిధులు దుర్వి నియోగంతో సహా 2024- 2025 ఆర్థిక సంఘం నిదులు కూడా అవినీతి బట్ట బైలు అవుతుందని తెలిపారు ఈ అవినీతి వెనుక ఎవరెవరి హస్తాలు ఉన్నాయో ఉన్నతాధికారులు విచారించి నిగ్గు తేల్చాలని అసలు దోషులను ఖైదీ చేయాలని వెంకన్న డిమాండ్ చేశారు.



# వైద్యుల నిర్లక్ష్యంతో గిరిజనుడు మృతి

## మొరాయించిన అంబులెన్స్

## మెరుగైన వైద్యం అంతక మృతి

## ఆందోళన చేపట్టిన మృతుని కుటుంబీకులు

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అత్యవసరం పరిస్థితుల్లో రోగులను తరలించాల్సిన అంబులెన్స్ మొరాయించిన వైద్యులు పట్టించుకోకపోవడంతో ఓ గిరిజనుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని ముంచంగి పుట్టుకు చెందిన తొంగి ఆదినారాయణ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. ఆసుపత్రిలో చికిత్స అందించి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం అందించేందుకు పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే 108 వాహనం మరమ్మతులకు గురవడంతో సకాలంలో రోగిని జిల్లా ఆసుపత్రికి తరలించలేకపోయారు వైద్యులు. వాహనం లేకపోవడంతో పరిస్థితి విషమించిన రోగిని ఆసుపత్రిలోనే వైద్యులు ఉంచారు. వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మెరుగైన వైద్యం అందరంలో జాప్యం ఏర్పడి ఆదినారాయణ మృతి చెందాడు.దీంతో మృతుడి కుటుంబీకులు వైద్య సిబ్బందితో వాగ్వాదానికి దిగారు.అంబులెన్స్ సక్రమంగా లేనప్పుడు ఆసుపత్రి ఎందుకని నిలదీశారు. అత్యవసర పరిస్థితిలో రోగిని తరలించేందుకు ఉపయోగించాల్సిన వాహనం మరమ్మతులకు గురైన సకాలంలో ఎందుకు మరమ్మతులు చేయలేదని, మరమ్మత్తులు జరగకపోయినా వైద్య సిబ్బంది పట్టించుకోకపోవడం వల్లే ప్రస్తుతం గిరిజనుడు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి నెలకొందని వైద్య సిబ్బందిని నిలదీశారు. ఈ సమస్యపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని వైద్యులపై చర్యలు తీసుకొని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మండల వాసులు కోరుతున్నారు.




# పైడిమెట్టలో అబ్దుల్ కలాం జయంతి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తలపూడి పైడిమెట్ట, : మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాల పైడిమెట్ట నందు బుధవారం భారత 11వ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి నిర్వహించబడినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలాం చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.ప్రధానోపాధ్యాయుడు దుర్గారావు కలాం గురించి విద్యార్థులకు వివరిస్తూ.....ఈయన భారత దేశానికి 11వ రాష్ట్రపతి. క్షిపణి శాస్త్రవేత్త. ఈయన పూర్తి పేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం. తమిళనాడులోని రామేశ్వరంలో ఒక తమిళ ముస్లిం కుటుంబంలో 1931 అక్టోబర్ 15న పుట్టాడు. భౌతిక శాస్త్రం చదివాడు. ఏరో నాటికల్ ఇంజనీరింగ్ పట్టా పొందాడు. తల్లి గృహిణి, తండ్రి పడవ యజమాని. పేద కుటుంబం. అందువల్ల కలాం చిన్ననాటినుండే పనిచేయడం ప్రారంభించాడు. శాత్రవేత్తగా ఎదిగాడు. రాష్ట్రపతి పదవి పొందాడు. ప్రజా రాష్ట్రపతిగా పేరు పొందాడు. రాష్ట్రపతిగా ఉత్తమ సేవలు అందించాడు. ఎక్కడికి వెళ్లినా విద్యార్థులను కలిసేవాడు..7 గౌరవ డాక్టరేట్లు పొందాడు. ఎన్నో పురస్కారాలు పొందారు. ఆదర్శంగా నిలిచాడు అని చెప్పారు. విద్యార్థులు కలాం సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.



# ఆత్మ నిర్భర భారత్ అభియాన్ ఇంచార్జి గా మత్స్య కొండ బాబు

**హుకుంపేట నీలగిరి వార్త ప్రతినిధి**

ఆత్మ నిర్భర భారత్ సంకల్ప అభియాన్ హుకుంపేట మండల ఇంచార్జి గా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు నియమితులయ్యారు, మంగళవారం పాడేరు లో నిర్వహించిన జిల్లా కార్యసాల లో ఇంచార్జి బాధ్యతలు బీజేపీ జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి, అరకు పార్లమెంట్ ఇంచార్జి పుట్ట గంగయ్య ప్రకటించారు,మత్స్య కొండ బాబు తో పాటు హుకుంపేట మండల సహకార బ్యాంకు డైరెక్టర్ వంతల గాసన్న, అరకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జన్ని చిన్న తల్లి నీ సభ్యులు గా నియమించారు, ఈ సందర్భంగా ఆత్మ నిర్భర భారత్ అభియాన్ ఇంచార్జి పాంగి మత్స్య కొండ బాబు మాట్లాడుతూ స్వదేశీ వస్తువుల వినియోగంతో దేశ ఆర్థిక సుస్థిరత, దేశ బలోపేతం, చేతి వృత్తిదారులకు కలిగే భరోసా గురించి మండలంలోని కళాశాల, పాఠశాలలు, పంచాయతీ గ్రామాలలో మండల అధ్యక్షులు, మండల నాయకులతో కలిసి విస్తృత ప్రచారం అవగాహనా కల్పించడం జరుగుతుంధని పేర్కొన్నారు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు సెప్టెంబర్ 25 పండిట్ దీన్ దయల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రారంభం అయినా ఈ కార్యక్రమం లో ప్రతి ఇంటా స్వదేశీ -ఇంటింటా స్వదేశీ నినాదం తో డిసెంబర్ 25 దివంగత ప్రధాన మంత్రి అటల్ బీహార్ వాజ్ పాయ్ జయంతి వరకు కార్యక్రమం మండలం లో కొనసాగుతుందని అన్నారు,మండల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమం లో భాగస్వామ్యం అయ్యి కార్యక్రమం విజయవంతం చెయ్యడానికి కృషి చెయ్యాలని ఒక ప్రకటన లో కోరారు.



# జోలపుట్లో అంతర్జాతీయ బాలల దినోత్సవం

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ముంచింగి పుట్టు మండలం జోలాపుట్ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలికల పాఠశాలలో ముంచింగి పుట్టు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని యు విమల కుమారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించబడినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఆడపిల్లలు మగ పిల్లలతో సమానంగా అన్ని రంగాల్లోనూ ముందుండాలని సిడిపిఓ విమల కుమారి అన్నారు. ప్రస్తుత సమాజంలో మగ పిల్లలతో సమానంగా అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తేనే ఆడపిల్లలకు మనుగడ ఉంటుందన్నారు విద్యార్థి దశ నుండే మంచి విద్యను అభ్యసించినప్పుడే అభివృద్ధి సాధిస్తారు అని తెలియజేశారు ఆడపిల్లలు బాల్యవివాహాలకు దూరంగా ఉండాలన్నారు ఎవరైనా బాల్యవివాహాలు చేస్తే తమకు సమాచారం అందించాలన్నారు విద్యార్థులు మధ్యలో చదువు మానేసి ఇళ్లలో ఖాళీగా ఉండరాదు అన్నారు ఆడపిల్లలకు ఏయే రంగాల్లో ఆసక్తి ఉంటే వాటినే చదవాలన్నారు ముఖ్యంగా ఆడపిల్లలు మధ్యలో చదువు మానేసి బాల కార్మికులుగా మారిపోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు ఎవరు చదువును మధ్యలో నిలిపి వేయవద్దని ఆమె కోరారు బాలికలు ఏ విధంగా అభివృద్ధి చెందాలో విద్యార్థులందరికీ జోలపుట్ జి టి డబ్ల్యూ ఏ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయినా ఎస్ గన్నయ్య క్షుణ్ణంగా వివరించారు ఆడపిల్లలు నేటి సంతోషం కాకుండా భవిష్యత్తు గురించి ఆలోచించి బాగా చదువుకోవాలని ఆయన కోరారు అనంతరం మ్యూజికల్ చైర్ ఎస్సే రైటింగ్ పోటీలను నిర్వహించారు తదుపరి బాలికలతోనూ హాజరైన సిబ్బందితోనూ మానవహారం ర్యాలీ ప్రతి వంటి కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు రామయ్య జగదీశ్వర్ రావు మూర్ధ రావు మత్స్యరాజు రమేష్ వెంకటలక్ష్మి మధుసూదన్ అంగన్వాడి కార్యకర్తలు ఎమ్మెస్ కే వెల్ఫేర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



# వరి లో సమగ్ర యాజమాన్య పద్ధతులు తప్పనిసరి

## ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ భవాని

**అనకాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రస్తుతం వరి పిలక మరియు అడుగుపోట్ట దశ లో ఉన్నా యి .అక్కడక్కడ ఆకుముడత పురుగు ఆశించిందని, కొన్ని పొలాల్లో పొటాషియం లోపం గమనించామని అనకాపల్లి ప్రాంతం వ్యవసాయ పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. బి. భవాని అన్నారు.ఎలమంచిలి మండలంలో ఎలమంచిలి, కట్టుపాలెం, , రాంబిల్లి మండలం లోని దిమిలి, కట్టుబోలు, మురకాడ గ్రామాల్లో అచ్యాతాపురం మండలం లోని హరిపాలెం ,కొండకర్ల, , , గ్రామాలలో, శాస్త్రవేత్తల బృందం, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పర్యటించింది. బీసీటీ-కృషి విజ్ఞాన కేంద్రం సాయిల్ సైంటిస్ట్ శాస్త్రవేత్త డా. బి. శ్రీహరి రావు రాంబిల్లి మండల వ్యవసాయ అధికారిణి శ్రీమతి సి .సుమంత , యలమంచిలి వ్యవసాయ అధికారి మోహనరావు మరియు అచ్యాతాపురం మండలం వ్యవసాయ అధికారి శంకర్ గోవింద్ లతో కూడిన బృందం ప్రస్తుత వరి పంటలను పరిశీలించారు.ముదురు ఆకులు అంచుల నుంచి పసుపు రంగుకు మారడం ద్వారా పొటాషియంలోపం గమనించామని, సవరణకు పొట్ట దశలో వున్న వరి పంట కు 15 కిలోల యూరియా ం 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎకరాకు చల్లాలని సూచించారు.లోతట్టు ప్రాంతాలలో ఆకు చుట్టు పురుగు (కేస్ వార్మ్) ఎక్కువగా గమనించామని అన్నారు. ఈ పురుగు ఆకులను కత్తిరించి, ఆకుపచ్చని పదార్థాన్ని గోకితిని వేయడం వలన ఆకులు తెల్లగా మారిపోతున్నాయని వివరించారు. నియంత్రణకు ఎసిఫేటు మందు 1. 5 (గ్రాములు /లీటరు నీటిలో కలిపి) పొలంలో నీటిని తీసివేసి బాగా తడిచేలా పిచికారి చేసుకోవడం ద్వారా నియంత్రించవచ్చునని తెలిపారు.వరిలో ఆకునల్లి ఉధృతంగా ఆశించిడం గమనించడం జరిగింది దీని నివారణకు డైమిథయేట్ లేదా పిప్రోనిల్ లేదా ప్రోఫెనోఫాస్ 2మిల్లీ లీటరు/ ఒక లీటర్ నీటికి లేదా స్పైరో మెసిఫిన్ 1 మిల్లీ లీటరు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి అనీ తెలియజేశారు రాంబిల్లి మండలం కట్టా మర్రి గ్రామం లో ఎం టి యు 1224 రకం వరి లో ఎలుకల సమస్య ఉన్నట్లు గుర్తించారు.ఈ ఎలుకల నివారణకు రైతులు అందరూ కలిసి సమగ్ర నివారణ చర్యలను తీసుకోవాలని



సూచించారు. %దీతీశీఎశీనఱశీశ్రీశీఅవ% అనే ఎలుకల మందు తో విషపు ఎరను ( 960 గ్రాముల వరి నూకలు: 20 గ్రాముల ఎలుకల మందు: 20 మిల్లీ లీటర్ల నువ్వుల నూనెతో కలిపి) తయారు చేసి ఎకరానికి 15-20 చోట్ల పొలం గట్ల పై ఎలుకల కన్నాల దగ్గర 15 రోజుల కొకసారి చొప్పున పెట్టుకోవాలి అని సూచించార్ను మోతాదుకు మించి ఎరువులను వాడడం ద్వారా చీడపీడల ఉధృతి పెరిగే అవకాశం ఉందని, అలాగే నియంత్రించటం కూడా కష్టమవుతుందని, కాబట్టి నిర్దేశించిన మోతాదులో మాత్రమే ఎరువులు వాడాలని రైతులకు వివరించారు. పొట్ట దశలో వున్న వరి పంటను సుడి దోమ ఆశించే అవకాశం ఉన్నందున వీలైనంత వరకు పొలాల్లో నిల్వ ఉన్న నీరు బయటకు తీసి ఆరబెట్టి తరువాత నీరు పెట్టాలి . దోమను గమనించిన వెంటనే %జూఎవ్‌తీశీఓఱఅవ% 0.6 గ్రాములు/లీటరు నీటికి (120 గ్రాముల/ ఎకరానికి) లేదా %నఱఅశీవటబతీశీఅ% ఏ0.4 గ్రాములు/ లీటర్ నీటికి (80 గ్రాములు/ఎకరానికి ) లేదా %తీఱటశ్రీబఎవఓశీజూఎతీఱఎ% ఏ 0.48 గ్రాములు/ లీటరుకు ( 96 గ్రాములు/ ఎకరాకు) కలిపి మొక్కల మొదళ్ళ పై పిచికారీ చేసుకోవాలి. ఈ క్షేత్ర సందర్శనలో అభ్యుదయ రైతులు పి శ్రీనివాసరావు, పి వీరవంకట సూర్యనారాయణ, , పి వెంకీ నాయుడు గ్రామ వ్యవసాయ సహాయకులు రాజ్ కుమార్, మేఘన పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# గోదావరి హారతి పై సమీక్ష సమావేశం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు టి టి డి దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో అక్టోబర్ 27న గోదావరి హారతి నిర్వహణపై ఆర్డీవో రాణి సుస్మిత సమీక్షా సమావేశం నిర్వహించారు కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో అక్టోబర్ 27న నిర్వహించ తలపెట్టిన గోదావరి హారతి కార్యక్రమం ఏర్పాట్లపై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీవో రాణి సుస్మిత అధ్యక్షతన పురప్రముఖులు, అధికారులు పాల్గొన్న సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, "ఈసారి గోదావరి హారతి కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలి" అన్నారు. వీక్షకుల కోసం కూర్చునే సీటింగ్ ఏర్పాట్లు పెంచాలని, మూడు పండళ్లతో విశాలమైన వేదికను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమ ప్రచారం విస్తృతంగా జరగాలని, మంత్రులు, శాసనసభ్యులకు , స్థానిక ప్రజా ప్రతినిధులకు, ఉన్నత అధికారులకి ఆహ్వాన పత్రికలు ముందుగానే పంపించాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం ఎదురైన చిన్నపాటి లోపాలను పరిగణనలోకి తీసుకుని ఈసారి కార్యక్రమం మరింత ప్రతిష్ఠాత్మకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఉత్సవమూర్తులను తీసుకువచ్చి సంప్రదాయ పద్ధతిలో హారతి నిర్వహించడం జరుగుతుందని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ బర్ల శ్రీను మాట్లాడుతూ, తిరుపతి పెద్దలు స్థానిక నాయకులతో సంప్రదింపులు జరపడం అవసరమని అభిప్రాయ పడ్డారు. దానికి స్పందించిన ఆర్డీవో రాణి సుస్మిత, "ఇది లోకకల్యాణం కోసం నిర్వహిస్తున్న పవిత్ర కార్యక్రమం. మనమందరం సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సి. హెచ్. వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ సూరపనేని చిన్న, పిల్లలమర్రి మురళీకృష్ణ, పురపాలక సంఘ మేనేజర్ ఎం. భరత్, డిప్యూటీ డీఎంహెచ్వో, జె సంధ్య కొవ్వూరు పట్టణ సిఏ పి విశ్వం ఎమ్మార్వో ఎం దుర్గాప్రసాద్ దేవాదాయ శాఖ అధికారులు, ఫైర్ ఆఫీసర్, దాస సాహిత్య ప్రాజెక్టు కోఆర్డినేటర్లు ఎన్.వి. శివరామకృష్ణ, కలగర శ్రీనివాసులు, మున్సిపల్ అధికారులు , స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# దొమ్మేరు గ్రామ టీడీపీ అధ్యక్షులుగా మురమళ్ళ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మురమళ్ళ సత్యనారాయణమూర్తి ఎన్నికయ్యారు గ్రామ పార్టీ సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు కొత్తగా ఎన్నికైన సభ్యులు తమ బాధ్యతలను స్వీకరించారు. కొత్త కమిటీ సభ్యులు మాట్లాడుతూ పెండ్యాల అచ్యుత రామయ్య (అచ్చిబాబు)నాయకత్వంలో, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సారథ్యంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తారని, గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేస్తామని చెప్పారు. కొత్తగా ఎన్నికైన గ్రామ అధ్యక్షులు మురమళ్ళ సత్యనారాయణ మూర్తిని పలువురు సన్మానించారు కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులుప్రెసిడెంట్: మురమళ్ళ సత్యనారాయణ మూర్తి ,వైస్ ప్రెసిడెంట్ నంబూరి వెంకట సుబ్బరాజు జనరల్ సెక్రటరీ జుజ్జువరపు నాగేశ్వరరావ ఆర్గనైసింగ్ సెక్రటరీలు: ఆకాశం సత్యనారాయణ తిరుపతి మాధవరావు వంకా దుర్గాప్రసాద్ సెక్రటరీలు:మావుదూరి ప్రసాద్ అక్కాబత్తుల సతీష్ పల్లేటి జీవరత్నం ట్రెజరర్: ఆకుల అప్పారావు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలో పాల్గొన్నారు



# ఏపీ బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధిగా డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి

**మార్కాపురం అక్టోబర్ 15**
**నీలగిరి వార్తా ప్రతినిధి.**



లిమార్కాపురం అమరావతి, అక్టోబర్ 15: ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడియా ప్యానలిస్టుల జాబితాను బుధవారం సాయంత్రం ఆ పార్టీ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 19 మంది నాయకులకు ఈ జాబితాలో చోటు దక్కింది. ప్రకాశం జిల్లా నుంచి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఈ జాబితాలో స్థానం పొందడం విశేషం.. ఈ సందర్భంగా స్పందించిన డాక్టర్ ఏలూరి "ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ హృదయపూర్వక ధన్యవా దాలు. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కృషి చేస్తాను. బీజేపీ సిద్ధాంతాలు, ప్రజా ప్రయోజనాలు ప్రతీ వేదికలో గళమెత్తి వినిపిస్తాను" అని పేర్కొన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గం పెద్దారవీడు మండలం, గొబ్బూరు గ్రామానికి చెందిన ఏలూరి రామచంద్రారెడ్డి.. మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా, అలాగే పశ్చిమ రాయలసీమ శాసన మండలి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా పోటీ చేశారు. గతంలో కాంగ్రెస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల్లో కూడా కీలక భూమిక పోషించారు, అయితే జాతీయవాద వైబి భావజాలంతో మెలిగే ఆయన.. ఆ పార్టీల వ్యవహారశైలి నచ్చక వైదొలిగినారు

# సూపర్ సిక్స్ అట్టర్ ప్లాప్ అన్నవరత్నాలు సూపర్ హిట్

వైసిపి మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి. సయ్యద్ గౌస్ మొహిద్దిన్ వెల్లడి

**మార్కాపురం అక్టోబర్ 15**
**నీలగిరి వార్తా ప్రతినిధి.**



మార్కాపురం.కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల కంటే వైసీపీ ప్రభుత్వ హయాంలో దిగ్విజయం గా అమలైన నవరత్న పథకాలు సూపర్ హిట్ అయి ప్రజల మనస్సులలో 100 %సక్సెస్ అయ్యాయని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ బుధువారం న ఒక ప్రకటన లో తెలిపారు..ఈ సందర్భంగా వైసీపీ నేత సయ్యద్ గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ నవరత్న పథకాలు సూపర్ హిట్టు అయ్యాయనే!అభిప్రాయంతో ఉన్న రాష్ట్ర ప్రజలు వచ్చే ఎన్నికల్లో వైసీపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు..సూపర్ సిక్స్ హామీలన్నీ ఎన్నికల ప్రచారం కోసమేనని ప్రజలు గ్రహించారాని ఆయన తెలిపారు..కూటమి సర్కార్ ఇచ్చిన హామీల భ్రమలో నుంచి బయటికి వస్తున్న ప్రజలు వైసిపి వైపు మొగ్గు చూపుతున్నారని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ వెల్లడించారు.ప్రజాక్షేత్రం లో వైసీపీకి వస్తున్న ఈ ప్రజాధరణను చూసి ఓర్వలేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన విమర్శించారు..త్వరలోనే కూటమి సర్కార్కు మంగళగిరి మాన్యాలు తప్పవని ఆయన జోష్యం చెప్పారు..కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించకుండా అధికారం ఉంది కదా అని అహంకారంతో మాట్లాడితే వైసీపీ చూస్తూ ఊరుకోదని,ప్రజలకు అండగా నిలుస్తామని వైసీపీ నేత గౌస్ మోహిద్దీన్ హెచ్చరించారు.

# పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మండలం వాడపల్లి పోషణ మాసోత్సవాలలో భాగంగా బుధవారం వాడపల్లి గ్రామం అంగన్వాడి సెంటర్లో మదర్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది పోషకాహారం యొక్క ఆవశ్యకత సిడిపిఓ కె నాగలక్ష్మి మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు ఏ విధమైన ఆహారం తీసుకోవాలి రాగి జావా ఒక్క ఆవశ్యకత ప్రతిరోజు ఎలా తీసుకోవాలి పౌష్టికాహారం యొక్క ఆవశ్యకత ఏ విధమైన ఆహార నియమాలు పాటించాలి ఆహారపు అలవాట్లు ఎలా మార్చుకోవాలి అలాగే పురుషుల భాగస్వామ్యం ఏ విధంగా ఉండేలాగా చేయాలి ప్రతి కార్యక్రమానికి వారిని కూడా తప్పించి పోషకాహార ఆవశ్యకత వారికి కూడా తెలియజేయాలి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఎలా వాడుకోవాలి ఆకుకూరలు కూరగాయలు పండ్లు పసుపు పచ్చని పనులు లో కాస్ట్ లో దొరికే వాటితో ఏ విధమైన వంటకాలు తయారు చేసుకోవాలి అని వివరించడం జరిగింది సిడిపిఓ కే నాగలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది గర్భవతులకు శ్రీమంతాలు మరియు పిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆర్ జె పి సుజిత రాణి ఎంపీపీ ఎంపీపీ కాకర్ల నారాయుడు కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు సర్పంచులు జీవి ప్రసాద్ టి కుమారి బి రాఘవులు అంగన్వాడి సూపర్వైజర్స్ కే పద్మమణి ఆదిలక్ష్మి గర్భవతులు బాలింతలు తల్లులు అంగన్వాడి వర్కర్స్ హాజరైనారు.



# సింగరేణికి మరో వందేళ్ల భవిష్యత్ - మాజీ ఉన్నతాధికారులు..













## సింగరేణి చరిత్రలో మొదటిసారి మేథోమథనం కార్యక్రమం..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సింగరేణి సంస్థ భవిష్యత్తులో వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం వంద మిలియన్ టన్నుల దిశగా ప్రయాణం, భవిష్యత్ ప్రణాళికపై చర్యలను తీసుకోవటానికి సంస్థ సి అండ్ ఎండి ఎన్.బలరామ్ ఆదేశాలతో సిపిపీ మరియు హెచ్.ఆర్ డి డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో బుధవారం ఘనమైన కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేట్ పరిధిలోని జనరల్ మేనేజర్లతో సింగరేణి సంస్థ డైరక్టర్లు మరియు పదవీవిరమణ పొందిన డైరెక్టర్లచే కొత్తగూడెం ఇల్లందు క్లబ్ వేదికగా జి ఎం సి.పి.పి ఏ.మనోహర్ అధ్యక్షతన ఈ మేథోమథన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు రంగంలో ఉన్న పోటీని తట్టుకుని భవిష్యత్తులో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడానికి అలాగే బొగ్గు ఉత్పత్తికి మాత్రమే పరిమితం కాకూడదని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థని ఇతర రంగాలలోకి విస్తరించటానికి పదవీ విరమణ పొందిన డైరెక్టర్ల మరియు జనరల్ మేనేజర్ల అనుభవాలు, సలహాలు ఎంతో ముఖ్యం అని పేర్కొంటూ కంపనీ అభివృద్ధికి తమ అమూల్యమైన సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమములో సింగరేణి డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ భూగర్భ, ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తి గురించి అలాగే థర్మల్, సౌర విధ్యుత్ ఉత్పత్తి, సింగరేణి భవిష్యత్ ప్రణాళికల గురించి వివరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సింగరేణి సంస్థలో డైరక్టర్ మరియు జనరల్ మేనేజర్ల స్థాయిలో పని చేసి పదవీవిరమణ పొందిన మాజీ డైరక్టర్లు సింగరేణి సంస్థ భవిష్యత్తులో వంద మిలియన్ టన్నుల స్థిరమైనలక్ష్య సాధన కొరకు, బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించటానికి తీసుకొనవలసిన చర్యల గురించి డైరక్టర్లకు, అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమానికి సంస్థ డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరక్టర్ (పి%ఓ%పి) కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్ (పా) గౌతమ్ పోట్రు, డైరక్టర్ (ఈ అండ్ ఎం) ఎం.తిరుమల రావు, అడ్వైసర్ మినిస్ట్రీ ఆఫ్ కోల్ బి.వీరా రెడ్డి, రిటైర్డ్ డైరక్టర్లు డి.ఎల్.ఆర్.ప్రసాద్, బి.రమేష్ కుమార్, ఏ.మనోహర్ రావు, ఏ.భాస్కర్ రావు, వి.బాల కోటి రెడ్డి, రిటైర్డ్ జనరల్ మేనేజర్లు బి.సికె రెడ్డి, కే.గురవయ్య, కే.వి.సీతారామ రావు, జిఎం ఏ.మనోహర్, కార్పొరేట్ పరిధిలోని అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, సి పి.పి మరియు హెచ్.ఆర్.డి డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 94వ జయంతి కార్యక్రమం

## విద్యార్థులకు ఫ్యాడ్లు స్వీట్లు పంపిణీ చేసిన రాష్ట్ర బిజెపి నాయకురాలు షేక్ షబానా

**మార్కాపురం అక్టోబర్ 15 నీలగిరి వార్తా ప్రతినిధి.**

మార్కాపురం పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల నందు బిజెపి మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ షబానా ఆధ్వర్యంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి పురస్కరించుకొని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందించి స్వీట్లను పంపిణీ చేశారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో గల అబ్దుల్ కలాం విగ్రహానికి షబానా తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అబ్దుల్ కలాం జీవిత విషయాలను విద్యార్థులకు బోధించి తల్లి తండ్రి లేని ఇద్దరు విద్యార్థులను షేక్ షబానా బిజెపి కృష్ణారావు చేరొక విద్యార్థిని దత్తత తీసుకొని వారి చదువులకు కావలసిన అవసరాలను తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా షేక్ షబానా మీడియాతో మాట్లాడుతూ పేద విద్యార్థులను దత్తత తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అదేవిధంగా అబ్దుల్ కలాం అడుగుజాడలలో నడిచి విద్యార్థులు భావితరాలకు బాసటగా నిలవాలని విద్యార్థులకు సూచించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.




# ఏకలవ్య పాఠశాలలో తాగునీటి సమస్య

## వారం రోజులుగా స్నానం చేయని విద్యార్థులు

## స్పందించని అధికారులు

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం పరిధిలో గల లబ్బూరు గ్రామ చివరగా ఏకలవ్య పాఠశాలలో విద్యార్థుల నీటి సమస్యతో ఎంతో కష్టపడి ఒక్కరు పిల్లాడు వారం రోజుల వరకు స్నానాలు చేయకుండా ఉంటున్నారు. వీటి అన్నిటికి యాజమాన్యం తరపున ఎటువంటి స్పందన లేదు. పిల్లల తల్లితండ్రులకు, సంబంధిత అధికారులను తెలియజేయకుండా ప్రిన్సిపాల్ మేడమ్ గారు, దాచబడుతుంది. విద్యార్థులు ఎవరైనా బయట చెప్పవద్దు పిల్లలకు పనిష్మెంట్ ఇస్తున్నారు. కావున %వావీజ% కమిటీ సభ్యులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ రోజుల్లో జరిగే సమావేశంలో చర్చించిన అంశాలలో వారం వారం సమస్యకు పరిష్కారం చేయకపోతే తల్లితండ్రులు పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన %వీ+వావీ% లో అందరు ఏకగ్రీవంగా బాయ్ కాట్ చేసి తమ పిల్లలకు ధర్నా నిర్వహించి ఇంటి కి తీసుకెళ్లటం జరుగుతాయి.మా యొక్క మనవి ఈ సమస్యలు....లబ్బురు ఏకలవ్య పాఠశాలలో మన విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాలలో మంచినీరు ప్రహరీ గోడ సమస్య ఉపాధ్యాయుల సమస్య ఉపాధ్యాయుల సమ్మె బాట పడుతున్నారు. పూర్తిస్థాయిలో సెక్యూరిటీ లేక విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారు కావున మన ఈనెల 25వ తారీఖున మెగా పేరెంట్స్ మీటింగ్ రోజున మనమందర ఐక్యంగా ఉండి మౌలిక సదుపాయాలు కల్పన కోసం తీర్మానం చేసి ముందుకు వెళ్లాలని ఇదే విషయం చాలాసార్లు అధికారులకు విన్నమించిన పాఠశాల ప్రిన్సిపల్ కి మరియు వైస్ ప్రిన్సిపల్ కి విన్నవించిన వారి యొక్క



వైఖరి మారకపోవడం చాలా దుర్మార్గం దురదృష్టకరమని మనస్ఫూర్తిగా మీ అందరికీ విన్నవించుకుంటున్నాను కావున పేరెంట్స్ అందరు గమనించి మెగా ఫ్రేమ్స్ మీటింగ్ రోజున మన విద్యార్థిని విద్యార్థులందరికీ తల్లితండ్రులు అందరు కలిసి మూకుమ్మడిగా పిల్లలందరికీ పట్టుకుని ఇంటికి వెళ్లిపోవడం మంచిదని వస్తుందేమోనని విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు కలిసి మనం మన పిల్లలందరికీ ముకుమ్మడిగా ఇంటికి తీసుకువెళ్లిపోయి మౌలిక సదుపాయాలు సమకూర్చే లాగా మనం పోరాటం చేస్తే తప్ప స్మౌలిక సదుపాయాలు రాదని నేను తెలియపరుస్తున్నాను రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయి అధికారులు పాఠశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ యాజమాన్యం యాజమాన్యంతో పాటు అందరు గమనించి ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం ప్రభుత్వం ఒక నిర్లక్ష్య ధోరణి దీనికి ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు అధికారులే కారకులని నేను తెలియపరుస్తూ ఉన్నాను దయవుంచి అందరు గమనించిమన పిల్లలకు చదువుకోడానికి పంపించమా లేదా గుడ్లు సాలు లాగా ఉంచడానికి పంపించం అర్థం కావట్లేదు ఏకలవ్య అంటే ఆదర్శంగా క్వాలిటీ మౌలిక సదుపాయాలు అన్ని హితమైన విద్య అందించాలని కోరారు.